ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
17-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 317, పేజీలు : 10+4 వెల : 8.00

కేరళలో మళ్లీ పెరుగుతున్న కరోనా 5లో

భద్రతా వైఫల్యం కేసు: ఆరోనిందితుడు అరెస్టు

## వ్యవసాయ మహిళా కూలీల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు



● కేన్సర్ బాధితులకు అపరిమిత వైద్య సేవలు ● మహిళల్లో రక్తహీనత నివారణ కార్యక్రమం ● ప్రతి గ్రామంలో 'విలేజ్ క్లినిక్'లు: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు16, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయకూలీ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నట్లు సిఎం జగన్ తెలిపారు. ఆ దిశలో అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రయోజనాలు వారికి అందాలని అధికార యంత్రాంగానికి సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.స్త్రీలల్లో,శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్యసమస్యలను పరిష్కరించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామాల్లో వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అందుకు తగినట్లు వైద్యం సహాయక చర్యలను అందించేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. వీరిలో కేన్సర్ వంటి సమస్యలున్న వారిని గుర్తించడానికి గ్రామ స్థాయి నుంచే స్క్రీనింగ్ పరీక్షలను అందుబాటులోకి తెస్తోంది.వారికి పరిమిత లేకుండా ఉచితసేవలు అందిస్తోంది.ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిధిలో అందరికి రూ.25లక్షల వరకు ఉచిత సేవలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ క్రమంలో అంతకు మించిన వైద్యసేవలను అందించాలన్న లక్ష్యం ప్రభుత్వానిది.ఇప్పటికే క్యాన్సరును గుర్తించిన వారికి రూ.27లక్షల వరకు వైద్యసేవలను ప్రభుత్వం అందించిన పరిస్థితులున్నాయి. ఉచిత వైద్యసేవలకు పరిమితిని పెంచినప్పటికి అంతకు మించి కేన్సర్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం వైద్యసేవలు ఉచితంగా అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయరంగంలోను, పాడిరంగంలోను మహిళల పాత్ర కీలకంగా ఉంటుంది.

ఆరోగ్యపరంగా గమనించినప్పుడు వ్యవసాయ కార్మిక మహిళల్లో అనారోగ్య సమస్యలను గుర్తించారు. వారిని దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు.వారికి ఫొలిక్‌యాసిడ్‌తో కూడిన మందులు అందజేస్తున్నారు.ఆరోగ్యకార్యకర్తలు ప్రతి ఇంటికి విధిగా వెళ్లి వైద్యసేవలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి గ్రామీణ వైద్యసేవలు, మహిళలకు అందుతున్న వైద్య సర్వీసులు ఆరోగ్య పరీక్షలపై ఎప్పటి కప్పుడు తాజాగా నివేదికలను రూపొందించాలన్నారు,గత నివేదికల నాటికి,నేటి పరిస్థితులపై అవగాహన ఉండాలన్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీనత పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది.ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల గడువును నిర్దేశిస్తూ కీలకాదేశాలు జారీ చేసారు.స్త్రీల్లో రక్తహీనతతో పాటుగా ఎక్కువగానే కన్పిస్తున్న సర్వేకల్ కేన్సర్ నియంత్రణకు అన్ని విధాలుగా ≫2



ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** కనీస వేతనం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన శనివారం అయిదువ రోజు కొనసాగింది.అంగన్‌వాడీ కార్యకర్తల సంఘాల నాయకులతో ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం మరో పర్యాయం చర్చలు నిర్వహించింది.ఈ సందర్భంగా తమ వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీపై అంగన్వాడీ నాయకులు తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను వేతనాలను పెంచేది లేదని, సమీపంలో ఉన్న అంగన్‌వాడీలను

**కొనసాగుతున్న ఆందోళన**

ఒకే కేంద్రంగా విలీనం చేసి, కొత్తవారిని నియమించి నిర్వహిస్తామన్నారు.సమ్మె విరమించి విధుల్లో చేరాలని మంత్రుల బృందం స్పష్టం చేసింది. అంగన్‌వాడీలు సమ్మె విరమిస్తే సోమ, మంగళవారాల్లో మరో పర్యాయం చర్చలకు పిలుస్తామని,లేని పక్షంలో చర్చలు కుడా ఉండవని ప్రభుత్వం తెల్చిచెప్పింది. ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్. చిత్రంలో మంత్రి ముత్యాలనాయుడు, వైవి సుబ్బారెడ్డి

## 2025 డిసెంబరుకు 'భోగాపురం' సిద్ధం

### వేగంగా సాగుతున్న పనులు

ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్రకే తలమానికం
రూ. 4750 కోట్లతో నిర్మాణం
మీడియాతో మంత్రులు అమర్నాథ్, ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి సుబ్బారెడ్డి

**విజయనగరం డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర నేతలు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించారు. రన్‌వే, టెర్మినల్, అప్రోచ్ రోడ్డు తదితర నిర్మాణ పనుల ప్రగతిపై జీఎంఆర్ ప్రతినిధులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి గుడివాడ మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని 2025 డిసెంబరు నాటికి విమానాశ్రయం సిద్ధమవుతుందన్నారు. ఎయిర్‌పోర్టుకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సుమారు 2,203 ఎకరాలను జీఎంఆర్ సంస్థకు అప్పగించడం జరిగిందని 3.8 కిలోమీటర్ల రన్‌వేతో సుమారు 4,750 కోట్లతో నిర్మించడం జరుగుతుం ≫2

## అన్ని గ్రామాలలో 'సంకల్ప'యాత్రలు

### కేంద్ర పథకాలు లబ్ధిదారులకు అందడానికే ఈ కార్యక్రమం

### ప్రధాని మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు: కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్



శనివారం కోడుమూరులో వికసిత భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి దేవుసిన్హ్ చౌహాన్

**కోడుమూరు,డిసెంబరు 16, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్ శాఖా మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ అన్నారు. కోడుమూరులో భారీ స్థాయిలో నిర్వహించిన బిజెపి సంకల్ప యాత్రకు స్థానిక సర్పంచ్ భాగ్యరత్నకు పిలుపు లేక పోవడం గమనార్హం. దీంతో ఈ సమావేశంకు వచ్చిన సాక్షాత్ జాయింట్ కలెక్టర్ ఉన్నపటికీ తనకు ప్రొటోకాల్ కల్పించలేదని మండిపడ్డారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన బిజెపి పార్టీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రిప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను వంద శాతం లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతోనే తాము ఈ పర్యటనలు చేపట్టామన్నారు. గత నెల 25వ తేది నుంచి ఈ నెల 26వ తేది వరకు అన్ని గ్రామ పంచాయితీలలో జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు మంచి లబ్దిచేకూరాలనే బిజెపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి నీరు ,విద్యుత్,రోడ్ల వంటి మౌళిక సదుపాయాలు కల్పనతో పాటు ఆయుష్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో 484 గ్రామ పంచాయితీల్లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే ఇప్పటి వరకు 149 గ్రామ పంచాయితీలో నిర్వహించి అర్హులైన లబ్దిదారులను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని అందజేయడం జరిగిందన్నారు. జన్ ఔషద దుఖాణాలు ఏర్పాటు చేయడంద్వారా పేదలకు నాణ్యమైన మందలు అందజేస్తున్నామన్నారు. ఇందులో భాగమే ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 5 లక్షల మందికి ఆరోగ్య రక్ష భీమాను అందజేశామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి,సిఈవో నాసర్‌రెడ్డి,కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్,సిపివో హిమప్రభాకర్,డిపివో నగరాజునాయుడు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం యలమంచిలి నియోజకవర్గంలో లోకేష్ యువగళం యాత్ర

## చెరకు రైతులను ఆదుకుంటాం

### ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని లోకేష్ హామీ

**విశాఖ ఉమ్మడి జిల్లాలో సాగుతున్న 'యువగళం'**

**విశాఖపట్నం, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, ఆరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం జైత్రయాత్ర, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో విజయవంతంగా ఎంతో ఉత్సాహంగా సాగుతోంది. శనివారం యలమంచలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మారధం పట్టారు. యలమంచలి నియోజకవర్గం తిమ్మరాజుపేట క్యాంప్ స్థలం నుంచి 224 రోజు యువగళం పాదయాత్ర నారా లోకేష్ ప్రారంభించారు. నాయకులు అంచనాలకు తలకిందులు చేస్తూ భారీగా ప్రజలు తరలివచ్చారు. అనకాపల్లిలో జనప్రభంజనంగా మారిన యువగళం, యువనేత వేలాది మంది ప్రజలు, అభిమాన్లు, టిడిపి, జనసేన కార్యకర్తలు తరలి వచ్చారు. యలమంచలి నియోజకవర్గానికి చెందిన అరబుపాలెం బీసీలు కలిశారు. వారి సమస్యలను లోకేష్‌కు చెప్పుకున్నారు. నల్లబెల్లంపై ప్రభుత్వం ఆంక్షలు వేధించి, వ్యాపారులను వేధిస్తుండటంతో బెల్లం కొనుగోళ్లు తగ్గిపోయా యని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే బెల్లం వ్యాపారులపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛగా విక్రయాలకు వెంటనే చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన పాదయాత్ర అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టిడిపి ఇన్‌ఛార్జి పీలా గోవింద్, జనసేన ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కర్‌లు యువనేతకు స్వాగతం పలికారు. అనంతరం లోకేష్‌ను ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు, అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యలు విని, టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం అనకాపల్లి నుంచి టిడిపిలోకి భారీగా ప్రజలు చేరారు. పార్టీలోకి సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ అక్కిరెడ్డి వెంకటరమణ, పలు వార్డు మెంబర్లు కండువాకప్పి పార్టీలోకి లోకేష్ ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో టిడిపిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని లోకేష్ కోరారు. ఇదీ ఇలా ఉండగా, అనకాపల్లి రింగ్ రోడ్డులో లోకేష్‌ను బెల్లం రైతులు, వ్యాపారులు కలిసి తమ గోడును వినిపించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆంక్షలు ఎత్తివేస్తామని రైతులు లోకేష్ హామీ ఇచ్చారు. డ్యామ్‌కు మరమ్మత్తులు చేయించి, గేట్లును బాగుచేయిస్తామని, ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని లోకేష్ చెప్పారు.

## కారుణ్య నియామకానికి అన్న, అక్క అర్హులే

**జిఓను సవరించిన రాష్ట్ర ప్రభుత్వం**

**కర్నూలు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** అవివాహితుడైన ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉన్న సమయంలో చనిపోతే మృతుని అన్న, తమ్ముడు మరియు అక్క, చెల్లెలు కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందేందుకు అర్హులని లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్ రెడ్డి అభిప్రాయపడినారు. మృతుడి తమ్ముడు లేదా చెల్లెలు మాత్రమే అర్హులంటూ గతంలో ప్రభుత్వం జారీచేసిన జీవో సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని స్పష్టం చేశారు. మృతుడి అన్నలేదా అక్కకూడా ఉద్యోగం పొందేందుకు అర్హులు అని లోకాయుక్త చైర్మన్ అభిప్రాయపడ్డారు. సదరు అభిప్రాయంతో ఏకీభవించిన ప్రభుత్వం జిఓలో తమ్ముడు (యంగర్ బ్రదర్), చెల్లెలు (యంగర్ సిస్టర్) అనే పదాలను తొలగించి... ప్రభుత్వం తాజాగా జిఓలో మార్పులు చేసి, హోంశాఖ నివేదికను లోకాయుక్తకు సమర్పించినట్లు లోకాయుక్త రిజిస్ట్రార్ శుక్రవారం మీడియాకు తెలియజేశారు. లోకాయుక్త ఆదేశాలతో ఓ బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి న్యాయం జరిగింది. వివరాలలోకి వెళ్తే... తన చిన్నకుమారుడు ఎస్. మహేష్ పోలీసు శాఖలోని గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో చనిపోయారని, కారుణ్య నియామకం క్రింద తన పెద్ద కుమారుడు ఎస్. అప్పలరాజుకు ఉద్యోగం ఇవ్వాలని కోరినా అధికారుల స్పందన లేదని, విశాఖపట్నం జిల్లా కొయ్యూర్య ప్రాంతానికి చెందిన సోమల కాంతమ్మ 2021వ సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు దాఖలు చేసినది. అయితే జీవో 612 ప్రకారం అవివాహితుడైన పెద్ద కుమారుడు చనిపోయినప్పుడు చిన్న కుమారుడు లేదా కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాల్సి ఉంటుందని హోం శాఖ ఉన్నతాధికారులు లోకాయుక్తవారికి నివేధించారు. అయితే లోకాయుక్త... మానవతా ద్రుక్పధంతో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.





డిజిపి చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును అందుకున్న సిపి క్రాంతిరాణా టాటా

## సిపికి డిజిపి డిస్క్ అవార్డు

### రెండోసారి అందుకున్న వైనం

**విజయవాడ క్రైం,డిసెంబరు 16,ప్రభాతవార్త:** వరుసగా రెండవ సారి విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును స్వీకరించారు. ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో కన్విక్షన్ బేస్ట్ పోలీసింగ్ విధానం,నగరంలో,దసరా,దీపావళి,బందోబస్తులు,నేరాలకట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు,చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు,సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా అరికట్టడం,చెడు నడత కల్గిన వారిపై నగర బహిష్కరణలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ,ధర్నాలు,రాస్తారోకోలు తదితర అంశాలలో సిపి క్రాంతి రాణా టాటా ప్రతి ఒక్క అంశంపై తీసుకున్న ప్రత్యేక కార్యాచరణల వలన నగరంలో చోరీ కేసులు, కొట్లాట కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగు నేరాలు ఘణనీయంగా తగ్గాయి. నగరంలో చోరీ కేసులు త్వరగా ఛేధించి, చోరీ సొత్తును రికవరీ చేయడం,చేధించిన కేసుల్లో కన్విక్షన్ బేస్ట్ పోలీసింగ్ విధానం ద్వారా అధిక సంఖ్యలో శిక్షలు పడేలా చేయడం,రౌడీషీటర్లు,చెడు నడత కల్గిన వ్యక్తులపై నగర బహిష్కరణ,పిడి యాక్ట్‌లను అమలు చేయడంలో ఉక్కుపాదం మోపడం, చెడు నడత కల్గిన వారికి ప్రముఖులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారిని మంచి మార్గంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించినందుకు గాను వివిధ విఐపి కార్యక్రమాలు, బందోబస్తులో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికలను వేయడంలో కీలక పాత్ర వహించిన సిపి క్రాంతి రాణాటాటాను వరుసగా రెండవ సారి డిజిపి డిస్క్ అవార్డుతో రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. అంతేకాక ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులైన డిసిపి విశాల్‌గున్ని,మోకా సత్తిబాబు,పశ్చిమ డివిజన్ ఎసిపి డాక్టక్ కె.హనుమంతరావు, ఉత్తర డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రవికాంత్,సెంట్రల్ డివిజన్ ఎసిపి పి.భాస్కరరావు,దక్షిణ డివిజన్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్,పటమట పోలీస్‌స్టేషన్ సిఐ కాశీ విశ్వనాథ్,ఒన్‌టౌన్ సిఐ సురేష్‌రెడ్డిలకు డిజిపి తన చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును ప్రదానం చేశారు.

## అధ్యక్ష ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్ 5లో



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్

# అమెరికాను మించనున్న భారత్

## 2047 నాటికి అన్నిరంగాల్లో అగ్రస్థానం

### వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి మహేంద్రభాయ్

**రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం 2047 సంవత్సరానికి అభివృద్ధిలో అమెరికాను దాటిపోతుందని కేంద్ర మహిళా శిశు సంక్షేమ సహాయ మంత్రి ముంజుపర మహేంద్రభాయ్ ధీమా వ్యక్తం చేశారు. రేణిగుంట పంచాయతీలో రైల్వే కల్యాణ మండపం వద్ద వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర సహాయమంత్రికి రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, రాష్ట్ర బిజెపి నాయకులు సామంచి శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పెంచల కిషోర్, జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి శ్రీహరి, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర సహాయ మంత్రి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథాన్నిజెండా ఊపి ప్రారంభించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించారు. అనంతరం కల్యాణ మండపం వేదికపై రేణిగుంట సర్పంచ్ నాగేషం అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమావేశంలో సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ మోడీ నాయత్వంలోనికేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఆయుష్మాన్ భవ కార్డులు కేంద్రం ఇస్తున్నదన్నారు. ఈ కార్డు వల్ల దేశంలో ఎక్కడైనా కార్డు ఉన్న వాళ్లు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చన్నారు. ప్రధాన మంత్రి జన ఔషదీ కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు మందులు లభిస్తాయన్నారు. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన వల్ల దేశంలోని పేదలందరికి ఉచితంగా బియ్యం అందుతుందన్నారు. ఈ పథకాన్ని మరోఐదు సంవత్సరాలు కొనసాగిస్తామన్నారు.

దీనదయాళ్ అంత్యోదయ యోజన ద్వారా చిన్న చిన్న ఉత్పత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ద్వారా లబ్ధిదారులకు 5 వేలు, బేటి బచావో, బేటి పడావో కింద ఆడ పిల్లలను కాపాడడం, చదివించడం కోసం 6 వేలు ఇస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారఆ చేతి వృత్తులకు ప్రాధాన్యతనిచ్చి వారికి 15 రోజుల శిక్షణ తరువాత 15 వేలు విలువచేసే కిట్లు, మూడు లక్షల రూపాయల రుణాలను సమకూరుస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి పోషక అభియాన్ ద్వారా అర్హులకు పోషకాహారాన్ని సమకూరుస్తున్నామన్నారు. పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. 60 సంవత్సరాలు దాటిన తరువాత పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. మోడీ నాయకత్వంలో దేశం 2047 సంవత్సరం నాటికి అభివృద్ధి విషయంలో అమెరికాను మించిపోతుందన్నారు. ఉపన్యా సానంతరం మంత్రి కర సేవకులు పగడాల జనార్ధన్, రుతు పర్ణయ్య, కృష్ణారెడ్డి, సంస్కృత ప్రదర్శనలు చేసిన విద్యారిథనులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ విజయకృష్ణన్, జడ్పీటీసీసంధ్యారాణి, ఎంపీటీసీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చర్యలు

>> చర్యలు చేపట్టింది.పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలుచేపట్టింది.ఆ దిశలో సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖను అప్రమత్తం చేస్తున్నారు. ఆరోగ్య వంతమైన మంచి సమాజాన్ని నిర్మించే క్రమంలో తల్లులు,వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పిల్లలు, తల్లుల్లో ఆహర లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనతఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31.9శాతం ఉన్నారన్నారు. 17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు. రాష్ట్రంలో పిల్లలు,తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో వున్నారో గణాంకాలు,నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లలు మేదస్సు, ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు,.తల్లిదండ్రులకు తగ్గట్లుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు. ఇవన్ని తెలిసినా కుడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. ఆ దిశలోనే పిల్లలు, గర్భిణీలు,బాలింతల కోసం పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో బాలింతలు.చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు, చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా,ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.తమ ప్రభుత్వం పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు..రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగి పిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు.

ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ్,పోషణ్+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందివ్వాలని ఈ విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.రక్తహీనత(అనేమీయా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ్యకార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

# 700 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పంజాబ్‌లోని తరన్‌తరన్‌జిల్లాకు చెందిన డ్రగ్స్ స్మగ్లర్ అమృత్‌పాల్‌సింగ్‌ను ఎన్ఐఎ అధికారులు అరెస్టులుచేసారు. భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోని అట్టారి వాఘా సరిహద్దులనుంచి డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు తేలింది. అంతేకాకుండా నగదుచెలామణీని కూడా హవాలా మార్గంలో చేస్తున్నట్లు తేలింది. కస్టమ్స్ విభాగం అధికారులు మొత్తం 102.78 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ మార్కెట్‌లో 700 కోట్లు ఉంటుందని వెల్లడించారు. ఏప్రిల్‌నెల 24,26 తేదీల్లో తమకు అందిన సమాచారాన్ని అందుకుని కస్టమ్స్ అధికారులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. అమృత్‌సర్‌లోని అట్టారి చెక్‌పోస్టు ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌నుంచి ఈ డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు ఎన్ఐఎ అధికారులు గుర్తించారు. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈనెల 12వ తేదీనే సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌సర్ విమానాశ్రయంనుంచి దుబాయికి పరారయ్యేందుకు యత్నిస్తున్న తరుణంలో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే అమృత్‌పాల్‌సింగ్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయి ఉన్నాయి. ఈసందర్భంగా అమృత్‌పాల్ నిర్వహించిన అనేక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలను కూడా పరిశీలించి వాటిని కూడా స్తంభింపచేసారు. గ్లోబల్ సిండికేట్‌తో సింగ్‌కు సంబంధాలున్నాయని, అందుకే భారీ మొత్తంలో కుట్రలుచేస్తుంటాడని ఎన్ఐఎ వెల్లడించింది. డ్రగ్ నెట్‌వర్క్‌తోపాటు ఈ డ్రగ్ వానయపారంద్వారా వచ్చిన సొమ్మును వివిధ పంపిణీదారులకు, విదేశాల్లో ఉన్న ప్రధాన నిందితులకు పంపిస్తుంటాడు. సింగ్ ఇందుకోసం ఆతని ట్రావెల్ ఏజెన్సీని వినియోగించి మనీ ట్రాన్స్‌ఫర్‌చేసేవాడు.



శనివారం విజయ్ దివస్ సందర్భంగా నేషనల్ వార్ మెమోరియల్‌వద్ద నివాళులర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ప్రజలకు మంచి జరగాలంటే బిఎస్‌పి అధికారంలోకి రావాలి

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి

**జగ్గయ్యపేట, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి జరుగాలన్నా, అభివృద్ధి చెందాలన్నా బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలని, ఆదిశగా రానున్న రోజుల్లో బిఎస్‌పి ప్రభుత్వం వచ్చి తీరుతుందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళాభవన్‌లో శనివారం పార్టీ రాష్ట్ర కర్యవర్గ సభ్యులు కొదమల ప్రభుదాసు ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాధికార చైతన్య సభలో రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు. తొలుత పట్టణ ప్రధాన వీధుల్లో పార్టీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో పరంజ్యోతి మాట్లాడుతూ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టటంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా విఫలమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతిపక్ష పార్టీ పాత్రను సమర్ధవంతంగా నిర్వహిస్తుందన్నారు. తమ పార్టీ ప్రభుత్వం రావటంతోనే భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీచేస్తామన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఒక మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రి నిర్మించి అందరికి ఉచిత వైద్యసదుపాయాలు కల్పిస్తామని, మండల స్థాయిలో అంతర్జాతీయస్థాయి కలిగిన ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటుచేసి అందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ మాట్లాడుతూ నిరుపేదలైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీల పక్షాన పోరాటం చేస్తున్నామన్నారు. జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి కొదమల ప్రభుదాస్‌ను ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కెపోగు వందన్‌కుమార్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సభను జగ్గయ్యపేటలో సమర్ధవంతంగా ఏర్పాటుచేశారని నిర్వాహకులను అభినందించారు.

# చర్చలు విఫలం

>> ఇప్పటికే ప్రభుత్వం గ్రామవాలంటీర్లతో ఈ కేంద్రాలను తెరిపిస్తోంది. ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానానికి అనుగుణంగా తమ వేతనాలు పెంచాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపట్టారు. తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని,గ్రాట్యూటీతో పాటు తమ డిమాండులన్నింటిని పరిష్కరించాలని వారు కోరుతున్నారు.ఈ క్రమంలో వారితో ఉన్నత అధికార యంత్రాంగం చర్చలు జరిపింది.ఇవి విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళనకు కొనసాగిస్తు న్నారు, రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యాలయాలు మూతపడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా సిడిపిఒ, మండల రెవెన్యూ కార్యాలయాల సమీపంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరహారదీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన దాదాపు లక్షమంది అంగన్‌వాడీ,కార్యకర్తలు ఆందోళనలో పాల్గొంటున్నారు.తాజాగా వారితో ప్రభుత్వం జరిపినచర్చలు విఫలం కావడంతో కార్యకర్తలు సమ్మెను కొనసాగిస్తున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 517841
2nd Prize Rs.7000/- 94284
3rd Prize Rs.3500/-
01792 10203 26086 40215 56402
62359 68571 82181 96047 96681
4th Prize Rs.200/-
0899 0905 1656 3123 3444 5706 6009
8964 8976 9863
5th Prize Rs.100/-
0001 1657 2597 4993 5194 5893 6185
7989 8134 9432
6th Prize Rs.50/-
0012 2042 3193 4854 6599 7905 9006
0139 2090 3442 5102 6614 8115 9045
0175 2199 3461 5155 6708 8170 9091
0412 2271 3613 5268 6745 8181 9118
0513 2357 3791 5282 6762 8227 9290
0595 2490 3804 5362 6820 8263 9609
0608 2558 3996 5370 7008 8384 9678
1270 2580 4125 5649 7061 8404 9698
1501 2707 4172 5804 7069 8589 9714
1555 2949 4353 5838 7105 8645 9840
1564 2954 4523 5861 7150 8692
1610 2975 4607 6068 7385 8722
1651 3031 4672 6146 7416 8818
1908 3047 4697 6160 7511 8865
1987 3054 4736 6373 7630 8992

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 735656
2nd Prize Rs.7000/- 17048
3rd Prize Rs.3500/-
05115 31252 47077 48419 54390
59950 63991 65218 69009 92606
4th Prize Rs.200/-
0887 0908 2116 3530 3615 6120 6135
6154 7001 9466
5th Prize Rs.100/-
3962 5306 5447 6377 7032 7155 7414
8232 9192 9789
6th Prize Rs.50/-
0176 2099 4028 5585 6979 8301 9606
0356 2204 4070 5798 7097 8352 9669
0811 2209 4226 5944 7262 8493 9722
0816 2366 4270 5946 7340 8632 9771
0826 2444 4529 6030 7496 8667 9780
1084 2509 4738 6248 7562 8751 9802
1132 2645 4749 6250 7567 8878 9812
1324 2716 5054 6316 7588 8979 9831
1516 2802 5061 6464 7661 9027 9900
1668 2845 5151 6475 7823 9112 9927
1754 2910 5161 6494 8055 9147
1776 3341 5225 6733 8115 9207
1850 3508 5237 6779 8183 9276
1857 3755 5298 6916 8240 9512
2040 3929 5378 6931 8251 9567

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 473552
2nd Prize Rs.7000/- 45671
3rd Prize Rs.3500/-
01240 37825 40713 41297 46882
55976 60011 85606 88001 88821
4th Prize Rs.200/-
0541 1261 2897 3035 3081 3306 3999
4410 6272 9901
5th Prize Rs.100/-
1084 2261 2708 2901 2951 3738 4493
6056 7269 9763
6th Prize Rs.50/-
0208 1416 3257 4344 5436 6921 8962
0220 1418 3543 4365 5450 7039 9088
0222 1550 3549 4424 5503 7131 9453
0233 1695 3622 4596 5880 7236 9485
0366 1824 3647 4748 6327 7464 9526
0470 1851 3763 4828 6352 7550 9579
0529 2031 3787 4882 6363 7565 9602
0612 2112 3840 4914 6446 7581 9651
0865 2119 3850 5111 6447 7589 9827
0905 2129 3902 5132 6688 7688 9911
1036 2148 3910 5203 6726 8184
1235 2495 4074 5204 6775 8196
1268 2517 4226 5348 6794 8349
1285 2610 4231 5374 6831 8487
1341 2968 4262 5411 6899 8854

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 345488
2nd Prize Rs.7000/- 29490
3rd Prize Rs.3500/-
23318 23708 33417 52664 59393
61180 67406 73805 77483 97338
4th Prize Rs.200/-
0285 2428 3389 3412 3847 3849 3917
4347 5982 7990
5th Prize Rs.100/-
0689 0740 2210 2332 4598 5251 6104
6692 7113 7719
6th Prize Rs.50/-
0057 1697 3690 4824 6285 7631 9223
0101 1751 3692 4887 6420 7669 9353
0102 1927 3759 4969 6468 7869 9411
0228 1930 3769 5056 6503 7985 9519
0259 2335 3788 5237 6646 8142 9558
0583 2673 3804 5399 6857 8183 9659
0647 2749 3837 5467 6883 8191 9751
0707 2799 3991 5742 7254 8302 9821
0725 2954 4054 5769 7405 8381 9973
0974 3177 4100 5886 7450 8525 9989
1002 3238 4215 5950 7464 8748
1150 3242 4216 5953 7528 8756
1461 3351 4735 6038 7549 8793
1534 3362 4787 6189 7619 8899
1553 3654 4790 6219 7628 9139

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 156306
2nd Prize Rs.7000/- 50659
3rd Prize Rs.3500/-
17132 32268 36551 61827 63653
65559 77027 82591 84437 86079
4th Prize Rs.200/-
0414 0534 1746 1873 2657 3921 5113
6462 7586 8680
5th Prize Rs.100/-
1132 1581 2080 3057 5707 6587 6909
9123 9393 9691
6th Prize Rs.50/-
0116 1323 2573 3660 5290 7461 8663
0121 1389 2687 3724 5332 7498 8717
0159 1441 2741 4024 5603 7559 8908
0219 1454 2782 4453 5715 7864 9072
0224 1475 2900 4562 5763 8240 9386
0299 1516 2929 4579 6022 8290 9392
0428 1586 3125 4620 6111 8296 9456
0469 1613 3187 4624 6114 8318 9508
0704 1634 3229 4715 6243 8425 9772
0764 1831 3273 4748 6245 8440 9917
0956 2016 3291 4750 6343 8452
1032 2137 3341 4836 6555 8500
1130 2143 3358 4880 6570 8503
1245 2232 3367 4891 6948 8585
1251 2380 3575 5102 7289 8622

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824109
2nd Prize Rs.7000/- 63937
3rd Prize Rs.3500/-
01786 19546 28050 31071 36048
41338 45172 50732 58959 72705
4th Prize Rs.200/-
0408 1203 3313 3544 3654 4140 4871
5907 7862 9817
5th Prize Rs.100/-
2461 3147 3948 4657 4957 6137 6385
7139 8788 9338
6th Prize Rs.50/-
0071 1891 3357 4415 5571 6939 9265
0097 1928 3359 4580 5643 7182 9383
0123 1973 3414 4726 5787 7357 9387
0447 1982 3443 4733 5809 7840 9554
0579 1987 3500 4981 5892 7844 9622
0654 2104 3504 5022 5944 7951 9647
0669 2170 3536 5104 6029 8069 9772
0924 2343 3630 5139 6060 8449 9921
1032 2780 3735 5162 6191 8543 9946
1309 2890 3766 5245 6354 8698 9962
1351 2940 3804 5345 6415 8743
1429 3131 4062 5369 6521 8764
1482 3213 4170 5395 6601 8773
1496 3221 4179 5477 6742 8843
1722 3345 4311 5547 6839 9252

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 956167
2nd Prize Rs.7000/- 33695
3rd Prize Rs.3500/-
03757 26048 27729 29618 46287
54722 57980 63584 70875 81093
4th Prize Rs.200/-
0307 0973 1096 1421 2531 3121 3242
4888 7609 8466
5th Prize Rs.100/-
0986 1377 2159 3592 4138 4635 6073
6903 8140 8909
6th Prize Rs.50/-
0007 1720 3410 4616 6422 7741 9010
0037 1776 3468 4621 6534 7983 9032
0266 1860 3536 5088 6560 8040 9069
0407 1919 3686 5257 6633 8178 9455
0470 1997 3783 5679 6782 8232 9523
0486 2018 3793 5877 6984 8471 9722
0737 2081 3799 5957 7008 8538 9798
0815 2082 3819 6044 7020 8556 9908
0850 2089 3860 6080 7067 8559 9927
0866 2577 3864 6087 7141 8657 9966
0920 2834 4072 6090 7250 8687
1551 3075 4162 6098 7359 8890
1621 3093 4403 6148 7401 8912
1660 3275 4418 6204 7499 8991
1711 3371 4446 6417 7607 9009

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 276384
2nd Prize Rs.7000/- 93683
3rd Prize Rs.3500/-
18183 20911 22465 39513 39813
43558 44734 49371 78441 87268
4th Prize Rs.200/-
1026 2334 2563 2688 4969 5607 6287
7882 9211 9314
5th Prize Rs.100/-
0436 2215 2767 3006 3121 3598 3658
6846 6855 9193
6th Prize Rs.50/-
0088 1603 3188 4758 6572 8010 8965
0330 1664 3211 4836 6600 8022 9119
0406 1801 3306 5291 6605 8050 9169
0774 2079 3369 5303 6607 8087 9395
0823 2375 3403 5595 6856 8210 9407
0878 2450 3427 5714 7134 8297 9498
1047 2586 3612 5823 7247 8308 9540
1075 2922 3736 5895 7431 8495 9601
1122 2936 3913 5931 7433 8612 9614
1271 2978 3958 6005 7583 8613 9700
1415 2980 4092 6037 7824 8616
1416 2983 4114 6181 7891 8756
1531 2999 4384 6183 7912 8873
1539 3075 4509 6261 7926 8932
1601 3138 4543 6263 7984 8933

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 678741
2nd Prize Rs.7000/- 64307
3rd Prize Rs.3500/-
24418 34108 37795 40219 62527
66761 76952 77086 88028 90629
4th Prize Rs.200/-
0293 0712 2188 3062 5033 5465 6895
7933 9677 9961
5th Prize Rs.100/-
0286 2008 2223 3145 3421 4037 4367
6383 8462 9913
6th Prize Rs.50/-
0111 1309 2715 4132 5748 7228 8751
0173 1406 2929 4179 5805 7336 8842
0179 1504 2982 4417 5834 7537 9034
0321 1517 3080 4436 5970 7614 9048
0415 1526 3108 4501 6184 7760 9143
0440 1536 3435 4559 6256 7831 9310
0470 1581 3516 4666 6377 7917 9411
0489 1629 3549 4684 6565 7931 9707
0580 1726 3594 4831 6604 7937 9858
0627 2225 3735 4833 6657 7943 9876
0716 2227 3753 4854 6712 7984
0747 2422 3824 4913 6716 8065
0840 2508 3936 5268 6810 8112
1030 2569 3995 5642 6917 8453
1112 2677 4076 5687 7026 8674

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 954275
2nd Prize Rs.7000/- 68934
3rd Prize Rs.3500/-
01498 14785 26553 33323 42937
51210 53094 72295 79553 98088
4th Prize Rs.200/-
2237 2979 3379 3613 3704 4622 5140
7551 9504 9547
5th Prize Rs.100/-
0173 0442 1036 1735 2523 3340 3839
4333 4795 5621
6th Prize Rs.50/-
0197 2668 4125 5174 6801 7469 8296
0303 2778 4293 5235 6860 7481 8306
0381 2865 4310 5327 7020 7553 8536
0578 2879 4311 5334 7055 7565 8657
0722 2911 4364 5361 7123 7648 8727
0743 2948 4439 5732 7133 7790 8967
0791 2989 4457 5995 7145 7845 9013
1443 3309 4503 6032 7218 7946 9386
1444 3510 4590 6063 7281 7951 9391
1506 3532 4682 6074 7287 7954 9450
1549 3669 4730 6198 7352 8037
1611 3703 4988 6358 7355 8123
2074 3766 5044 6590 7358 8177
2474 3768 5071 6712 7410 8213
2563 4120 5104 6728 7461 8237

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 782346
2nd Prize Rs.7000/- 58935
3rd Prize Rs.3500/-
14487 25765 36312 47140 58114
58488 69969 71849 82815 93406
4th Prize Rs.200/-
0474 0535 1311 2484 2918 4354 4697
6138 9185 9837
5th Prize Rs.100/-
0896 2157 2705 3241 3313 3874 6550
6577 8857 9542
6th Prize Rs.50/-
0008 1378 3011 4193 5599 7041 8967
0238 1435 3040 4212 5677 7098 8990
0315 1545 3146 4258 5694 7130 9046
0367 1606 3173 4443 5732 7274 9073
0566 1623 3215 4614 5901 7543 9261
0587 1653 3629 4631 6122 7688 9534
0761 1868 3646 4665 6211 7696 9620
0829 1967 3695 4701 6278 7819 9692
0833 2167 3818 5152 6367 7829 9801
0957 2186 3820 5244 6420 8052 9830
1023 2320 3942 5331 6480 8287
1087 2394 3953 5338 6825 8561
1105 2398 4000 5431 6885 8567
1261 2617 4066 5464 6911 8680
1347 2618 4098 5488 6950 8738

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824146
2nd Prize Rs.7000/- 92500
3rd Prize Rs.3500/-
13356 13755 24330 35542 46723
57348 68273 68881 79928 81164
4th Prize Rs.200/-
0130 0957 2478 2579 5264 5762 5821
6291 6843 8299
5th Prize Rs.100/-
1305 1365 3975 4279 5142 5321 7415
8522 8916 9929
6th Prize Rs.50/-
0029 1541 2511 3583 5578 7262 9225
0060 1564 2566 3633 5621 7402 9267
0205 1637 2615 3735 5739 7422 9375
0483 1665 2828 3904 5811 7488 9417
0592 1763 2864 4082 5959 7668 9578
0674 1834 2869 4166 5971 7840 9644
0887 1839 2874 4353 6080 8089 9682
0897 1909 2907 4524 6254 8181 9718
0928 2045 2984 4742 6272 8213 9777
0952 2050 3038 4927 6557 8349 9813
1121 2068 3158 5007 6623 8668
1143 2112 3263 5015 6885 8820
1275 2340 3499 5451 6888 8877
1408 2422 3544 5460 6894 9082
1465 2464 3549 5576 7033 9201

## వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపొందాలనే

# సిఎం జగన్ లక్ష్యం నెరవేరుతుంది

## ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో గెలుపొందాలనే కీలక లక్ష్యం సీఎం జగన్‌దని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు..అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులు విజయం సాధించాలనే ఆలోచనలో భాగంగానే మంత్రులతో సహా పలువురిని ఇతర స్థానాలనుంచి పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు.శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఏపీలో గత ఎన్నికల్లో 29 ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో 28 తాము గెలిచిందన్నారు. గతంలో గెలువని కొండెపి నుంచి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను అభ్యర్థి పెట్టామన్నారు. అక్కడ నుంచి ఆయన అత్యధిక మేజార్టీతో గెలుస్తామన్నారు. ఈ మార్పుపై ఎవ్వరిలో అసంతృప్తి లేదన్నారు.ఇదంతా కొన్ని ప్రసార మాధ్యమాల సృష్టి అన్నారు.తాము ఇప్పుడు అన్ని ఎస్సీ స్థానాలు గెలుస్తామనా న్నరు.నియోజకవర్గాల అభ్యర్థుల మార్పులో సీఎం జగన్ నిర్ణయాన్ని అక్కడ నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులంతా గౌరవిస్తారన్నారు.చంద్రబాబు గత ఎన్నికల్లో తన పార్టీకి 23 స్థానాలు తెచ్చుకోలేని పరిస్థితి అనా న్నరు.ఈ ఎన్నికల్లో టీడీపీ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు.చంద్రబాబు ఆయన అవినీతిలో భాగస్వాములైన కొన్ని మీడియా సంస్థలను అడ్డంపెట్టుకుని లబ్ది పొందాలని చూస్తున్నారని అబియోగించారు.

తమ పార్టీ అభ్యర్థుల నియోజకవర్గాలను మారిస్తే, అక్కడ చెల్లని వాళ్ళకు మరోక చోట సీట్లు అంటూ పనికి మాలిన మాటలు చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు.ఆయన ఎందుకు చంద్రగిరి నుంచి కుప్పంకు అభ్యర్థిగా మారారన్నారు.వచ్చే ఎన్నికల్లో ఎందుకు రెండుచోట్ల పోటీ చేయాలను కుంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ కోసం హైదారాబాద్‌ను అభివృద్ధి చేసానని చెప్పుకుని తన వర్గీయుల ద్వారా ప్రచారం చేసిన చంద్రబాబు ఆ సమీప ప్రాంతంలో ఎన్నిసీట్లు గెలిపించారో చెప్పాలన్నారు.చంద్రబాబు మాటలకు, చేతలకు పొంతన ఉండదనా న్నరు.చంద్రబాబుకు 175 స్థానాల్లో పోటీలో నిలిపేందుకు అభ్యర్థులు లేరన్నారు.

# 'భోగాపురం' సిద్ధం

>> దన్నారు. సుమారు 23 కిలోమీటర్ల ప్రహారీగోడలో ఇప్పటికే దాదాపు 16 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. ఎయిర్‌పోర్టుగురించి ప్రతిపక్షాలు దుష్ప్రాచారం చేస్తున్నాయని జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని సూచించారు. కేవలం 18 నెలల్లోనే రామయపట్నం పూర్తి చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సుమారు 500 కోట్లుతో బందరు పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట పనులు కూడా ఎంతో వేగంగా జరుగుతున్నాయన్నారు. ఉద్దాన ప్రజలు దశాబ్దాలు పాటు ఎదుర్కొంటున్న కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇవన్నీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. విజయనగరం జిల్లాలో భోగాపురం ఎయిర్ పోర్టు, ప్రభుత్వ వైద్యశాల, పార్వతీపురం మన్యంజిల్లాలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, వైద్య కళాశాల, కురుపాం ఇంజనీరింగ్, శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, విశాఖలో బీచ్ క్యాడర్, డేటా సెంటర్, త్వరలో ఏర్పాటు కానున్న ఇంటర్నేషనల్ స్కూల్ తదితర అభివృద్ధి పనులను ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రాంతంలో ఇంత అభివృద్ధి ఎన్నడూ జరగలేదని మంత్రి గుడివాడ అన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేసే భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని చెప్పారు. అన్ని అనుమతులు తీసుకుని భూ సేకరణ పూర్తి చేసిన తరువాతే ఈ ఏడాది మే 3న సిఎం జగన్మోహన్‌రెడి ఎయిర్‌పోర్టుకు భూమి పూజ చేశారన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి అయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపిలు బెల్లాన చంద్రశేఖర్, ఎం.వి.వి.సత్యనారాయణ, ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, అలజంగి జోగారావు, కంబాల జోగులు, కళావతి, దర్మాన కృష్ణదాసు, తిప్పల నాగిరెడ్డి, అదిప్‌రాజ్, ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబూరావు, అనకాపల్లి విశాఖ పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, కోలా గురువులు, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకెరాజు, శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్‌రావు తదితర నాయకులు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఒ ఎం.వి సూర్యకళ, తహశీల్దార సి.హెచ్.బంగార్రాజు, ఇతర అధికారులు జీఎంఆర్ ప్రతినిధులు రామరాజు, కోటేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పంచమి సా.5.33, శ్రవణం ఉ.10.19
వ.ఉ.8.19-9.49,
దు.సా.4.07-4.52
శుభసమయం ఉ.6.05-6.40, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చిన్న విషయాలపైన కూడా శ్రద్ధను కనబరుస్తారు. టెండర్స్ అనుకూలిస్తాయి.

**వృషభం :** క్రయవిక్రయాలలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. కొత్తదనాన్ని కోరుకుంటారు.

**మిథునం :** సన్నిహితుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం :** ఎలక్ట్రానిక్ మీడియాపట్ల అమితంగా ఆకర్షితులవుతారు. ఆరంభశూరత్వం కలిగి ఉంటారు.

**సింహం :** విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. భూముల కొనుగోలు చర్చలు సాగిస్తారు.

**కన్య :** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి అడుగును జాగ్రత్తగా వేస్తారు. దైవదర్శనం.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలను సాఫీగా పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం :** ఊహించని అతిథుల రాక మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. ఆత్మసాక్షికి విరుద్ధంగా ఏపనీ చేయరు.

**ధనుస్సు :** ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినది. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వారు అందుబాటులో ఉండరు. ఖర్చులు అంచనాలకు మించి ఉంటాయి.

**కుంభం :** వృతిరేక వర్గం వారితోటి తాత్కాలిక చెలిమి ఏర్పడుతుంది. ఋణాలు కొంతవరకు వసూలవుతాయి.

**మీనం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## బాయిలర్ అటెండెంట్ తరగతుల పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి

**విజయవాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బాయిలర్ అటెండెంట్ తరగతుల పరీక్షలకు బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. బోర్డు రూల్స్ 2011 ప్రకారం 2024 మార్చి/ఏప్రిల్‌లో నిర్వహించబడే బాయిలర్ అటెండెంట్ మొదటి, రెండవ తరగతి పరీక్షల కోసం అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్, బాయిలర్ల డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించిన తేదీలు, పరీక్షల సెంటర్ తదితర అంశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. అర్హత,అనుభవం, వయస్సు, ఇతర సమాచారం కోసం వెబ్ సైట్ సందర్శించాలని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాలు సంబంధిత వెబ్ సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను 8 జనవరి 2024సాయంత్రం 5గంటల వరకు స్వీకరించబడతాయని ప్రకటనలో వివరించారు. అదే విధంగా దరఖాస్తుదారులు ఎవరైనా 12 ఫిబ్రవరి 2021న జారీచేసిన బి3/502/2021 ప్రకటనకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్నట్లైతే మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేయాల్సిన అవసరంలేదని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్,బాయిలర్ల డైరెక్టర్ స్పష్టం చేశారు.ఈ తరగతుల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం కచ్చితంగా సంబంధిత వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

## గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత

### ఒడిశా నుంచి గోవాకు రవాణా చేస్తుండగా పట్టుకున్న రైల్వే పోలీసులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** ఒరిస్సా నుంచి గోవాకు అక్రమంగా రవాణా చేస్తున్న నిషేధిత గంజాయిని అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో జీఆర్‌పి, ఆర్‌పిఎఫ్ పోలీసులు పక్కా సమాచారంతో అనుమానాస్పద వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించి ఒకరిని అరెస్టు చేశారు. గుంతకల్లు రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు, రైల్వే డిఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ స్వీయ పర్యవేక్షణలో స్థానిక జీఆర్‌పిసిఐ బివి.నాగేష్‌బాబు ఆధ్వర్యంలో జీఆర్‌పి ఎస్ఐ మహేంద్ర, ఆర్‌పిఎఫ్ ఏఎస్ఐ సూరి నాయుడు రైల్వే స్టేషన్‌లో ఒకటవ నెంబర్ ప్లాట్ ఫారంలోని వెయింటింగ్ రూంలో ఉన్న ఒరిస్సాకు చెందిన గంజాం జిల్లా, గంటపాడు రాయపల్లి గ్రామానికి చెందిన శిభరాం ప్రధామ్ అనే వ్యక్తి కదలిక అనుమానాస్పదంగా ఉండటంతో అతని ప్రవర్తనపై గట్టి నిఘా ఉంచి, పరిశీలించి, మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో అదుపులోకి తీసుకుని విచారించగా 32 బ్యాగులలో రూ.08.96 లక్షల విలువగల 64 కిలోల అక్రమంగా గంజాయి



గంజాయిని రవాణా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

గోవాకు తరలిస్తున్నట్లు నింధితుడు తెలపడంతో అరెస్టు చేసి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, గంజాయి కేసుకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో జీఆర్‌పి సిఐ నగేష్‌బాబు మీడియాకు వెల్లడించారు. అక్రమ గంజాయిని ఒరిస్సాకు చెందిన శిభిరాం ప్రదాన్ మరొక వ్యక్తి కలిసి ఒరిస్సాలోని బరంపూర్ నుంచి గోవాకు తీసుకెళ్లడానికి గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో గోవా రైలు ఎక్కేందుకు చేస్తున్న యత్నంలో పోలీసులను చూసి శివభరాం ప్రదాన్ అతనితోపాటు ఉన్న మరో వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. అయితే శిభిరం ప్రధాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేసి సుమారు 8 .96 లక్షల రూపాయలు విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నారని, కిలో గంజాయి రూ.14వేలకు వక్రయిస్తారని, ఒరిస్సా నుంచి గోవాకు రవాణా చేస్తే (తీసుకెళ్లే )15వేల రూపాయలు ఇస్తారని అందుకు తీసుకెళుతున్నట్లు విచారణలో నిందితుడు వెల్లడించారన్నారు. మీడియా సమావేశంలో జీఆర్‌పి ఎస్ఐ మహేంద్ర, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ సూరినాయుడు, సిబ్బంది సాయి సర్వేశ్వరరావు, గాది లింగ, ప్రకాష్, అలీ నబీ, పుల్లయ్య, వీరేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వసుధకు స్ఫూర్తి శిఖరం సాహితీ పురస్కారం

### 24న కరీంనగర్‌లో ప్రదానం



**గుడివాడ డిసెంబర్ 16 ప్రభాత వార్త :** సాహిత్య రంగంలో సుదీర్ఘ కాలంగా కృషి చేస్తున్న గుడివాడకు చెందిన కవి, రచయిత బహుగ్రంథ కర్త వసుధ బసవేశ్వరరావు ను కరీంనగర్ జిల్లా ఆర్యాణి సకల కళా వేదిక అందించే స్ఫూర్తి శిఖరం జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్టు వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డి.శ్రీధర్ తెలిపారు. సామాజికసేవ, విద్య, సాహితీ, నృత్యం, గానం, సంగీత కళా పాత్రికేయ, తదితర 15 సేవారంగాల్లోని ప్రసిద్ధులకు కరీంనగర్‌లో ఆర్యాణి సకల కళా వేదిక 13 ఏళ్ళుగా స్ఫూర్తి శిఖరం పురస్కారాలను అందిస్తోంది.ఈ నెల24న వసుధ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. స్ఫూర్తి శిఖరం పురస్కారానికి ఎంపికైన వసుధకు గుడివాడకు చెందిన సాహితవేత్తలు,పాత్రికేయులు అభినందనలు తెలిపారు. వసుధ బసవేశ్వరరావు తెలుగుమిని కవితోద్యమంలో తనకంటూ గుర్తింపును పొందారు. 30ఏళ్ళకుపైగా ఆయన ఒక పక్క ఆంధ్రాబ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తునే సాహిత్య రంగంలోను, పాత్రికేయరంగంలోను సేవలు అందిస్తున్నారు.

## శాంతి కోసం శివయ్య ..సంపద కోసం వెంకటేశ్వరునికి పూజలు

### ఎటుచూసినా భక్త జన సందోహామే

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడుతున్నాయి. శనివారం ఓ వైపు ముసారపట్టుకున్నా,తుఫాను హెచ్చరికలు వెలువడినా లెక్క చేయకుండా భక్తులు కదలిత రంగాల్లా కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు.శాంతికోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయాధికారులు,దర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.



అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ రామారావు, ఛైర్మన్ అంజూరుతా రక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 20వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనేశనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేషసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండి తులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలుజరిపించుకుంటున్న వారిసంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 65మంది పోలీసు సిబ్బంది, అధికార యంత్రాంగానికి అవార్డులు

### బంగారు, రజతం,కాంస్యం డీజీపీ డిస్క్ అవార్డులను ప్రదానం చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు రాజేంద్రనాథ్‌రెడ్డి


**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతమైన రీతిలో సేవలను అందిస్తున్న కానిస్టేబుల్ స్దాయి నుంచి డీజీ స్దాయి వరకు డీజీపీడిస్క్ అవార్డుల ప్రధానం చేసారు. రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్దాయిలో శాంతిభద్రతల విభాగంతో పాటు దిశ,కన్విక్షన్ బేస్ట్ పోలిసింగ్‌లో ఉత్తమ ప్రతిభను చూపించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు అవార్డులను ఇచ్చి ప్రోత్సహిస్తుంది. డీజీపీ డిస్క్ అవార్డుల పేరిట స్వర్ణ,రజత,కాంస్య పతకాలతో పాటు,జ్ఞాపికలను వీటిని అందజేస్తారు.2022వ సంవత్సరానికి 65మందికి ఈ అవార్డులు లభించాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు కార్యాలయంలో శనివారం అవార్డీలకు ఈ డీజీపీ డిస్క్ పురస్కారాలను అందించారు.. వారిలో 15మంది ఎస్పీలు బంగారు పతకాలను,56 మంది కానిస్టేబుల్‌నుంచి ఐపిఎస్ అదికారులకు రజత పతకాలు, 5మంది డీఎస్పీలు, ఏఎస్ఐలు కాంశ్యపత కాలను, అవార్డులు అందుకున్న వారు ఉన్నారు. వారందరిని డీజీపీ కెవి రాజేంద్రనాథ్ అవార్డుల ప్రధానం సందర్భంగా కన్విక్షన్ పోలీసింగ్ కార్యక్రమం మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. గత ఏడాది జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం అమలులోకి వచ్చిన తరువాత తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో మంచిఫలితాలను సాధిస్తున్నామన్నారు.

165కేసుల్లో న్యాయస్దానాల లో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి నూరుశాతం ఫలితాలను సాధించామన్నారు.ఈ కేసులో నేర నిరూపణ చేయడం ద్వారా నిందితు లకు న్యాయస్దానాలు శిక్షణను విధించాయన్నారు. ఏసీబీ, సీఐడీ, గ్రేహాండ్స్,అక్టోపస్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, స్పెషల్‌ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) విభాగాల్లో కుడా ఉత్తమ ప్రతిభను చూపించిన వారి వివరాలు సేకరించి డీజీపీ డిస్క్ అవార్డులను ఇస్తామన్నారు. అవార్డీలందరితో కలిసి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి గ్రూప్‌ఫోటోను దిగారు.

## నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరుని దర్శన వేళల్లో మార్పు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలను మార్పు చేసినట్లు ఇఓ కె.యస్. రామారావు శనివారం తెలిపారు. ఆదివారం నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందన్నారు.ఈ నేపధ్యంలో ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికేం, (సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికం, (సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం (గ్రామోత్సవం), 10.30గంటలకు ఉచ్చికాల అభిషేకం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభిషేకం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర, శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

**స్థానిక సంప్రదాయాలకు పెద్ద పీట:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్థానిక ఆచార వ్యవహారాలకు,



సంప్రదాయ పద్దతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇఓ వివరించారు.ముఖ్యంగా ఇటీవల నదీ హారతులకు ఎంతో ప్రాధాన్యత వచ్చిందన్నారు. రాబోవు శవరాత్రికి సంబందించి ఏర్పాట్లు చేపట్టుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.ఈ నెల 27న శివయ్య జన్మదిన సందర్భంగా అరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆ రోజు స్వామి వారికి వేడి నీళ్ళతో అభిషేకించనున్నారని ఇఓ రామారావు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం హార్షించదగ్గ పరిణామం: ఆర్జెయుపి గౌరవ అధ్యక్షుడు గోపాల్

**తిరుపతి (మహిళావర్శిటీ), డిసెంబర్ 16, ప్రభాతవార్త:** 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకం పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తెలం గాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టం రద్దు చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులు ఉపాధ్యాయులకు శుభవార్తలాగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచుటకు నిర్ణయించడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ గౌరవ అధ్యక్షుడు టి.గోపాల్ హర్షం వ్యక్తం చేసారు.ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాబోయే ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచే వారికే ఉద్యోగుల మద్దతు తెలుపుతారని అలాగే ఉద్యోగులకు పెన్షనర్లకు పెండింగ్‌లోనున్న ఎనిమిది డిఏలు విడుదల చేయాలని 2022 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ జీవితాల నుండి దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వేలాది మందికి కోట్లు రూపాయిలు చెల్లించకుండా ప్రభుత్వాలు పెండింగ్‌లో పెడుతున్నారని వెంటనే ఉద్యోగులు పిఎఫ్ రుణలు, అర్జిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశాన్ని కల్పించాలని గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## ఆస్తికోసం తండ్రిని చంపి తగులబెట్టిన కసాయి

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని నాగాయలంక మండలం బావదేవరపల్లిలో దారుణం చోటు చేసుకుంది.స్దలం వివాదంలో కన్న తండ్రిని చంపి తగులబెట్టాడో కసాయి కొడుకు. ఇళ్ల స్థలం అమ్మమంటే అంగీకరించ లేదని తండ్రి బండి హరిమోహనరావును కుమారుడు పవన్ కల్యాణ్ కొట్టిపడేసాడు,తీవ్రంగా గాయపడిన తండ్రి అక్కడికక్కడే చనిపోవడంతో ఇంటిలోనే మంచంపై పడేసి తగులబెట్టేశాడు, మృతుడు బండి హరిమోహనరావు భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు,అతని కుమారుడు పవన్ కల్యాణ్ తాపి పనిచేసుకుంటూ వేరుగా ఉంటున్నాడు. హరిమోహనరావుకు ఇళ్ల స్దలం ఉంది. దానిని అమ్మి డబ్బు ఇవ్వాలని పవన్ కల్యాణ్ తండ్రిపై వత్తిడి చేస్తున్నాడు.అందుకు అతను అంగీకరించకపోవడంతో వాళ్ల మధ్య తరచు వాగ్వాదాలే జరుగుతున్నాయి.ఈ అంశం పెద్ద మనుషుల పంచాయతీలోను నలిగింది,స్దలంపై హక్కులు తనదనంతరమేనని హరిమోహనరావు స్పష్టం చేసాడు.ఇప్పుడు స్దలం అమ్మి డబ్బు ఇస్తే కొడుకు వాటిని దుబారా చేస్తాడని అతను పంచాయతీల్లో వాపోయేవాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి సమయంలో పవన్ కలా ్యణ్ తండ్రి వద్దకు వెళ్ళి స్దలంఅమ్మాలని కోరాడు.అందుకు హరిమోహనరావు అంగీకరించలేదు.దాంతో అతని తలపగులగొట్టాడు పవన్ కల్యాణ్,అయితే ఈ దెబ్బకు హరిమోహనరావు తీవ్రంగాగాయపడి చని పోయాడు. భయంతో మంచంపైనే తం డ్రిని తగు లబెట్టి పవన్ కల్యాణ్ పారిపోయాడు.ఈ సమా చారం తెలియడంతోనే అవనిగడ్డ సీఐ రమేష్, నాగా య లంక ఎస్ఐ సుబ్రహ్మాణ్యం ఘటనా స్దలా నికి చేరుకుని కేసునమోదు చేసి,విచారణ జరుపుతున్నారు.

## వచ్చే మార్చినెల సేవా టిక్కెట్లు అందుబాటులోకి

### 18న ఎలక్ట్రానిక్ డిప్‌లో

### 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2024 మార్చినెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. మార్చినెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను



23వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 25వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ విడుదల చేస్తారు. మార్చిలో జరిగే శ్రీవారి తెప్పోత్సవాలకు సంబంధించి ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు టిక్కెట్లు విడుదల చేయనున్నారు.

# తిరుమల సమాచారం

## పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ఏర్పాట్లు ముమ్మరం

### ఆ రోజుల్లో భక్తులు తిరుపతిలోనూ గదులు పొందాలి

### పరిమితంగానే ప్రోటోకాల్ వివిపిలకు బ్రేక్ దర్శనం

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనం ఈ ఏడాది పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. 22వతేదీ శుక్రవారం అర్థరాత్రి 12.30గంటలు దాటిన తరువాత ఆనందనిలయంలో బంగారువాకిలికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరుస్తారు. అనంతరం వైకుంఠ ద్వారాన్ని పూర్తిస్థాయిలో విద్యుత్‌దీపాలు, పుష్పాలంకరణలు చేసి ప్రోటోకాల్ విఐపిలకు దర్శనం కల్పిస్తారు. ఆ తరువాత సామాన్య భక్తుల వైకుంఠద్వార దర్శనం మొదలవుతుంది. వైష్ణవాలయాల సాంప్రదాయాలను పాటిస్తూ సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించడంతో తిరుమల ఆలయంలో ఈనెల 23వతేదీ నుంచి జనవరి 1వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వారం తెరచి ఉంచుతున్నారు. పురాణాల ప్రకారం వైకుంఠద్వార దర్శనం విశిష్టత కలిగింది. వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒకరోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని ,అలాగే అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6నెలలు ఉత్తరాయణంగా,రాత్రి 12గంటలు ఇక్కడ 6నెలలు దక్షిణాయణంగా పరిగణిస్తారు. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తారు. తెల్లవారు



జామున బ్రహ్మముహూర్తంలో 40నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజూ జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియ.ఈ 40నిమిషాలు భూలోకంలో 10రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే మహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది. డిసెంబర్ 22వతేదీ నుండి జనవరి 1వతేదీ వరకు తిరుమలకు వచ్చే భక్తులు తిరుపతిలోనూ గదులుపొంది వసతి సౌకర్యం కల్పించుకోవాలని, పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు పరి మితంగా మాత్రమే బ్రేక్‌దర్శనం ఇవ్వబడు తుందని, సిఫార్సులు చెల్లవని టిటిడి పేర్కొంది.

## 22నుండి 26వరకు కపిలేశ్వరుని తెప్పోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయలం కపిలేశ్వరస్వామికి ఈనెల 22వతేదీ శుక్రవారం నుండి 26 మంగళవారం వరకు సాలకట్ల తెప్పోత్సవాలు వేడుకగా జరిపించనున్నారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు 22వతేదీ వినాయకస్వామి పుష్కరిణిలో ఐదుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 23వతేదీ సుబ్రమణ్యస్వామి ఐదుచుట్లు, మూడవరోజు 24వతేదీ సోమస్కంధస్వామి ఐదుచుట్లు, నాల్గవరోజు 25న కామాక్షి అమ్మవారు ఏడుచుట్లు, చివరగా ఐదవరోజు 26న చండికేశ్వరస్వామి, చంద్రశేఖరస్వామి తెప్పలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు తెప్పోత్సవాలు జరుగుతాయి. ఈనెల 27వ తేదీ ఆరుద్రనక్షత్రం పురస్కరించుకుని ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు నటరాజ స్వామి,శివగామి అమ్మ, మాణిక్యవాసగస్వామి ఉత్సవవిగ్రహాలను పురవీధులల్లో ఊరేగిస్తారు.

## మొదటిఘాట్‌లో అదుపుతప్పిన కారు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రికులను తీసుకుని తిరుమల నుండి తిరుపతికి వస్తున్న కారు టైర్ పంక్చర్ కావడంతో మొదటిఘాట్‌లో అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ సంఘటనలో తెలంగాణా యాత్రికులు స్వల్పగాయాలకు గురయ్యారు. మొదటిఘాట్‌లో 34వ మలుపువద్ద జరిగిన సంఘటనలో కారు డ్రైవర్ జాగ్రత్త వహించడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని కారును తొలగించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది.



## హిమగిరులుగా ఏడుకొండలు

### పొంగమంచు ముసుగులో వెంకన్న ఆలయం





**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం,పరిసరాలు,జిఎన్‌సి టోల్‌గేట్, దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహాద్వారం ప్రవేశ ద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచి జరగాలి

### శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి శ్యామ్‌సుందర్

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సుందర్ తెలిపారు.కుటుంబంతో కలసి శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహిస్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు.గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈ ఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు.కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా..అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్తప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధిజరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి.

# దగ్గర పడుతున్న పరీక్షలు, సిద్ధమవుతున్న విద్యార్థులు!

**నాగమణీంద్ర పల్లాపు**

జనవరి వచ్చిందంటే చాలు విద్యార్థులకు పరీక్షల ఫీవర్ ప్రారంభం అవుతుంది. 10వ తరగతి విద్యార్థులతో పాటు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మార్చిలో వార్షిక పరీక్షలు ఉంటాయి. పరీక్షలు ఇటు తెలంగాణతోపాటు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల కంటే ముందు.. ఎస్ఎస్‌సీ వారికి ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనుండగా.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. అవి ముగియగానే మార్చిలో వార్షిక పరీక్షలు బోర్డు ఎగ్జామ్స్ ఉంటాయి. అయితే ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా పరీక్షలనగా విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. టెన్షన్ పడుతూ పరీక్షలకు సిద్ధమవుతూ ఉంటారు. పరీక్షలను నిర్వహించడం ప్రభుత్వానికి సవాలుగా మారుతుంది. అయితే ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతితోపాటు ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తుండగా.. మార్చి 18 నుంచి ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో టెన్త్ పరీక్షలకు 6.23 లక్షల మంది విద్యార్థులు హాజరు కానుండగా.. ఇంటర్మీడియట్‌కు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులు 5,29,457 మంది.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,76,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ప్రకటించింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇంటర్మీడియట్ పరీక్షలను మార్చి 1 నుంచే ప్రారంభించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరీక్షలకు గత ఏడాది సుమారు 9.70 లక్షల మంది హాజరయ్యారు. ఈ ఏడాది కూడా దాదాపు 9.60 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉంటుంది. అలాగే టెన్త్ విద్యార్థులకు పరీక్షలు ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు ముగిసిన తరువాత టెన్త్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్‌లో సుమారు 5.60 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. టెన్త్‌తోపాటు, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ప్రభుత్వాలకు టెన్షన్‌తో కూడుకున్న పని. పరీక్షలను నిర్వహించాలంటే వివిధ శాఖలను సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి జిల్లా కలెక్టర్లను సమన్వయం చేసుకోవడంతోపాటు పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లను నియమించడం..పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తదతర వాటిని పరిశీలించుకోవాల్సి ఉంటుంది.



పరీక్ష కేంద్రాల ఎంపిక నుంచి వాటిలో ఏర్పాట్ల వరకు అధికారులు సమన్వయంతో పనిచేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహిస్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు. గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు. కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20 మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80 మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధి జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. విద్యార్థులు ఒత్తిడికి గురికావడమే కాకుండా.. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఒత్తిడికి గురై టెన్షన్ పడుతుంటారు. విద్యార్థులు పరీక్షల్లో ఫెయిలేతే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను ప్రతి ఏడాది చూస్తూనే ఉన్నాము. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి. కౌన్సెలింగ్‌లో విద్యార్థులు వారు ఎందుకు ఒత్తిడికి గురవుతున్నారో తెలుసుకొని వారికి కౌన్సిలింగ్‌ను ఇస్తున్నారు. అయినప్పటికీ ఆత్మహత్యలు ఆగడం లేదు. ఈ ఏడాది వార్షిక పరీక్షలకు ఎన్నికలు గండంగా మారే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా లోక్‌సభకు జరిగే సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగాల్సి ఉన్నాయి. అయితే సార్వత్రిక ఎన్నికలను రెండు నెలల ముందుగానే నిర్వహించే అవకాశం ఉంటుందనే రాజకీయ పార్టీలు అభిప్రాయ పడుతున్నాయి. అంటే ఏప్రిల్, మే నెలలో జరగాల్సిన ఎన్నికలను కాస్త ఫిబ్రవరిలోనే నోటిఫికేషన్ ఇచ్చి మార్చిలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏపీలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనుండగా.. తెలంగాణలో మాత్రం కేవలం లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు గనుక రెండు నెలలు ముందుగానేవస్తే పరీక్షల తేదీల్లో మార్పులు ఉండేఅవకాశంఉంటుంది. అపుడు మారిన తేదీల ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉండేఅవకాశం కనపడుతోంది. ఎన్నికల తరువాత గనుక పరీక్షలు జరిగితే అపుడు ముందుగానే ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించి ఆ తరువాత ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంటుంది. అయితే జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించాలని ఇప్పటికే ఎన్‌టీఏ తేదీలను సైతం ప్రకటించింది. అయితే సార్వత్రిక ఎన్నికలు అంతకంటే ముందే జరిగితే మాత్రం వాటిల్లో తేడాఉండదు.కానీసార్వత్రిక ఎన్నికలుఏప్రిల్, మే నెలల్లో జరిగితే మాత్రం జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షల తేదీల్లోనూ మార్పులుఉండే అవకాశం ఉంటుంది. ●

# ‘రాజ’యోగం!

రాజస్థాన్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజయోగం పట్టడమంటే సాధారణ విషయంకాదు. అది కొందరికి తేలికగా పట్టవచ్చు. కొందరికి అసలే లేకపోవచ్చు.తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల నుంచి చూస్తే అటువంటి ‘రాజయోగం’ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా నియమితులైన భజన్‌లాల్ శర్మకు చాలా తేలికగా లభించిందనే చెప్పాలి. ఆయన కూడా ఊహించి ఉండకపోవచ్చు తనకు ఇంతతేలికగా రాజ యోగం పడుతుందని. అసలు సిఎం రేసులోనే పేరు వినిపించని వ్యక్తిని బిజెపి కొత్త సిఎంగా ఎంపిక చేసిందంటే దాని వెనుక బలమైన వ్యూహమే ఉందనుకోవాలి. భజన్‌లాల్ శర్మ అనేకసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఢక్కామొక్కీలు తిన్ననేత ఏమీకాదు. ఈ ఎన్నికలలోనే మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన అప్పటికి అదే పదివేలని అనుకొని ఉండ వచ్చు. గతంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న బిజెపి సీనియర్ నేత వసుంధరా రాజె, రాజస్థాన్ యోగిగా పేరు పొందిన బాబా బాలక్‌నాథ్, ఇంకా కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ మేఘ్వాల్ పేర్లు కూడా సిఎం రేసులో ఎక్కువగా వినిపించాయి. డిసెంబరు 3వ తేదీన ఫలితాలు రాగా, తర్వాత రెండు వారాలపాటు సిఎం ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. సీనియర్ నేతలను కాదని ఎవరో జూనియర్ ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి అవకాశం ఎందుకిస్తారనే అభిప్రాయమే అందరిలోనూ వినిపించింది. పైగా రాజస్థాన్ హిందీ బెల్ట్‌లోని చాలా కీలకమైన రాష్ట్రాలలో ఒకటి. అక్కడ అధికారంలో ఉన్న పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తుందనే నమ్మకం వినిపిస్తూంటుంది. అందుకే కాంగ్రెస్, బిజెపి హోరాహోరీగా పోటీపడ్డాయి. గెహ్లోట్ నాయకత్వంలో అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగైనా ఆ అధికారం నిలుపుకోవాలని శాయశక్తులా ప్రయత్నించింది. కానీ వరుసగా రెండోసారి ఏ పార్టీకి రాజస్థాన్ లో అధికారం రాదనే ఆనవాయితీయే మరోసారి నిజమైంది. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పక్కన పెడుతూ బిజెపి అధికారం చేజిక్కించుకొంది. ఫలితాలు వచ్చిన తర్వాత పదిరోజుల దాకా వసుంధరా రాజె పేరే గట్టిగా వినిపించింది. కేంద్రం నుంచి అమిత్‌షా, నడ్డా, మరి కొందరు అధిష్ఠాన నేతలు జైపూర్ వచ్చి స్థానిక నేతలతో పలుమార్లు చర్చలు జరిపారు కూడా. బాలక్‌నాథ్‌ను బుజ్జగించడంలో కృతకృత్యులయ్యారు కానీ, వసుంధార రాజెను మాత్రం రేసు నుంచి తప్పించలేకపోయారు. ఆమెను గట్టిగా విభేదిస్తే పార్టీకి ఎంత నష్టమో అధిష్ఠానానికి బాగా తెలుసు. కానీ మూడోసారి ఆమెకు సిఎం పదవి ఇవ్వడానికి పార్టీలో చాలా మంది వ్యతిరేకించడంతో అధిష్ఠానం నాలుగైదు దఫాలుగా ఆమెతో చర్చలు జరిపింది గాని రెండువారాలకు కూడా ఎటువంటి ఫలితం లేక పోయింది. ఆ దశలో అమిత్‌షా ప్రతిపాదించిన ఒక రాజీ సూత్రంతో, ఆమె తనకు నచ్చిన వారిని ఎంపిక చేయవచ్చు నని చెప్పడం భజన్‌లాల్ శర్మకు అనూహ్యంగా రాజయోగాన్ని పట్టించింది. ఎల్‌పి సమావేశంలో ఆమె హఠాత్తుగా భజన్‌లాల్ పేరు చెప్పేసరికి మొదట అంతా ఆశ్చర్యపోయారు. అధిష్ఠానం కూడా ఆయన పేరు పైకి వస్తుందని ఊహించలేకపోయింది. కానీ ఇచ్చిన మాట ప్రకారం ఆమె ప్రతిపాదించిన పేరును ఆమోదించడంతో భజన్‌లాల్ మొన్న శుక్రవారం (15, డిసెంబరు) సింహాసనం అధిష్ఠించారు. ఉప ముఖ్యమంత్రులుగా ఇద్దరు నేతలను కూడా బిజెపి ప్రకటించింది. సిఎం రేసులో ప్రముఖంగా పేరు వినిపించిన దియా కుమారితోపాటు ప్రేమ్‌చంద్ బైర్వాలకు డిప్యూటీ సిఎం అవకాశం కల్పించింది.



భజన్‌లాల్ శర్మ

గత నెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు గాను బిజెపి 115 సీట్లలో విజయం సాధించగా, అధికార కాంగ్రెస్ పార్టీ 69 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఇంత అధికంగా దెబ్బతినడం కూడా అనూహ్యమే. అశోక్ గెహ్లోట్ ఏడు గ్యారంటీలతో దాదాపు తిరిగి అధికారంలోకి తెస్తా నంటే పార్టీ అధిష్ఠానానికి హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ కూడా రాజస్థాన్‌పై ప్రత్యేకంగా దృష్టి నిలిపి పార్టీ విజ యానికి ఎనలేని కృషి చేశారు. అయితే ఫలి తంమాత్రం తారుమారైంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లతో అధికారంలోకి రాగా, ఈసారి బిజెపి 115 సీట్లతో అధికారం చేపట్టడంతో సమీకరణాలు కూడా చాలా వేగంగా మారిపోయాయి. కాంగ్రెస్ అగ్రనేతలైన గెహ్లోట్, సచిన్ పైలట్ మధ్య గల విభేదాలు కూడా కొంతవరకు బిజెపికి అనుకూల ఫలితాలిచ్చాయనిపిస్తుంది. పైలట్ ప్రాతినిధ్యం వహించే గుజ్జర్ల ప్రాబల్యం ఉన్నతూర్పు రాజస్థాన్ నియోజకవర్గాలుపూర్తిగా బిజెపికే జైకొట్టాయి. వసుంధరా రాజె అనుచరులు దాదాపు 40సీట్లలో పోటీచేసి అన్నిచోట్లా గెలుపొందడంతో సిఎం ఎంపికలో ఆమె కీలకపాత్ర వహించవచ్చనీ,లేదా ఆమె సిఎం కావచ్చనీ అంతా భావించారు. కానీ ‘సంఘ్’ నేతలు ఆమెకు మూడోసారి అవకాశాన్ని తిరస్కరించడంతో చివరికి ఆమె కూడా ఒప్పుకోవలసి వచ్చిందనీ, ఆకారణంగానే తన అనుయాయి అయిన భజన్‌లాల్‌ను తెరపైకి తెచ్చారనీ తెలుస్తోంది. 2018 ఎన్నికల్లో 73 స్థానాలకే పరిమితమైన బిజెపి ఈసారి 115 సీట్లు సాధించిందంటే ఆ విజయంలో వసుంధర రాజె పెద్దవాటయే ఉందనీ, ఆమె అనుచరుడే సిఎం అయ్యారు గనుక ప్రభుత్వం సాఫీగానే సాగిపోతుందనీ చెప్పవచ్చు. నాలుగేళ్లలో 18 సార్లు పరీక్షపత్రాలు లీక్ కావడం వంటి ఘటనలు కాంగ్రెస్‌ను చాలావరకు దెబ్బతీశాయి. అటువంటివి పునరావృతం కాకుండా బిజెపి ప్రభుత్వం ముందుకు పయనించవలసి ఉంది. 2018లో వసుంధరా రాజె పట్లగల వ్యతిరేకత ఈ ఎన్నికల్లో తగ్గింది గనుక రాజ్‌పుత్‌లు, గుజ్జర్ల సమస్యలు కూడా ఉపశమించి బిజెపి ప్రభుత్వం మందుకు వెళ్లగలదనే భావించాలి. ●

# దౌత్యబంధంపై ‘ఖలిస్తానీ’ క్రీనీడలు!

అమెరికా

**గన్ని మోహన్**

ఖలిస్తానీ ఉద్యమకారుల హత్యా సంఘటనలు ఇప్పుడు విదేశాల్లో మారుమోగుతున్నాయి. ఇటీవలే కెనడాలో హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యోదంతం తీవ్రప్రకంపనలు సృష్టించింది. ఆ తర్వాత రేడియోజాకీగా ఉంటూ ఖలిస్తానీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న సిక్‌ఫర్ జస్టిస్ విభాగంలో సలహాదారుగా ఉన్న గురుపర్వంత్‌సింగ్ పన్నుపై హత్యాయత్నం మరో సంచలనం కలిగించింది. న్యూయార్క్ కేంద్రంగా ఉన్న సిక్‌ఫర్‌జస్టిస్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్న పన్ను భారత్‌కు వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అభియోగాలున్నాయి.హర్‌పదీప్‌సింగ్ నిజ్జర్, మల్కిత్ సింగ్ ఫౌజీ ఇతర విదేశీ పంజాబ్ కేంద్రంగా ఉన్న ఖలిస్థానీ ఉగ్రవాదులతో లింకులున్నాయన్న అభియోగాలున్నాయి. ఖలిస్తాన్ స్వతంత్ర రాజ్యస్థాపనకు కలిసిరావాలని పంజాబ్‌కేంద్రంగా ఉన్న గ్యాంగ్‌స్టర్లకు సైతం పిలుపునిచ్చి మరింత వివాదాస్పదం అయ్యాడు. స్పెయిన్‌లోనికాటలోనియా రాష్ట్రం తరహాలో ప్రత్యేక ఖలిస్తానీ దేశం కావాలని డిమాండ్లు విస్తృత ప్రచారంచేసాడు.అంతేకాకుండా ఇతర పాశ్చాత్యదేశాల్లో పన్ను ఖలిస్తానీ వాదాన్ని విస్తృత ప్రచారంచేసాడు. అందువల్లనే భారతప్రభుత్వం పన్నున్‌ను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించింది. విదేశాల్లో రిఫరెండంకూడా నిర్వహించి ఖలిస్థానీ వాదానికి కీలకనేతగా మారడంతో భారత్‌కు సైతం తలనొప్పిగా ఉంది. వాస్తవానికి ఈ ఖలిస్తానీ వాదులు ఎక్కువగా కెనడానుంచే తమ కార్యకలాపాలను సాగిస్తున్నారన్నది భారతప్రభుత్వ వాదన. అంతేకాకుండా నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడావు చేసిన వ్యాఖ్యలుకూడా మరింత సమస్యాత్మకంగా మారాయి.నిజ్జర్ హత్యలో భారతదర్యాప్తు ఏజెన్సీల హస్తం ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసారు. భారత్ తీవ్రంగా వ్యతిరేకించినా ట్రుడావు మాత్రం అదే బాటలో నడిచారు. ఇపుడు అమెరికాలో గురుపర్వంత్‌సింగ్ పన్నున్ హత్యాయత్నంపైనా ఇదే దుమారం రేగింది.ఇప్పుడు అమెరికా చట్టసభల్లో సైతం ఇదే అంశం కీలకంగా నడుస్తోంది. భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు పన్నున్ హత్యకు ఒక భారతీయుడి హస్తం ఉందన్న అభియోగాలతో గుప్త అనే వ్యక్తిని ప్రాగ్వే ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. అమెరికా విజ్ఞప్తిపై చెక్ ప్రభుత్వం అదుపులోకి తీసుకోగా అమెరికా ప్రభుత్వం అతడిని తమకు అప్పగించాలన్న విజ్ఞప్తిచేసింది. అంతేకాకుండారేడియో జాకీగా ఉన్న హర్నెక్‌సింగ్‌పైనా ఖలిస్తానీ వేర్పాటువాదులు హత్యకు కుట్రలుచేసారు. అయితే పన్నున్‌పై హత్యాయత్నాన్ని మాత్రం అమెరికా తీవ్రంగా పరిగణించింది. ఈ సంఘటన భారత్ అమెరికా సంబంధాలపై ప్రభావంచూపించే ప్రమాదం లేకపోలేదని కూడా అక్కడి భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. దీనికితోడు అమెరికా ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్రిస్‌రే ఈనెలలోనే భారత్‌లో పర్యటించి భారత సిబిఐ, ఎన్ఐఎ అధికారులతో కూడా చర్చలుజరిపి వెళ్లారు.



పన్నున్

ఈ హత్యాయత్నంకేసులో భారత ప్రభుత్వం లేదా భారత దర్యాప్తుసంస్థల హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలను కెనడాతరహాలోనే అమెరికా దర్యాప్తుసంస్థలు కూడా భావించాయి. అందువల్లనే ఈ కేసును అత్యంత తీవ్రంగాపరిగణించి ఇరుదేశాలమధ్య ఉన్న పరస్పరఒప్పందాలను మరోసారి సమీక్షించుకుంటున్నాయి.ఇటీవలికాలంలో ఖలిస్తానీ వేర్పాటు వాదుల హత్యలు లేదా వారిపై హత్యకు కుట్రలు వంటివి విదేశాలనుంచే ఎక్కువ వినిపిస్తున్నాయి. కెనడా, అమెరికాల్లోనే గణనీయంగా ఉన్న సిక్కుజనాభాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు కూడా ఎక్కువమంది ఉన్నారన్నది భారత్ అనుమానాలు. అందువల్లనే కెనడాలోని ఖలిస్థానీ వాదాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాలో ఉంటున్న పన్నున్‌పై జరిగినహత్యాయత్నం మరోసారి భారత్‌కు దౌత్యపరంగా సమస్యలు తెచ్చిపెడుతోంది. ఈకేసులో ఇప్పుడు నిఖిల్‌గుప్తా అనే ప్రవాసభారతీయుడు భారతప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నున్ హత్యకు కుట్రలుచేసాడని అమెరికా ప్రాసిక్యూటర్లు అభియోగాలునమోదుచేసారు. ఇందుకు సంబంధించి భారత సుప్రీంకోర్టులో గుప్తా పిటిషన్‌కూడా దాఖలుచేస్తూ తనప్రాథమిక హక్కులను హరిస్తున్నారని, తనకు తన కుటుంబానికి ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని కోర్టుకునివేదించారు. పిటిషన్ విచారించిన సుప్రీం ఒకదశలో గుప్తానుచెక్‌కోర్టుకు వెళ్లాలనికూడా సూచిస్తూ కేసును వచ్చేనెల 4వ తేదీకి వాయిదా వేసింది. తనను అమెరికా ఏజెంట్లు ప్రాగ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లగానే ఒక నల్ల ఎస్‌యువిలో తీసుకునివెళ్లారని,మూడు గంటలపాటు తననుఇంటరాగేషన్ చేసారని,విదేశీ నగరం చుట్టూ చక్కర్లు కొడుతూవ్యాన్‌లోనే తనను విచారించారని, వేధించారని, ఒత్తిళ్లకు గురిచేసారని, అంతేకాకుండా తనచేత బలవంతంగా గొడ్డు,పందిమాంసాలను తినాలను బలవంతంచేసారని,ఇన్నిరోజులు తాను జైలులో నరకం చూస్తున్నానని వాపోయాడు. ఆయన అభియోగాలు ఎలాఉన్నా విదేశీ హబ్‌లనుంచే భారత్‌పట్ల వేర్పాటువాదం ప్రబలిపోతున్నదన దానికి ఇటీవలికాలంలో చోటుచేసుకుంటున్న సంఘటనలే ఉదాహరణ అనిచెప్పాలి. భారత సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా కట్టడిచేసే రాజ్యాంగపరమైన హక్కు భారత్‌కు ఉంటుంది. దౌత్యపరంగాను, ఇరుదేశాలమధ్య జరిగిన పరస్పర ఒప్పందాల కారణంగానో ఇలాంటి వాటిని కట్టడిచేసుకునే అవకాశం ఉంది. అంతేకానీ కెనడా, అమెరికా దేశాలు ఆరోపిస్తున్నట్లుగా భారత దర్యాప్తు సంస్థల ఏజెంట్లు ఆదేశాలకు వెళ్లి ఈ వేర్పాటు వాదులను అంతమొందించే కుట్రలు చేస్తున్నారని ఆదేశ అత్యున్నతస్థాయిలో ఉన్న వ్యక్తులు, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల ఆరోపణలు చేయడం ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు పెరుగుతున్న ప్రతిష్టపై బురద చల్లడమేనని నిష్కర్షగా చెప్పవచ్చు. ●

# అధికారం ఇచ్చేది, అధఃపాతాళానికి తొక్కేది ఓటరే!

**మేకిరి దామోదర్**

తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన శాసనభ ఎన్నికల్లో ప్రజాతీర్పు పాలక బిఆర్.ఎస్‌ను ప్రతిపక్షానికే పరిమితం చేసింది.అధికార పీఠాన్నికాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టడం జరిగింది. ఈ ప్రజాతీర్పు పరిణామాలను విశ్లేషిద్దాం.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక భూమిక పోషించి రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్‌కు రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలు అధికారం కట్టబెట్టారు. అలా పార్టీ రాష్ట్రసమితి పేరుతో ఉద్యమపార్టీగా ఆవిర్భవించిన రాష్ట్రసాధనలో ప్రముఖపాత్ర పోషించింది.ఆ తర్వాత ఉద్యమ పార్టీని, రాజకీయ పార్టీగా మార్చడం జరిగింది. పాలన చేపట్టిన తొలినాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని రాష్ట్రస్థాయిలో పురమాయించి ఒకరోజు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. ఆ సర్వేలో తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాల వారీగా జనాభా వారీగా ఆర్థిక, సామాజిక స్థితిగతులు తదితర వివరాలను సేకరించింది.ఆ తర్వాత అనేకరకాల సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమం సమంగా కొనసాగిస్తూ ముందుకు సాగింది. ఆ తర్వాత వివిధ రాజకీయ పార్టీల నాయకులను అభివృద్ధి పేరుతో తమ పార్టీలో చేర్చుకోవడం జరిగింది. అలా ప్రధాన పార్టీ నాయకులను చేర్చుకొని రాజకీయ శూన్యతకు, ప్రత్యర్థి పార్టీలను బలహీనపరచడానికి పూనుకున్నాడు. రాష్ట్రంలోని అన్నిపార్టీలు అనైతిక విధానాలకు బలైనవే! ఆ తర్వాత అక్కడక్కడ అప్రజాస్వామిక చర్యలను విభేదించే, ప్రశ్నించే పత్రికలకు,ప్రజాసంఘాలకు నిర్బంధం విధించి ప్రశ్నించే స్వేచ్ఛకు విఘాతం కలిగించారు. పాలకవర్గం చర్యలను భరించలేని నాయకులు, కళాలు, గళాలు ఒక్కొక్కరుగా వెనక్కి తగ్గడం జరిగింది. రాష్ట్రంలో ధర్నాలు, నిరసనలు కనిపించకుండా, వినిపించరాదనే భావంతో ఇందిరాపార్క్ వద్ద చౌక్‌ను ఎత్తివేశారు. అలా కార్పొరేట్ ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాను నియంత్రిస్తూ అధికార దర్పంతో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడికి అక్కడ కానరాకుండా నయానో, భయానో మేనేజ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమానికి పురికొల్పిన అంశాలను పరిశీలిద్దాం.నీరు,నిధులు, నియామకాలు ఈ మూడింటిలో తాగునీరు, సాగునీరు విషయంలో పురోగతి సాధించినప్పటికీ, ఎక్కువ నిధులు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చుచేయడం జరిగింది. తీరా ఎన్నికల ముందు ఈప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నిధులు అన్యాక్రాంతమైనట్లు ప్రజలు భావిస్తుండంతోనే ఈ వ్యతిరేకతకు దారితీసినట్లు విశ్లేషకుల అభిప్రాయం. నిధులు అనేక సంక్షేమ పథకాల పేరుతో ఓటు బ్యాంకుగా మార్చుకున్నారన్న అపవాదు నేడు నిజమని ప్రజలు భావించడం కనిపిస్తుంది. రైతుబంధు,బీసి బంధు, దళితబంధు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూములు, మన ఊరు మనబడి ఇలా అనేక పథకాలు ఆరంభించి నిధుల కొరతతో కొద్ది మందికి అందివ్వడం అది కూడా వారి పార్టీ క్యాడర్‌కు ఇవ్వడంతో ప్రజల్లో వ్యతిరేకత పైకి కనిపించకుండా ఒక్కసారిగా ఓటు ద్వారా వ్యక్తమైంది. నాయకులు నియోజక వర్గంలో భూదందా చేయడం ధరణితో రైతుబంధు పొందుటకు ఒకరి భూమిని ఇంకొకరికి మార్చడంవల్ల లబ్ధిని పొందడం జరిగింది. రైతుబంధుకు నిర్దిష్టత లేకపోవడంతో ఈ పథకం ద్వారా పేదలకన్నా ధనవంతులే ఎక్కువ లబ్ధి పొందడం లాంటి వాస్తవాలను ప్రజలు ఆలస్యంగా గుర్తించారు. దీంతో ప్రభుత్వ వ్యతిరేకత ప్రజల్లో పెరిగిపోయింది. మద్యం విధానం మీద ఉన్న శ్రద్ధ విద్య, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగం, తదితర రంగాలపై లేకపోవడం గ్రహించారు. పరిశ్రమల పేరుతో ఎన్నోప్రభుత్వ భూములను ఉచితంగా ఇవ్వడం,ఆర్థికలోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వ భూములు అమ్మడం లాంటి చర్యలు ప్రజలను పునరాలోచించేలా చేశాయి. ప్రచారానికి అక్కడికక్కడ కొన్ని వైద్య,విద్యా కళాశాలలను చూపి ప్రచారం పొందినప్పటికీ,రాష్ట్రంలో చాలా చోట్ల విద్యా,వైద్య మౌలిక వసతులు లేక సిబ్బంది కొరత కనీసం పారిశుద్ధ్య కార్మికులు లేక దుర్భరస్థితిలో కొనసాగుతుందని తన మనుమడే స్పందించిన తీరుతో అర్థమవుతుంది. నియామకాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే లక్షలాది ఉద్యోగాలు మన నిరుద్యోగులకు దక్కుతాయనే ఆశలు కల్పించడంతో ఉద్యమ కాలంలో నిరుద్యోగ యువత ఆకర్షితులై కాలేజీలను,యూనివర్సిటీలను వదిలి తెలంగాణ ఉద్యమంలో ప్రాణాన్ని పణంగా పెట్టి పాల్గొని ఉద్యమానికి స్ఫూర్తి నింపారు. ఆ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతిహామీని అమలు చేయకపోవడం చూసిన నిరుద్యోగుల్లో వ్యతిరేకత రోజురోజుకూ పెరిగిపోయింది. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రాకపోవడం, వచ్చినవి పరీక్షలు వాయిదా వేయడం లాంటి లేదా రద్దు చేయడం జరిగింది. ఇలా నిరుద్యోగ యువత విలువైన జీవితాలతో చెలగాట మాడడం ఆత్మగౌరవ పాలనలో జరిగింది. టీఎస్పీఎస్సీ పరీక్షలలో అవకతవకలు జరగడం చూసిన నిరుద్యోగుల్లో ప్రభుత్వ వ్యతిరేకత అకాశాన్నింటింది. తెలంగాణ రాష్ట్రం వస్తే మన నిధులు మనకే, మన నియామకాలు మనవే అన్న ఆశలు ఆవిరైపోవడంతో అమరుల త్యాగాలు రాజకీయ నాయకుల లబ్ధి కోసమో, ముఖ్యమంత్రి పదవుల కోసమే! అని ఆలోచనలో పడ్డారు యువత. రాజకీయ ఖాళీలను భర్తీ చేసినంత టైం బాండ్‌తో నిరుద్యోగుల నియామకాలు చేయకపోవడం చూసినారు.నిరుద్యోగుల ఆత్మహత్యలతో కూడా ఆత్మగౌరవపాలకుల్లో కదలికలేకపోవడంతో వ్యతిరేకత అంతకంతకు పెరిగిపోయింది. ఉద్యోగులు ఉద్యమ కాలంలో ఉద్యమ పార్టీ బలపడడానికి చేతనైన సహాయం చేశారు.సహాయ నిరాకరణ,సకల జనుల సమ్మె లాంటి అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారు. మా ప్రభుత్వం వస్తే దేశంలోనే ఎక్కువగా వేతనాలు పెంచుతామని నమ్మబలికినారు. అధికారంలోకిరాగానే ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను హరిస్తూ క్రమేపీ వారి సమస్యలు గుట్టలుగా పెరిగినాయి తప్ప ఏ ఒక్కటి ఈ ప్రభుత్వం పరిష్కరించిన పాపాన పోలేదు. పైగా ఫ్రెండ్లీ గర్నమెంట్ పేరుతో కొద్దిమంది సంఘ నాయకులను చేరదీసుకొని వారికి పదవుల ఆశలు కలిపించి ఉద్యోగులను మోసంచేశారు. కనీసం కరవు భత్యంకూడా ఇవ్వలేని స్థితి. అధికార వికేంద్రీకరణ పేరుతో జిల్లాలు, మండలాలు పెంచి నియామకాలు లేకపోవడంతో ఒత్తిడిలో ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తుంది వాస్తవం కాదా! అంతేకుకుండా గత ప్రభుత్వాల కాలంలో మొదటి తారీఖు వేతనాలు, ప్రతి ఆరు నెలలకోసారి డీఏ, ఐదేళ్లకోసారి పీఆర్సీ ఇచ్చే సంస్కృతికి విఘాతం కలిగించారు. ఆర్థికంగా ఉద్యోగులు నష్టపరచడం జరిగింది. ఒకటో తారీఖు కాదు కదా 15వతారీఖు కూడా వేతనాలు పడని దుర్భర స్థితికి నెట్టివేయబడింది మన ఆర్థికవ్యవస్థ. ప్రభుత్వ ఉద్యోగుల బ్యాంకు రుణాలు కట్టలేక వారి పరపతి దెబ్బతిని కుటుంబంలో సమాజంలో కక్కలేకమింగలేక జీవితాలను గడుపుతున్నారు. అలా వారిబాధను చెప్పడానికి ప్రగతి భవన్‌లో అవకాశం కల్పించకుండా తన ఏకాసామ్య పద్ధతిలో ప్రజా సమస్యలను కూడా పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రయాణికులు, కార్మికులను ఎన్నో అవస్థలపాలు చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ఎగతాళి చేసినారు. వారి అవసరం కోసం ప్రభుత్వంలో కలిపారు.అందుకు కూడా వాటి ఆస్తులపై కన్ను పడిందని ప్రతిపక్షాల వాదన కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తూనే ఉద్యమ పార్టీ టిఆర్ఎస్‌ను ఆ తర్వాత జాతీయ స్థాయిలో బీఆర్ఎస్‌గా మర్చడం జాతీయ రాజకీయాలంటూ రాష్ట్ర పాలన గాలికి వదిలేసి దేశం చుట్టిరావడంచూశాం. గతంలో కొండగట్టు ప్రమాదంలో మరణించిన వారికి కనీసం మాన వీయ కోణంలో అయినా పరామర్శించకపోవడం, రాష్ట్ర ప్రజలను కలవకపోవడం,రైతు రుణమాఫీ చేయకపోవడంతో రైతు ఆత్మహత్యలు జరిగినా చలించలేదు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడం, టిఆర్ఎస్‌పార్టీ విస్తరణకు ప్రభుత్వ నిధులు ఖర్చుచేయడం ఇదంతా ప్రజలు గమనించడం జరిగింది.ప్రధాని అధికారిక పర్యటకు రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రోటోకాల్ మేరకు వారికి స్వాగతం పలకకపోవడం,దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న ఉద్యమకాలం నాటి మాట నిలుపుకోకపోవడం, లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్టు చేస్తారనే రాజకీయ పరిణామాలకు తలొగ్గిమళ్లీ ప్రధానిని ప్రాధేయపడడం, ఇలాం ఒక్కమాట మీద నిలబకుండా దంద్వ విధానాలు పాటించడాన్ని ప్రజలు లేటుగా గుర్తించడం జరిగింది. ఉద్యమ పార్టీలో కుటుంబ పౌరసత్వంపెరిగిపోయింది. వ్యక్తి ఆరాధన పెరిగిపోయింది. ఎంతటి వ్యక్తినైనా విమర్శించడం. అవసరంకోసం వెంటనే ప్రాధేయపడడం గమనార్హం. ప్రధానంగా ఉద్యమ కాలంలో పనిచేసిన నాయకులకు పొగబెట్టి బయటకు వెళ్లగొట్టడం,ఉద్యమాన్ని అణచివేసిన నాయకులను మంత్రులుగా చేయడం, ఇలా అనేక తప్పుల మీద తప్పులు చేస్తూ అధికారం ఎల్లకాలం ఉండదనే వాస్తవాన్ని విస్మరించి వారి ఒక్కరి సొంతం అన్నట్లుగా వ్యవహరించారు. వారి చుట్టూ ఒక భజన సంఘం (కోటరి)ఆహా ఓహో అంటూ వ్యతిరేకత కనిపించకుండా చేశారు.ప్రజలు అన్ని పార్టీల సభలకు అధిక సంఖ్యలో హాజరైనట్టే. రాష్ట్రాన్ని తెచ్చిన మన్నపార్టీకి ఓటుతో పదేళ్ల అధికారం ఇచ్చాం. ఇక చాలు మీ వ్యవహారం బాగాలేదు. మార్పుకోసం ఇచ్చామంటున్న పార్టీ నాయకులకు ఒక్క అవకాశం ఇవ్వండని అభ్యర్థించిన కాంగ్రెస్‌కు మరోఅవకాశం ఇచ్చారు.అధికారం ఇచ్చేది. అహంకారం తలకెక్కితే అధఃపాతాళానికి నొక్కేది ప్రజలే. ●

# అధ్యక్ష ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్



**మాస్కో, డిసెంబరు 16:** రెండుదశాబ్దాలుగా రష్యాపై ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తున్న అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఐదోసారి అధ్యక్ష ఎన్నికలకు సై అంటున్నారు. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో ఆయన పోటీచేస్తానని ప్రకటించారు. గతంలోవలే ఈసారి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈమేరకు క్రెమ్లిన్ సీనియర్ చట్టసభ్యులను ఉటంకిస్తూ రష్యా అధికార మీడియాలో కథనాలు వచ్చాయి. అటు అధికార యునైటెడ్ రష్యా పార్టీప్రతినిధులు కూడా ఇదే అంశాన్ని ప్రకటించారు. ఐదోసారి అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ పోటీచేసేందుకు పార్టీ ఆయనకు పూర్తిమద్దతుప్రకటించింది. అయినా కూడా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయాలనినిర్ణయించు కున్నట్లు పార్టీ సీనియర్ అధికారి ఆండ్రీ టర్చక్ చెప్పినట్లు రష్యా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇందుకు గలకారణం మాత్రం తెలియరాలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్‌కు మద్దతు కూడ గట్టేందుకు త్వరలోనే దేశవ్యాప్తంగా సంతకాల సేక రణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. 71 ఏళ్ల పుతిన్‌కు ఈ ఎన్నికలు నామమాత్రమే. కొత్తచట్టాలకారణంగా పుతిన్‌ను వ్యతిరేకించే విమర్శకులు, ప్రత్యర్థులు జైలుపాలు కావడం లేదా దేశం వీడి పారిపోవడం వంటివిజరిగాయి. మరోవైపుఉక్రెయిన్‌పై యుద్ధంతో ప్రజలనుంచి ఆయనకు మద్దతు లభించింది. సరైన ప్రత్యర్థిలేకపోవడం అధికారిక మీడియా మద్దతుతో వచ్చే ఎన్నికల్లో పుతిన్ ఎన్నిక లాంఛనప్రాయమే నని తెలుస్తోంది. 2024 మార్చి 17నరష్యాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాని అధ్యక్షుడు పదవి ఏదైన రెండుదశాబ్దాలుగా పుతిన్ అధికారంలోకొనసాగుతున్నారు. సోవియట్ పాల కుడు జోసెఫ్ స్టాలిన్‌కంటే ఎక్కువకాలం పదవిలో కొనసాగారు. ఆయన ప్రస్తుతం ఆరేళ్లపదవీకాలం 2024లో ముగుస్తుంది. గతంలో అధ్యక్షుడు వరుసగా రెండుసార్లు మాత్రమే పోటీచేయాలన్న నిబంధన ఉండేది. అయితేరాజ్యాంగ సవరణ ద్వారా మరో రెండుసార్లు అధ్యక్షపదవికి పోటీచేసేందుకు వీలు కల్పించే ఒక చట్టాన్ని 2020లో తీసుకు వచ్చారు. ఇందుకుప్రజలు కూడా అనుకూలంగా ఓట్లువేసారు. దీనితో 2036 వరకూ పుతిన్ ఆపదవిలో కొనసాగేందుకు వీలు కలుగుతోంది.



# చొరబాటుకు సరిహద్దుల్లో 250-300 మంది ఉగ్రవాదులు

**శ్రీనగర్,డిసెంబరు16:** జమ్ముకశ్మీర్ సరిహద్దులో 300 వందల మంది ఉగ్రవాదులు నక్కి ఉన్నారని, వారంతా భారత్‌లోకి చొరబడేందుకు వేచి చూస్తున్నారని బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడించారు. ఈ మేరకు నిఘా వర్గాలనుంచి సమాచారం వచ్చినట్లు తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో అంతర్జాతీయ సరిహద్దు దాటుకుని దేశంలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు చేసే ప్రయత్నాలను భారతసైన్యం ఎప్పటి కప్పుడు తిప్పి కొడుతూనే ఉంది. అయినప్పటికీ దాదాపు 300 మంది ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేం దుకు సరిహద్దు వెంబడి వేచిచూస్తున్నారని సరి హద్దు దళ భద్రతా దళం ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ముష్కరులను అడ్డుకునేందుకు భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు. 'భారత్‌లోకి అక్రమంగా చొరబడేందుకు 250-300 మంది ఉగ్రవాదుల చొరబడగాని ప్రయత్నిస్తున్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అయితే, బిఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉందని దాన్ని భగ్నం చేస్తామని వెల్లడించారు. గత కొన్నేళ్లుగా కశ్మీరీ ప్రజలు, భద్రతా దళాల మధ్య అనుబంధం పెరిందని ఐజీ తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల వేగంగా పూర్తిచేయగలుగు తామని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల కొన్నేళ్లలో ఉగ్రవాదుల చొరబాటు ఘటనలు తగ్గుముఖం పట్టి నప్పటికీ అడపాదడపా పర్వత ప్రాంతాలు, అడవుల గుండా ముష్కరులు సరిహద్దును దాటేందుకు యత్నిస్తునే ఉన్నారు. వారికి బీఎస్ఎఫ్ దళాలు ఎప్పటి కప్పుడు అడ్డుకుంటూనే ఉన్నారు. మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనలు కూడా తగ్గినట్లు ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు వెల్లడించారు. పదేళ్ల క్రితంతో పోలిస్తే కశ్మీర్‌లో ఉగ్రదాడు ఘటనలు 70 శాతం, పౌర మరణాలు 72శాతం, భద్రతా దళాల మరణాలు 59శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు.

## భద్రతా వైఫల్యం కేసులో ఆరోనిందితుడు అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటుభద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి ఆరో నిందితుడు మహేష్‌కుమావత్‌ను అరెస్టుచేసిన ప్రత్యేక పోలీసులు నిందితుడిని పాటియాలా హౌస్ కోర్టుకు హాజరుపరచగా ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. ఈ ఘటనలో మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా ఢిల్లీనుంచి తప్పించుకునేందుకు సహక రించాడని మహేష్‌పై అభియోగాలున్నాయి. లలిత్‌ఝాతోపాటే మహేష్‌కూడా స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. వీరిద్దరినీ స్పెషల్‌సెల్‌కు అక్కడిపోలీసులు అప్పగించారు. ఆ తర్వాత ఇంటరాగేషన్‌చేసారు. నిందితులు రూపొందించిన భగత్‌సింగ్ ఫాన్‌క్లబ్ పేజిలో సభ్యుడుగా చేరాడు. కుమావత్‌పై సాక్ష్యాలను తారుమారుచేసి విధ్వంసంచేసేందుకు కృషిచేసాడని, నేరపూరిత కుట్రకు పాల్పడ్డాడని పోలీసులు చెప్పారు. 15 రోజులు కస్టడీ కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఏడురోజుల కస్టడీకి అనుమతించారు. అలాగే పోలీసులు పార్లమెంటులో జరిగిన సంఘటన సీన్‌ను రీక్రియేట్‌చేసేందుకు అనుమతికోరినట్లు తెలిసింది. పశ్చిమబెంగాల్‌నుంచి వచ్చిన లలిత్‌ఝా ఈ మొత్తం వ్యవహారానికి కీలక సూత్రధారి అని ఆతడే మాస్టర్‌మైండ్ అని పోలీసులు చెపుతున్నారు.

# ఆఫీసు, ఇంట్లో ఉంటా..దమ్ముంటే దాడిచేయండి

## ఉల్ఫా ఉగ్రవాదులకు అసోం డిజిపి ఛాలెంజ్



**గువాహతి, డిసెంబరు16:** ఉల్ఫా ఉగ్రవాదులు దమ్ముంటే తనను టార్గెట్‌చేయాలని, తాను కహిలి పారాలోని తన కార్యాలయంలోను, ఉలుబరిలోని తన నివాసంలోను ఉంటానని, ఎప్పుడైనా సరే తనను టార్గెట్‌చేసుకోవచ్చని అసోం డిజిపి జిపి సింగ్ సవాల్‌చేసారు. సామాన్య మానవులపై వారి ప్రతాపం దేనికని ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. ఉల్ఫా ఉగ్రవాదులు నిరంతరం తనపైనే ఆరోపణలుచేస్తారని, తనపేరునే స్మరిస్తారని, తనను ఎప్పుడైనా సరే టార్గెట్‌చేసుకోవచ్చని ఉల్ఫా ఉగ్రవాదులకు డిజిపి సవాల్ విసిరారు. గడచిన కొన్ని నెలలుగా పోలీసులు కొన్ని ముఖ్యమైన కేసులు విచారణ చేస్తున్నారని, అసోం పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్యాష్ ఫర్‌జాబ్స్ కుంభకోణం, కాల్‌సెంటర్‌కేసు వంటివి దర్యాప్తు వేగం అయ్యాయని, ఈలోపు కొన్ని మందుపాతరలు పేలాయని అందువల్ల పోలీసులు అటుగా వెళ్లాల్సి వచ్చిందన్నారు.

ఇలాంటి దుశ్చర్యల వల్ల సామాన్య మానవులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. జోర్హాట్‌లో జరిగిన పేలుడు తమదేనని ఉల్ఫా ఉగ్రవాదులు ప్రకటించిన సంగతి తెలిసిందే. జోర్హాట్‌లోని లిచుబరి ప్రాంతంలోని ఒక డస్ట్‌బిన్ సమీపంలో పేలుడు సపంభవించింది.

అయితే ఎలాంటి నష్టం లేదు. అయితే ఇందుకు సంబం ధించి పరిసర ప్రాంతాల్లో నిందితులను పట్టుకునేందుకు భారీ ఎత్తున గాలింపు జరుపు తున్నారు. అదేవిధంగా నవంబరులో కూడా టిన్ సుకియా ప్రాంతంలోని దిరక్‌లో గ్రేనేడ్ పేలింది. ఇందుకు సంబంధించి ఒక వ్యక్తిని అరెస్టుచేసారు. ఈనెల 9వ తేదీ సిఆర్‌పిఎఫ్ శిబిరం వద్ద పేలుడు సంభవించింది. అసోంలో మిగిలి ఉన్న ఉగ్రవా దులను ఏరివేసేందుకు తామంతా కట్టుబడి ఉన్నా మని రాష్ట్ర అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన వారిని ఉపేక్షించేదిలేదన్నారు.

ప్రాణత్యాగా నికి సైతం వెనుకంజవేసేది లేదని డిజిపి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రగతికోసం కృషిచేసేవారికి వెన్నంటి నడుస్తుందని డిజిపి సింగ్ స్పష్టంచేసారు. ఈకేసులో ఎన్ఐఎతో కలిసి దరానయప్తు జరుపు తున్నట్లు తెలిపారు.

ఇటీవలి రెండుచోట్ల జరిగిన పేలుళ్లపైఎ న్ఐఎ, కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో తరచూ సంప్ర దింపులు జరుపుతున్నామని, తదుపరి చర్యలుంటా యన్నారు. ఉల్ఫా వేర్పాటువాదులను ఉగ్రవాద చర్యలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.

## నిరుద్యోగం నిస్పృహాలతోనే పార్లమెంటులోకి చొరబాట్లు: రాహుల్



**న్యూఢిల్లీ,డిసెంబరు16:** లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతోన్న వేళ.. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలో దూకి అలజడి సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం వల్లే ఈ ఘటన జరిగిందని మీడియాతో వ్యాఖ్యానించారు. 'పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం నిజంగానే జరిగింది. కానీ అది ఎందుకు జరిగిందనేది ముఖ్యం అందుకు కారణం నిరుద్యోగం. మోడీ విధానాల వల్ల దేశ ప్రజలకు ఉపాధి దొరకడంలేదు. ప్రస్తుతం దేశపౌరులు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం' అని రాహుల్ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ద్రవ్యోల్బణంతోనూ ప్రజలు సతమతమవుతున్నారని వెల్లడించారు. లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతున్న వేళ .. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలోకి దూకి అలజడి సృష్టించన సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ సమయంలో సభలో రాహుల్ కూడా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి కీలక విషయాలు బయటకు వస్తున్నాయి. దేశంలో అరాచం సృష్టించేందుకు నిందితులు కుట్రలు పన్నారని తద్వారా తమ డిమాండ్లు నెరవేర్చేలా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలనుకున్నారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో కీలక నిందితుడైన లలిత్ ఝాకు కోర్టు ఏడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. అతడ్ని విచారించేందుకు వీలుగా 15రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోరగా 7రోజులకే అనుమతి లభించింది. ఈ కేసులో నిందితులు సాగర్, మనోరంజన్ నీలం, శిందేలకు కూడా కోర్టు 7రోజుల పోలీసు కస్టడి విధించింది.

## కేరళలో మళ్లీ పెరుగుతున్న మహమ్మారి కరోనా

### ఒక్క రోజులోనే 19 వరకూ కొత్తకేసులు, ఇద్దరు మృతి

**తిరువనంతపురం, డిసెంబరు 16:** కేరళలో మరోసారి మహమ్మారి ఉధృతం అవుతోంది. కనుమరుగయిందనిభావిస్తున్న తరుణంలో కరోనా వైరస్‌కేసులు రాష్ట్రంలో పెరుగుతున్నాయి. కేరళలో ఒక్కసారిగా కరోనా కేసులు తాజాగా 19వరకూ నమోదయ్యాయి. కొవిడ్‌కారణంగా ఇద్దరు మృతి చెందినట్లు అధికారికంగానే ప్రకటించారు. ప్రభుత్వ లెక్కలప్రకారం రాష్ట్రంలో నవంబరునెలలో 470 కేసులు నమోదుకాగా డిసెంబరు మొదటి పదిరోజుల్లోనే 825 కొతనతకేసులు నమోదు కావడం గమనార్హం. శ్వాస సంబంధిత లక్షణాలతో ఆసుపత్రిలో చేరిన రోగుల్లో కొవిడ్‌కేసులు గుర్తించినట్లు వైద్యులు వెల్లడించారు. ఒమిక్రాన్ జెఎన్1 సబఖ్‌వేరియంట్‌ను కేరళ గుర్తించినట్లు నివేదికలు ఉన్నప్పటికీ వైరస్‌పై నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులు స్పష్టంచేసారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభావితప్రాంతాల్లో కేరళ ప్రభుత్వం ఆంక్షలు, నివారణ చర్యలుచేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.


# నిధుల సేకరణకోసం కాంగ్రెస్ క్రౌడ్ ఫండింగ్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** దేశంలో అతిపురాతన రాజకీయ పార్టీగా పేరున్న కాంగ్రెస్ పార్టీ ఇపుడు నిధుల కొరతతో అల్లాడుతోంది. ముఖ్యంగా పదేళ్లపాటు అధికారంలో లేకపోవడం వచ్చే ఎన్నికల్లోను కచ్చితంగా అధికారంలోకి వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో నిధుల రాక బాగా తగ్గింది. దీనితో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి నిధులలేమితో ఇబ్బందులు పడుతోంది. ఈనేపథ్యంలో పార్టీ 18వ తేదీ 138వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అదే సమయంలో నిధుల సేకరణను కూడా చేపట్టనున్నట్లు పార్టీనేతలు చెపుతున్నారు. డొనేట్‌ఫర్‌దేశ్ పేరుతో ఆన్‌లైన్‌లో ఒక్రౌడ్‌ఫండింగ్ అంటే బహిరంగ నిధులసేకరణ చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం అవుతోంది. పార్టీ వార్షికోత్సవం రోజునుంచే రూ.138ల వంతున విరాళాలను సేకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. 138 గణాంకాలను మల్టిపుల్స్‌లో విరాళాలు అందించాలనికోరుతోంది. ఈమేరకు ఎఐసిసి కోశాధికారి అజయ్ మాకెన్ ఒక ప్రకటన కూడాచేసారు. 1920-21లో మహాత్మాగాంధీ జాతీయోద్యమానికి ఇలాగే నిధుల సేకరణకోసం చరిత్రాత్మకమైన తిలక్‌స్వరాజ్‌ఫండ్ కార్యక్రమం చేపట్టారు. దాని స్ఫూర్తితోనే ఇపుడు కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ నిధుల సేకరణ జాతాను చేపడుతున్నట్లు పార్టీ నేతలు చెపుతున్నారు సమాన వనరుల పంపిణీ, అవకాశాలతో సమృద్ధిగా ఉన్న భారత దేశాన్ని సృష్టించడంలో తమ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగాపెట్టుకుందని పార్టీప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. పార్టీఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ ఖాతాలో 1389, 1380, 13800 చొప్పున విరాలాలు అందించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నట్లు అజయ్‌మాకెన్ తెలిపారు. ఈ నిధుల సేకరణద్వారా మెరుగైన భారత్‌కోసం కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు.

# నడిసముద్రంలో విదేశీ నౌక హైజాక్

## రంగంలోకి భారత్ నేవీ



**వాల్లెట్టా(మాల్టా),డిసెంబరు16:** ఐరోపా ద్వీపం దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్యనౌక అరేబియా సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఈ నౌక నుంచిమేడే కాల్ రావడంతో భారత్ నౌకాదళం అప్రమత్తమైంది. దాన్ని కాపాడేందుకు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దించింది. ఈ మేరకు భారత నేవీ శనివారం అధికారిక ప్రకటనలో వెల్లడించింది. 'డిసెంబర్ 14 రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే సందేశం పంపింది. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంపై గస్తీ కాస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది అనినేవీ తెలిపింది. హైజాక్ గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు.

నౌకపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్‌నౌకకు సాయం చేసేందుకు భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియాతీరం దిశగా ప్రయా ణిస్తోంది. దీనిపైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు శనివారం తెల్లవారు జామున భారత యుద్ధనౌక విజయవంతంగా రుయెన్ నౌకను అడ్డగించినట్లునేవీ తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొంది. 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన తొలి అతిపెద్ద దాడి ఇదే, ఈ నేపథ్యంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నౌకాదళం హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పరిస్థితులు అనుమానస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది.

## జనాభా గణన తర్వాతే మహిళా రిజర్వేషన్

### నిర్మాలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబరు16:** మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2024 జనాభా లెక్కల తర్వాత మహిళ రిజర్వేషన్ బిల్లు అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో రాణి అబ్బక్క స్మారక తపాలబిళ్లను కేంద్రమంతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లులకోసం ప్రధాని మోడీ చేసిన కృసి ప్రశంసనీయమని, జాతి నిర్మాణంలో మహిళల పాత్ర గణనీయమైనదని ప్రధాని భావిస్తుంటారని మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దానికి వాస్తవ రూపం కల్పించారని అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను కల్పించను న్నారు. గత సెప్టెంబర్‌లో ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించగా సెప్టెంబర్ 29 దీనికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. పోర్చుగీసువారికి ఎదురొడ్డిన వీరవతని రాణి అబ్బక్క అని, 16శతాబ్దానికి చెందిన ధీరవనిత అని నిర్మలా సీతారామన్ ప్రశింసించారు. సామ్రాజ్యవాద శక్తులలో పోరాడిన ఎందరో వెలుగులోని రాని వీరుల చరిత్రను డాక్యు మెంటేషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. మహిళా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై మూడు పుస్తకాలను తెచ్చేందుకు 'అమర్ చిత్ర కథ'తో కేంద్ర సాంస్కృతిక సంస్థ ఒప్పందం చేసు కుందని తెలిపారు. కోస్టర్ కర్ణాటకలో రాణి అబ్బక్కపేరుతో సైనిక స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్న ఆశాభా వాన్ని నిర్మలా సీతారామన్ వ్యక్తం చేశారు.

## కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ కన్నుమూత



**కువైట్ సిటీ,డిసెంబరు16:** కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ అల్ అహ్మద్ అల్ సబా శనివారం కన్ను మూశారని రాజభవన్ వర్గాలు వెల్లడించాయి. 2020 నుంచి కేవలం మూడేళ్ల పాటు కువైట్‌ను పాలించారు. 'కువైట్ పాలకుడి మృతిపట్ల తీవ్రమైన బాధతో సంతాపం తెలియజేస్తున్నాం అని ప్రభుత్వ మీడియా సంస్థ వెల్లడించింది. ఆయన వయసు 86 సంవత్సరాలు. మునుపటి పాలకుడు షేక్ సభ అల్ అహ్మద్' అలా సబా..షేక్ నవాఫ్‌ను 2006లో యువరాజుగా ప్రకటించారు. 2020లో 91 ఏళ్ల వయసులో షేక్ సబా కన్నుమూ యడంతో.. కువైట్ పాలకుడిగా నవాబ్ బాధ్యతలు స్వీకరించారు. కరోనా సమయంలో 2020లో చముల ధరల పతనంతో సంక్షోభంలో చిక్కుకు పోయిన దేశ ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించే దిశగా పలు చర్యలు తీసుకున్నారు. కాగా, అత్యవసర ఆరోగ్య సంబంధింత సమస్యలతో ఈ నవంబర్‌లో షేక్ నవాబ్ ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య సమస్య మాత్రం వెల్లడి కాలేదు. ఈ క్రమంలోనే ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. 1937లో జన్మించిన ఆయన 2020 సెప్టెంబర్‌లో పాలన పగ్గాలు చేపట్టి మూడేళ్లు అధికారంలో ఉన్నారు. ప్రస్తుత యువరాజు, నవాప్ సవితి సోదరుడు షేక్ మిషల్ అల్ అహ్మద్ అల్ సబా వయసు 83 అయితే వారసత్వ ప్రకారం ఆయనే అధికారం చేపడతారా..?లేక యువరక్తానికి అవకాశం ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి 1000 రైళ్లు




**అయోధ్య,డిసెంబరు16:** రామ మందిర ప్రారంభాన్ని పురస్కరించుకుని అయోధ్యకు వెయ్యికిపైగా రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి ఈ రైళ్లను నడపనున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామమందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమం పూర్తయిన తర్వాత జనవరి 23 నుంచి సాధారణ ప్రజలకు శ్రీరాముడి దర్శనం కల్పించనున్నారు. దీంతో దేశ విదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటేత్తే అవకాశాలు ఉండడంతో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రారంభం నాటి నుంచి తొలి వందరోజుల పాటు అయోధ్యకు 1000కి పైగా రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మందిర ప్రారంభోత్సవానికి కొన్ని రోజుల ముందే అంటే జనవరి 19 నుంచి ఈ రైళ్లను నడపాలని రైల్వేశాఖ భావిస్తోంది.

వందరోజుల పాటు ఢిల్లీ, ముంబయి, చెన్నై,బెంగళూరు, పుణె, కోల్‌కతా, నాగ్‌పూర్, లక్నో, జమ్మూ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి అయోధ్యకు రైళ్లు నడపనున్నట్లు ఈ వర్గాలు పేర్కొన్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలుస్తోంది. దీంతోపాటు, కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి చార్టెర్డ్‌సర్వీసులు అందించనున్నట్లు సదరు వర్గాల సమాచారం. ఇక ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, భక్తుల రద్దీ దృష్ట్యా అయోధ్య స్టేషన్‌లో ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. రోజుకు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య స్టేషన్ పనులు పూర్తికానున్నాయి.

అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. 2024 జనవరి 22న గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠంచనున్నారు. వచ్చే ఏడాది జనవరి 14 మకర సంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రతిష్ఠాపన ప్రక్రియను ప్రారంభించి, 10రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ ట్రస్టు నిర్ణయించింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని మోడీతోపాటు నాలుగువేలమంది సాధువులు, 2500 మంది ప్రముఖులు హాజరు కానున్నారు.

## పట్టుబడిన సొమ్ముపై తొలిసారి పెదవి విప్పిన ధీరజ్ సాహు



**భువనేశ్వర్,డిసెంబరు16:** పది రోజులుగా తన మద్యం డిస్టిలరీ, దానికి అనుబంధ సంస్థలపై కొనసాగిన తనిఖీల్లో లెక్కల్లో చూపని 351కోట్ల నగదు కనుగొన్నట్టు ఆదాయం పన్ను అధికారులు ప్రకటించడంపై ఒడిశా కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ శనివారం నాడు తొలిసారిగా పెదవి విప్పారు. పట్టుబడిన సొమ్ము తనది కాదని, వందేళ్లకు పైగా తమ కుటుంబ సభ్యులు వ్యాపా రంలో ఉన్నారని, అదంతా మద్యం అమ్మకాల ద్వారా వచ్చిందనేనని చెప్పారు. ఈ డబ్బుతో కాంగ్రెస్ పార్టీకి కానీ, మరే పార్టీకి కాదని సంబంధం లేదని స్పష్టం చేశారు. తన కుటుంబ వ్యాపారాలను మరింత విస్తరిస్తూ, వందేళ్లకు పైగా తన కుటుంబం మద్యం వ్యాపారంలో ఉందని, పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటు చేయడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. లిక్కర్ వ్యాపారం అంతా నగదులోనే జరుగుతుందనే విషయం అందిరికి తెలిసిందేని, ఆ డబ్బాంతా తనది కాదని, తన కుటుంబానికి, ఇతర కంపెనీలకు చెందినదని వివరించారు. పట్టుబడిన సొమ్ము నల్లధనమూ, చట్టబద్ధమైన ధనమా అనేది ఐటీశాఖ చెబుతుందన్నారు.

ఈ వ్యాపారంలో తన ప్రత్యక్ష ప్రమేయం ఏదీ లేదని చెప్పారు. దీనికి సంబంధించిన ఏ ప్రశ్నకైనా తన కుటుంబ సభ్యులు సమాధానం చెబుతారని అన్నారు. సాహుకు చెందిన బౌద్ధ్ డిస్టిలరీ ప్రైవేటు లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో ఈ నెల 6న ప్రారంభమైన ఐడీ దాడులు శనివారం ముగిశాయి. ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో రూ. 351కోట్ల నగదు, మూడు కిలోల బంగారం పట్టుబడింది.




# అంగన్వాడి ఉద్యమానికి కొత్తపల్లి సంఘీభావం



ప్రభాతవార్త నరసాపురం : అంగన్వాడి సమ్మె ఐదో రోజు కూడా కొనసాగింది స్థానిక నరసాపురం పట్టణం మండలంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు మూత వేసి సమ్మెలో పాల్గొన్నారు స్థానిక అంబేద్కర్ సెంటర్లో దీక్షను కొనసాగించారు. ముందుగా శుక్రవారం చెరుకువాడలో కారు ప్రమాదంలో మరణించిన టీచర్స్ ఎమ్మెల్సీ కామ్రేడ్ సబ్జి చిత్రపటానికి పూలమాలేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ కామ్రేడ్ సబ్జీ మరణం ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. ఆయన జీవితం ప్రజా ఉద్యమాలకే అంకితం చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు చట్టసభల్లో ఉద్యోగులు కార్మికులు ప్రజలు తరఫున ఆయన వాని వినిపించారన్నారు అట్లాంటి వ్యక్తిని కోల్పోవడం ప్రజా సంఘాల ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు దీక్షను కొనసాగించారు ఈ యొక్క దీక్ష శిబిరాన్ని మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు బృందం సందర్శించి వారి యొక్క సంపూర్ణ మద్దతును అంగన్వాడికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



అంగన్వాడీ చేపడుతున్న సమ్మెలో నూటికి నూరుపాళ్ళు న్యాయమైందని వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం కచ్చితంగా పరిష్కరించాలన్నారు ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోరికలు కోరట్లేదని వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించుకోకపోవడం నీచమైన చర్యని వారి సమ్మెను విచ్చనం చేసే విధంగా అంగన్వాడి సెంట్రల్ తాళాలు పగలగొట్టడం వేయమైన చర్య అని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టిబాబులు గుర్తుల బలిచక్రవర్తి సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము అంగన్వాడీ నాయకులు జె శ్రీ లక్ష్మీ రజినీ నిర్మాలకుమరి జి రాజేశ్వరి జి విజయం లక్ష్మీ బి నాగలక్ష్మి తది తరుల పాల్గొన్నారు.

# మత్స్యశాఖ ద్వారా అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించండి : చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు అవగాహనా కలిగే విధంగా రైతు భరోసా కేంద్రాలలోను, గ్రామ సచివాలయాలలో బోర్డు ఏర్పాటు చేయడానికి మత్స్య శాఖాధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ సూచించారు. శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మత్స్యశాఖ అధికారులతో ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మత్స్య శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలోని మత్స్యకార సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించాలని సూచించారు. 2021 డిసెంబర్ తర్వాత చేపల చెరువులకు తీసుకున్నటువంటి విద్యుత్ కనెక్షన్లకు సబ్సిడీ అందేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. 73వ అధికరణం క్రింద జిల్లా పరిషత్ కు బదలాయించిన సొమ్మును నిబంధనల మేరకు వెంటనే లబ్దిదారులను గుర్తించి అందజేయడానికి జెడ్పి సీఈవో, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మత్స్యశాఖ అధికారులు సమన్వయ పరుచుకుంటూ కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి యస్ నిర్మల జ్యోతి, ఏలూరు మరియు పశ్చిమగోదావరి జిల్లాల మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, ఎఫ్ డిఓలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలు పారాధర్శ కంగా జరిపాం :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 16 ప్రభాతవార్త : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల నుండి అందిన ఫిర్యాదులపై విచారణ పారదర్శకంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి నిబంధనల మేరకు క్లెయిమ్స్ పరిష్కరించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 9వ తేదీలోపు వచ్చిన క్లెయిమ్స్, అభ్యంతరాల ఫిర్యాదులను ఈనెల 26వ తేదీలోపు విచారణ చేసి పరిష్కరించి జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫిర్యాదుల విచారణ చేసి పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరును తొలగించకుండా చూస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 01.01.2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఈ విషయమై రాజకీయ పార్టీల నాయకులు కూడా యువకులకు తెలియజేయాలన్నారు. ఈవీఎంలు ఏ విధంగా ఉపయోగించాలి, ఓటింగ్ విధానంపై అవగాహన చేపడుతున్నామన్నారు. ఫిర్యాదుల పరిష్కారం పారదర్శకంగా జరుగుతోందని, తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సహకారం అందించాలన్నారు. 18 ఏళ్ళు ని%శీ%డిన వారితో పాటు 17 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా ప్రోగ్రెసివ్ ఓటరుల్లుగా నమోదు కావచ్చునన్నారు. జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటవ తేదీ ప్రాతిపదికగా 18 ఏళ్ళు నిండగానే ఓటరుగా నమోదు అవుతారన్నారు. ఓటు హక్కు పొందడం, వినియోగించుకోవడం పై అవగహన పెంచుకోవడంతో పాటు మిగిలిన వారిలో కూడా అవగహన, చైతన్యం కల్పించాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. డమ్మీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడంపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను చేసే సమయంలో వీడియో చిత్రీకరణ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా చూడాలని కోరారు. డమ్మి యంత్రాలపై ప్రదర్శన సందర్భంలో తీసిన వీడియో క్లిప్పింగ్ ను సాధారణ ఎన్నికల ఓటింగ్ అనంతరం నిజమైనదిగా చూపుతూ ప్రదర్శించి అపోహలను సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు. చేర్పులు, మార్పుల జాబితాలను బిఎల్ఓల వద్ద పరిశీలించుకున్న మీదటే నిర్ధారణకు రావాలని సూచించారు. తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి పెద్ద మొత్తంలో స్వీప్ యాక్టివిటీ చేపట్టేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఏ ప్రాంతంలోనైనా స్వీప్ యాక్టివిటీ చేయాల్సిన అవసరం ఉందని మీరు కూడా భావించి మా దృష్టికి తీసుకువస్తే ఆ ప్రాంతంలో కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోడే యుగంధర్ వైయస్సార్సీపి, మరపట్ల శ్యాంబాబు టిడిపి, తమలంపూడి వంశీ శ్రీనివాస రెడ్డి కాంగ్రెసు, కాటూరి కరుణాకర్ బివిస్పీ , జెయన్ వి గోపాలన్ సిపియం, ఎలక్షన్ తహశీల్దారు వై దుర్గా కిషోర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు యం సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.


# షష్టి తిరునాళ్లకు అత్తిలి సర్వం సిద్ధం

- భారీగా చలవ పందిళ్ళు ఏర్పాటు
- జనవరి 3 వరకు కార్యక్రమాల సందడి
- నేటి నుండి షష్ఠి తిరునాళ్ళు .













అత్తిలి – ( ప్రభాత వార్త ): అత్తిలి లో ప్రసిద్ధి చెందిన వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి తిరునాళ్ళు నేటినుండి ప్రారంభమవుతాయి .ఆదివారం సాయంత్రం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభోగంగా నిర్వహిస్తారు. జనవరి 3 వరకు స్వామి వారి కల్యాణోత్సవాలు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. షష్ఠి తిరునాళ్ళు సందర్భంగా ఆలయం పరిసర ప్రాంతాలలో చలువ పందిళ్లు నిర్మించారు. ముఖ్య ప్రాంతాలలో భారీ విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేసారు. 18 న షష్ఠి తీర్ధం సందర్భంగా వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. భక్తులు సజావుగా స్వామివారిని దర్శించుకొనేందుకు ఉత్సవ కమిటీ వారు ప్రత్యేక బారికేట్లను ఏర్పాటు చేసారు. భక్తుల కు ఇటివంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తాడేపల్లిగూడెం డిఎస్పీ శరత్ రాజకుమార్ ఆధ్వర్యంలో తణుకు రురల్ సిఐ సీహెచ్ ఆంజనేయులు పర్యావేక్షణలో ఎస్ ఐ వి. రాంబాబు ఇతర పోలిసులతో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసారు. సాయంత్రం భారీ ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహిస్తారు. షష్ఠి రోజున ఉదయం నుండి సాయంకాలం వరకు కోలాట భజన కార్యక్రమాలు ఏర్పటుచేసారు. షష్ఠి తిరునాళ్ళు సందర్భంగా పిల్లలనుండి వివిధ వర్గాల ప్రజానీకంకోసం పలు దుకాణాలు వినోద యంత్రాలను ఏర్పాటుచేశారు. కాలువ ఆవలి వినోద కేంద్రం కోసం ప్రత్యేకంగా వంతెనను నిర్మించారు. షష్ఠి తిరునాళ్ళకు వచ్చే భక్తులకోసం ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో అన్నదాన కేంద్రాన్ని ఏర్పటుచేసారు 19 న క్లాసికల్ డాన్స్ , త్రిరత్నాలు నాటకం , 20 న కూచిపూడి జానపద నృత్యం , ఢీ షో – డాన్స్ హంగామా 21 న కోలాట భజన , సినీ మ్యూజికల్ నైట్ , 22 న కూచిపూడి జానపద డాన్స్ , రాక్ డాన్స్ ఈవెంట్ , 23 న మ్యాజిక్ షో మ్యూజిక్ నైట్ 24 న కూచిపూడి నృత్య ప్రదర్శన , శ్రీ కృష్ణ లీలలు నాటకం , 25 న డాన్స్ బేబీ డాన్స్ , పాతాళ భైరవి నాటకం , 26 న కూచిపూడి నాట్య ప్రదర్శన , మాయాబజార్ నాటకం , 27 న ఉత్తరాభిమన్యుల కళ్యాణం బుర్రకథ మ్యూజికల్ నైట్ , 28 న శ్రీ వల్లి కల్యాణం హరికథ , సినీ సంగీత విభావరి 29 న ఘంటసాల ఘంటసాల విభావరి , దేవ నర్తకి నాటకం , 30 న మ్యాజిక్ షో టాకింగ్ డాల్ సినీ మ్యూజికల్ నైట్ , 31 న క్లాసికల్ డాన్స్ , వెరైటీ బుర్రకథ , జనవరి 1 న డాన్స్ బేబీ డాన్స్ , సినీ సంగీత విభావరి 2 న డాన్స్ బేబీ డాన్స్ , సూపర్ కామెడీ మెగా షో 3 న చర్మ చిత్ర కళా ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

# ప్రతిష్టాత్మకమైన డిజిపి డిస్క్ అవార్డు దక్కించుకున్న ఎస్పీ మేరీ ప్రశాంతి



ప్రభాతవార్త–ఏలూరు : శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నేరాలు అదుపుకు తీసుకున్న చర్యలకు గాను ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిస్క్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎస్పీ ప్రశాంతికి డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఏలూరు జిల్లాలో 2022 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, దిశ కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర విభాగాలలో ఎస్పీ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేస్తున్నట్లు డిజిపి కార్యాలయం ప్రకటించింది. అలాగే కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సమర్థవంతంగా నిర్వహించి కీలక కేసులలో స్పీడ్ ట్రైల్ నిర్వహణకు సహకరించి నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షలు పడేలా కృషి చేశారు. సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంపుదల చేసిందని చెప్పారు. ఏలూరు జిల్లాలో నేరాలు అదుపు చేయడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడతామని ఎస్పీ చెప్పారు. తనపై నమ్మకంతో ఈ అవార్డు ప్రధానం చేసిన డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డితో పాటు ఇతర ఉన్నత అధికారులకు ఎస్పీ ప్రశాంతి కృతజ్ఞతలు తెలిపారు.

# తుఫాన్ వల్ల దెబ్బతిన్న స్తంభాలు మార్చండి



అత్తిలి – డిసెంబర్ 16( ప్రభాత వార్త ) తుఫాన్ వల్ల దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు మార్చాలని ఎంపిటిసిలు కోరారు. అత్తిలి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మక్కా సూర్యారావు అధ్యక్షతన జరిగింది లక్ష్మీనారాయణ పురంలో విద్యుత్ స్తంభాలు మార్చాలని ఎంపిటిసి ఆడారి శ్రీనివాసరావు కోరారు. అత్తిలి జొన్నలవీధిలో స్తంభాన్ని మార్చాలని ఎంపిటిసి బుద్దాల రాంబాబు కోరారు. విద్యుత్ బిల్లులతో లోపాలను సరిచేయాలని ఎంపిపి మక్కా సూర్యారావు కోరారు. వరిగేడు లో ట్రాన్స్ఫార్మర్ మార్చాలని జెడ్పిటిసి అద్దాల జానకి కోరారు. గృహనిర్మాణం లో ఉపాధి హామీ నిధులు సకాలంలో జమ కావటం లేదని గుమ్మంపాడు సర్పంచ్ ధన సత్యనారాయణరాజు , ఆడారి శ్రీనివాసరావు తెలిపారు. పాలురులో గోనె సంచుల కొరతవుందని ఎంపిటిసి శరకడం రామలింగ విష్ణుమూర్తి తెలిపారు. రైతులకు విత్తనాలు సరఫరా చేయాలని ఎల్. ఎన్ పురం ఎంపిటిసి శ్రీనివాసరావు కోరారు. నారుమడి దెబ్బతిన్న వారికే 80 శాతం సబ్సిడీ పై విత్తనాలు ఇస్తారని ఏ ఓ రాజేష్ తెలిపారు. తెల్ల కార్డు దారులకు కందిపప్పు సరఫరా చెయ్యాలని ఎంపిటిసిలు కోరారు. కందిపప్పు ఈ నెలలో ఆదివారం వరకు అందచేస్తారని మిగిలిన వారికీ వచ్చే నెలలో అందచేస్తామని తాసిల్దార్ రామాంజనేయులు తెలిపారు. 18 న పంట నష్టపోయిన రైతుల వివరాలను గ్రామ పంచాయతీల వద్ద ప్రదర్శిస్తామని తుది జాబితా 26 లోపు జిల్లా అధికారులకు పంపుతామని వ్యవసాయాధికారి రాజేష్ తెలిపారు. భవిత కేంద్రానికి ప్రత్యేక గదిని కేటాయించాలని మండల విద్యాధికారి రమేష్ అన్నారు. అత్తిలి జూనియర్ కళాశాల భవనాలు నిర్మించాలని ఎంపిటిసి బుద్దాల రాంబాబు కోరారు. ప్రభుత్వ వసతి గృహాలలో పేద విద్యార్థులను చేర్పించాలని వసతిగృహ సంక్షేమాధికారి చదరం తులసీరావు కోరారు. ఎఎంసి చైర్మన్ భరణి ప్రసాద్ , ఎంపిడిఓ ఎండి అమీలు జమా , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , మండల ఉపాధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు , దారం శిరీష తదితరులు పాల్గొన్నారు. తొలుత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీచర్ ఎమ్మెల్సీ షేక్ షా బ్జి మృతికి సంతాపం తెలిపారు. షా బ్జి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

# నీళ్లకు బదులుగా డబ్బులు తోడుకుంటున్న రాజకీయ పార్టీలు

## - బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పోలవరం ప్రాజెక్ట్ నుండి నీళ్లు తోడుకోవలసి ఉండగా ప్రతి రాజకీయ పార్టీ డబ్బులు తోడుకుంటున్నాయని, త్వరలో పోలవరం ప్రాజెక్టును సందర్శించి అన్ని వివరాలు వివరిస్తానని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నందుకు జంగారెడ్డిగూడెం విచ్చేసిన ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్ర సహకారం పూర్తిగా ఉంది అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలపై అన్ని కోణాల్లో జిల్లాల పర్యటనలు చేసి అన్ని చోట్ల కార్యకర్తలతో మాట్లాడి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామని, ఏలూరు మెడికల్ కాలేజి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 525 కోట్లు కేటాయించిందని, భారత మాల ప్రాజెక్టు కింద గుండుగొల నుండి కొవ్వూరు హైవే నిర్మాణానికి 2092 కోట్ల కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీల పరిస్థితి అందరికీ తెలుసు అని వర్షానికి పునాదులతో సహా కూలిపోతున్నాయి ఆమె విమర్శించారు. జగనన్న కాలనీలో ఇప్పటి వరకు ఎన్ని ఇల్లు నిర్మించారు అనే దానిపై శ్వేతపత్రం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జనసేన పార్టీతో బిజెపి పొత్తు కొనసాగుతోందని, జనసేన అధినేత కూడా బిజెపితో పొత్తులో ఉన్నామని చెప్పడం జరిగిందని ఆమె అన్నారు అమరావతి నిర్మాణానికి టిడిపి హాయంలో 1500 కోట్లు ఇచ్చామని, అమరావతి ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు కేటాయిస్తే ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ చేయలేదని అన్నారు. ఆడుదాం ఆంధ్రా ఏమో గానీ ఆంధ్రా తో మాత్రం వైసీపీ ప్రభుత్వం ప్రజలతో ఆడుకుంటోంది అని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదు అని అవినీతిమయం విషపూరితమాయం గా రాష్ట్రం తయారయ్యింది అన్నారు. అవినీతిని ప్రశ్నించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టీ భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని, ఎస్సీ ఎస్టీ బీసీ లకు సంబంధించిన అనేక పథకాలు ఎత్తివేశారు అని విమర్శించారు. మిగ్ జాం తుఫాన్ కి మొట్టమొదటి గా స్పందించి బిజెపి పోగాకు, వరి పంట నష్టాన్ని నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. నకిలీ ఓట్లపై ఢిల్లీ లో ఎలక్షన్ కమిషనర్ ను కలిసి పిర్యాదు చేసామని, రాష్ట్రంలో నకిలీ ఓట్లు భారీ స్థాయిలో నమోదు చేశారని ఆమె విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు రాష్ట్ర బిజెపి సిద్ధంగా ఉందన్నారు. విలేకరుల సమావేశం లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సాగికాశీ విశ్వనాథ్ రాజు, జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, జిల్లా ఇంచార్జ్ ఎపి ఆర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నిర్మలా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ పాయింట్ లో ఇసుక అక్రమ రవాణా.




వేలేరుపాడు, డిసెంబర్16 ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం లచ్చిగూడెం గ్రామ సమీపంలో అప్పట్లో వున్న జేపీ సంస్థ స్టాక్ చేసుకున్న ఇసుకను కొందరు దాళారులు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఒక ట్రిప్పు ఇసుక ధర 3 వేల నుండి 4 వేల పైచిలుకు పలుకుతుంది. దీని వెనుక కొంతమంది స్థానిక ప్రజా ప్రతినిధుల హస్తాలు ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.మిరప కల్లాలు చేసుకుంటున్న రైతులకి ఇసుకను తొలనివ్వకుండా మేము మాత్రమే తోలుతాం, మీరు తోలుకోవటానికి ఇక్కడ హక్కు లేదంటూ రైతులపై దౌర్జన్యంచేస్తున్నారు.ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని ప్రతిరోజు రాత్రింబవళ్లు ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు ట్రాక్టర్లతో స్టాక్ పాయింట్ వద్ద నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తూ కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. మిర్చి కోతల సమయం కావడంతో మిర్చి కల్లాల్లోకి ఇసుక అవసరం ఉండడంతో ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : అధికారిణి సావిత్రి

పోడూరు, డిసెంబర్ 16,ప్రభాత వార్త : త్వరతగతిన పూర్తి చేయాలని జగనన్న లేఅవుట్లలో గృహనిర్మాణాల పురోగతిపై దృష్టి సారించాలని హౌసింగ్ పీడీ ఆర్సీ ఆనందకుమార్, మండల ప్రత్యేక అధికారిణి దాసరి సావిత్రి సూచించారు. పోడూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం.సుహాసిని అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు నిర్వహించిన సమావేశంలో శనివారం వారు మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పర్యటించి గృహాలు ప్రారంభించిన లబ్దిదారులు మిగిలిన పూర్తి చేసేలా అవగాహన కల్పించాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ నుంచి వచ్చే సామగ్రి, బిల్లుల్లో ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జనవరి కల్లా నిర్మాణాలు పూర్తి చేసేలా స్థానిక సర్పంచులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బలరామ్, హౌసింగ్ ఏఈ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫుట్బాల్ పోటీలకు హీల్ బాలిక ఎంపిక



ఆగిరిపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త : అండర్ 14 జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలకు పాఠశాలకు చెందిన ఆరో తరగతి బాలిక వేగిరెడ్డి హిమ వర్షిని ఎంపికైనట్లుహీల్ ప్రిన్సిపాల్ బి సాయిబాబు తెలిపారు. వచ్చేనెల ఐదు నుండి 15వ తేదీ వరకు జార?ండ్ రాష్ట్రంలో జరిగే జాతి స్థాయి ఫుట్బాల్ పోటీలలో బాలిక పాల్గొంటుందని తెలిపారు. డిసెంబర్ మొదటి భాగంలో అనంతపురం జిల్లా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆవరణలో జరిగిన అర్హత పోటీలలో హిమ వర్షిని ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోనేరు సత్య ప్రసాద్ సీఈవో కోరుపాటి అజయ్ కుమార్ స్టేట్ డిఎస్డివో విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ పిఈటిలు నాగరాజు ప్రభుదాసు ప్రేమ తేజ తదితరులు బాలికను అభినందించారు.

# ప్రతిభకు ప్రేరణ తరగతులు మరియు పరీక్షల కిట్లు పంపిణీ




నరసాపురం ప్రభాతవార్త : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో సాంఘిక సంక్షేమ విధ్యార్ధిని విధ్యార్ధులకు పదవ తరగతి పరీక్షలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ గోదావరి జిల్లా ఎస్.సి. సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని శ్రీమతి కె. శోభారాణి ముఖ్య అతిధిగా విచ్చేసి, విధ్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "పదవ తరగతి పరీక్షలంటే ప్రధానంగా మీరు భయపడతారని, ఆ భయాన్ని వీడి , ఆత్మ విశ్వాసముతో చదివి, చదివిన దానిని ఆకళింపు చేసుకుని, దానిని మననం చేస్తూ ఉంటే పరీక్షలందు ఉత్తీర్ణులవడమే కాకుండా తరువాత ఉన్నత విధ్యకు కూడా అది పునాదిగా ఉంటుందని, కాబట్టి మీరంతా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని" అన్నారు. ఈ కార్యక్రమానికి నర్సాపురం సాంఘిక సంక్షేమ అధికారిని కె. బాలు సాధన అధ్యక్షత వహించి, మాట్లాడుతూ, " పరీక్షలందు మీరు ముందుగా ప్రశ్న పత్రాన్ని బాగా చదివి మీకు వచ్చిన సమాధానాలను ముందుగా వ్రాసి, మిగిలిన వాటికి ఆలోచన చేసి సమాధానాలను ఇచ్చినట్లైతే మంచి విజయం సాధిస్తారని'' అన్నారు. ఈ కార్యక్రమములో శ్రీ వై ఎన్ కళాశాల హెచ్.ఆర్.డి. డైరెక్టర్ డా.చినమిల్లి శ్రీనివాస్ విధార్ధిని విధ్యార్ధులకు పరీక్షలపై ప్రేరణ తరగతిని నిర్వహించారు. కార్యక్రమ తదనంతరం విధ్యార్ధులకు పరీక్షల కిట్లు పరీక్ష అట్ట, మేథమేటికల్ బాక్స్, పెన్, పెన్సిల్, రబ్బరు, ఆల్ ఇన్ ఒన్ పుస్తకం ఒకటి మరియు డా. చినమిల్లి సత్యానారాయణ రావు వ్రాసిన 'వ్యక్తిత్వ వికాశం' అనే పుస్తకాన్ని కళాశాల వారు విధ్యార్ధిని విధ్యార్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యానారాయణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీరామకృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్.సి. సాంఘిక సంక్షేమ సాధికారత పర్యవేక్షణాధికారి ఎస్. సత్యనారాయణ, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం సహాయ సాంఘిక సంక్షేమ సాధికారత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ పెద్దింటి అమ్మవారి 93 రోజులు ఆదాయం రూ 5 లక్షల 2 వేలు




కైకలూరు డిసెంబర్ 16 (ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకులను హుండీ తెరిచి లెక్కించగా 93 రోజులకు గాను రూ 5,02,592 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వి గోపాలరావు తెలిపారు.శనివారం తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఉడిముడి సుబ్బరాజు, బలే నరసింహా రావు, బలే సారంగధర,నేపాల వీరాకుమారి, మద్దాల సుబ్బలక్ష్మి, ఇంటి ఇందిరమ్మ , మరియు పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సమక్షంలో తెరచి లెక్కించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామపెద్దలు, శ్రీ పెద్దింట్లమ్మ సేవా సమితి పందిరిపల్లిగూడెం వారు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి




చాట్రాయి,డిసెంబర్16, ప్రభాతవార్త : ఏళ్ళ తరబడి ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజేషన్ డిమాండ్ చేస్తూ శనివారం పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా శాఖలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు 14 మంది వరకు పనిచేస్తుండగా ఈనెల 20 నుండి సమ్మెలో పాల్గొంటున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులరైజేషన్ చేస్తానని హామీ ఇచ్చారని హామీ ప్రకారమే తాము ప్రాధేయ పడుతున్నట్లు చెప్పారు. ఈనెల 11న విజయవాడలో వేలాదిమంది ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారని ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే సమ్మెకు దిగుతున్నట్లు వారు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనం ఇప్పించాలని ఇప్పటివరకు ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కంకట బాబురావు, దిలీప్ కుమార్, ప్రసాదరావు తదితరులు పాల్గొని మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మాచారికి వినతిపత్రం అందజేశారు.

# పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తుల వర్క్ షాప్ లో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి కృష్ణమోహన్



ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి శ్రీ జస్టిస్ బి. కృష్ణమోహన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని న్యాయమూర్తులతో వర్క్ షాప్ నిర్వహించారు. శనివారం ఉదయం జిల్లా రెవిన్యూ గెస్ట్ హౌస్ కు చేరుకున్న న్యాయమూర్తి బి.కృష్ణమోహన్ కి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్, మొదటి అధనపు జిల్లా జడ్జి జి.రామ్ గోపాల్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఉమ్మడి పశ్చిమగోదావరి న్యాయమూర్తులు ఆంధ్రప్రదేశ్ బార్ అసోషియేషన్ సభ్యులు బివి.కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోషియేషన్ సభ్యులు ఎ.విజయ్ కుమార్, రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, న్యాయవాదులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన వర్క్ షాపులో రాష్ట్ర హైకోర్టు జడ్జి శ్రీ జస్టిస్ బి.కృష్ణమోహన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్, తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి.శివశంకరరావుతో కలిసి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో క్రిమినల్ కేసులలో వాస్తవ ఔచిత్యము ఒక అవలోకనం, సెక్షన్-1 విజయాలు, ప్రేరణ తయారీ మరియు ప్రవర్తన యొక్క ఔచిత్యము, పరీక్ష గుర్తింపు కాలాలు, అలీబీ, సెక్షన్ల-2 క్రిమినల్ కేసుల్లో అడ్మిషన్లు మరియు కన్ఫేషన్స్ ఔచిత్యము, సహ నిందుతుల ఒప్పుకోలు, అధనపు జ్యూడిషియల్ కన్ఫేషన్, ఒప్పుకోలు ఉపసంహరించుకొనుట, సెక్షన్లు 3 మరియు 4 ఔనత్యమలు మరియు ఆమోదయోగ్యత, మరణిస్తున్న ప్రకటనలు, నిపుణలు అభిప్రాయం, క్రిమినల్ కేసుల్లో సివిల్ కోర్టుల తీర్పులు, మరియు వైస్ వెర్సా తదితర అంశాలపై వర్క్ షాప్ లో వివరించారు. ఈ వర్క్ షాప్ లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ బి.వసంతలక్ష్మి, పి.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ జిల్లా జడ్జి ఎవి పార్ధసారధి (రిసోస్ పర్సన్స్) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...


ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

# నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు



ఆగిరిపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త.: శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మి నర్సింహ స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా దేవి వారి ధనుర్మాస ఉత్సవములు 17వ తేదీ నుండి జనవరి 15 తేదీ వరకు నిర్వహించబడును ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఎన్ భవాని తెలిపారు. 23వ తేదీన ముక్కోటి ఏకాదశి ఉత్సవం జనవరి 12వ తేదీన కూడా ఉత్సవము 14వ తేదీన భోగి గోదా కళ్యాణం 15వ తేదీన మకర సంక్రమణ ఉత్సవములు జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు జి అనంత రామకృష్ణ లీలా మనోహర్ ల ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు.

# షష్టి ఉత్సవాలకు గోడపత్రిక ఆవిష్కరణ.

ముదినేపల్లి డిసెంబర్ 16( ప్రభాతవార్త). మండలం సింగరాయపాలెం గ్రామం నుంచి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థాన ఆలయ ధర్మకర్త మండలి మరియు ఈఓ సంధ్య శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు వారి స్వగృహమునకు నందు మర్యాద పూర్వకంగా కలసి వార్షిక షష్టి మహోత్సవముల ఆహ్వాన పత్రిక ను అందించి గోడ పత్రికలను, కరదీపికలను ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రములో వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, రంగిశెట్టి నరసింహారావు, వల్లభనేని వెంకటరావు (బాబ్జి), గణేషుల సురేష్, అనందాసు శివానాగేంద్ర, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో దళితులకు అన్యాయం - ఎమ్మెల్యే నిమ్మల



ప్రభాత వార్త పాలకొల్లు : జగన్ ప్రభుత్వంలో దళితులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు, యలమంచిలి మండలం కొంతేరు గ్రామ దళితవాడలో టిడిపి, జనసేన ఎస్సీ సెల్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం దళితులకు అమలు జరగాల్సిన 27 సంక్షేమ పథకాలు రద్దు,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిర్వీర్యం విధంగా జరిగాయో వివరిస్తూ కరపత్రాలు పంచారు. రాబోయేది దళితులు మేలుకోరే టిడిపి జనసేన కూటమి ప్రభుత్వమేనని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, శిరోమండనాలు విచ్చలవిడిగా జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్ ఖండిస్తూ మాట్లాడకపోగా సమర్థిస్తున్నారని ఆరోపించారు.దళితుల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ దళిత వర్గీయులను అడుగడుగునా దగా మోసం చేస్తున్నాడని విమర్శించారు. దళితుల సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయడంతో పాటు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టాలని ఎమ్మెల్యే రామానాయుడు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ చొప్పల రజిని, నాయకులు పాముల రజిని, బి. ఇ.తిరుమలరాజు, బీరా వీర స్వామి చొప్పల వెంకట్రావు, సరేళ్ళ ఓంకారం, పాలపర్తి వెంకటరావు, పాలపర్తి చిట్టిబాబు, మత్తే ధర్మారావు, గుమ్మపు చిన్న, పాలపర్తి మధుబాబు, పల్లి సత్యనారాయణ, పో లమూరు బోసు, నెక్కంటి ఆదినారాయణ, అందే కోటి వీరభద్రం, కోడి విజయభాస్కర్,కుడక కోటేశ్వరరావు, నెక్కంటి దుర్గారావు, తాళ్లూరి విజయలక్ష్మి, దొడ్డ శ్రీనివాస్,దొరబాబు,తోట వెంకటేశ్వరరావు,కోటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ బద్ధంగా హనుమాన్ చాలీసా పారాయణం



భీమవరం డిసెంబర్ 16 ప్రభాతవార్త భీమవరం మారుతీ టాకీస్ సెంటర్ లోని దాసాంజనేయ స్వామి దేవస్థానంలో సంప్రదాయ బద్ధంగా మహిళ పారాయణ బృందంచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈనెల 24 నుంచి 28 వరకు హనుమద్రవత్వ మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. దీనిలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు ఘంటసాల భాస్కర శర్మ అధ్వర్యంలో మహిళ పారాయణ బృందంచే సునారు రెండు గంటలపాటు సంప్రదాయ బద్ధంగా హనుమాన్ చాలీసా పారాయణం, లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మోకాళ్ళ మీద ధర్నా, పలువురు రాజకీయ పార్టీ నాయకులు సంఘీభావం

ప్రభాతవార్త నరసాపురం: అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ సమ్మె మూడవ రోజు సీపీఎం పార్టీ జిల్లా కార్యద్వివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముచ్చార్ల త్రిమూర్తులు అధ్వర్యంలో వినూత్న రీతిలో మోకాళ్ళ మీద ధర్నా నిర్వహించి, రిలే నిరాహారదీక్ష చేశారు.ఈ కార్యక్రమానికి జనసెనా పార్టీ ఇంచార్జీ బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ పొత్తూరి రామరాజు,మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అంగన్వాడీ వర్కర్స్ మాట్లాడుతూ గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో అంగన్వాడీ వర్కర్స్ కి తెలంగాణ రాష్ట్రం కంటే 1000 రూపాయలు ఎక్కువ జీతం ఇస్తానంటూ హామీ ఇచ్చారనీ,ఆ హామీని తుంగలో త్రొక్కి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రోడ్ ఎక్కితే బెదిరింపులు మొదలు అయ్యాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రాట్యుటి అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలకు పెంచాలని, మిని సెంటర్స్ నీ మైన్ సెంటర్స్ చేయాలని,చివరి వేతనం లో 50%పెన్షన్ ఇవ్వాలని,ప్రమోషన్ వయసు 50 కి పెంచాలని,సర్వీస్ లో ఉండి చనిపోతే కుటుంబంలో ఒకరికి జాబ్ ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు, టీ ఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైనా తెలుగుదేశం జనసేనా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగదేశం జనసేన రెండు పార్టీలు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని రానున్న రోజుల్లో ఈ న్యాయ మైన సమస్యలు పరిష్కరిస్తామని, ఇప్పుడు ఈ పోరాటానికి మా రెండు పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము. తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పాడి రవి, వాతడి ఉమా, నాగిడి రాంబాబు, పెంద్రా శ్రీనివాస్, కొల్లు పెద్ది రాజు, జేనసెన నాయకులు కొప్పాది కనకరాజు, బోమ్మిడి నాగరాజు,తోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమ్మెకు కు పలువురు మద్దతు



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : నరసాపురం మండలం పట్టణంలో ఉన్న అంగన్వాడీలు సమ్మెలో పాల్గొన్నారు స్థానిక పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు ఈ యొక్కదీక్ష శిబిరాన్ని మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు వారి యొక్క పార్టీ బృందంతో సందర్శించి అంగన్వాడీలకు సంపూర్ణమైన మద్దతును ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంటి పిల్లలకు బాలింతరాలకు గర్భిణీ స్త్రీలకు అలాగే అనేక పకృతి వైపరీత్యాలు వచ్చిన సందర్భంగా ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళా మూర్తులు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యత వహించటం తగదన్నారు రాజ్యాంగం హక్కులను కాల రాస్తూ న్యాయబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమ్మెను ప్రభుత్వం ఇచ్చినం చేయాలని సచివాలయం సిబ్బందితో అంగన్వాడి సెంట్రల్ తాళాలు పగలగొట్టించడం సిగ్గుచేటు అన్నారు ఈ యొక్క సమ్మెకు నియోజవర్గ కాపు సంఘ నాయకులు కోటిపల్లి సురేష్ తమ్మిశెట్టి బాబ్జి చెన్నా రమేష్ మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు జనసేన నాయకులు వర్ధన ప్రసాద్ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కవరు పెద్దిరాజు మద్దతు తెలిపి మాట్లాడారు అనంతరం అంగన్వాడీలు అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీగా స్టమర్ రోడ్డు మీదుగా తాసిల్దార్ కార్యాలయం చేరుకుని ధర్నా నిర్వహించి తాసిల్దార్ మహమ్మద్ పాజిల్ కు సమస్యలతో కూడినపత్రం అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము చేనేత కార్మికుల సంఘం నాయకులు వాసా రామలింగం అంగన్వాడి నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట అంచనా



ముదినేపల్లి డిసెంబర్ 16( ప్రభాతవార్త). మండలంలో తుఫాను వలన దెబ్బతిన్న గ్రామాలలో పంట నష్టం అంచనాల నిమిత్తం మండల తాసిల్దారు వారి ఆదేశాలతో గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి మరియు పంచాయతీ సెక్రటరీ తో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కమిటీలు వారి వారి గ్రామ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ పంట నష్టం అంచనాలను తయారు చేయుచున్నారు. శనివారం వరకు చేసిన ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారుగా 5 వేల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నట్టుగా రిపోర్టు చేసియున్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈనెల 18వ తారీకునకు గ్రామాల వారీగా పంట నష్టం అంచనాలు సిద్ధం చేసి సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి. వేణుమాధవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# 18 న ఫీల్డ్ అసిస్టెంట్ ల ధర్నా




అత్తిలి – డిసెంబర్ 16( ప్రభాత వార్త ):జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ డిమాండ్ల సాధన కోసం ఈనెల 18వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా యూనియన్ అధ్యక్షుడు తేలి శాంతి స్వరూప్ తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు, మండల స్థాయి బదిలీలు, ఉద్యోగ భద్రత, జూనియర్ ఎఫ్ఎ లకు ఎఫ్టి ల సౌకర్యం, ప్రమాదం సంభవించినప్పుడు 10 లక్షల ఎక్స్గ్రేషియా తదుపరి డిమాండ్లపై ఈ ధర్నా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్లు లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దీనిపై జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కలిసి వినతిపత్రం సమర్పించినట్లు అధ్యక్షుడు స్వరూప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్, మహేష్ రెడ్డి, బాలకృష్ణ, అబ్రహం, స్వాతి,ఈశ్వరరావు, పిల్లి.ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ధర్మారావు ఫౌండేషన్ చేయూత



ప్రభాత వార్త....పాలకొల్లు : అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవడంలో ధర్మారావు ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షుడు కోడి విజయభాస్కర్ అన్నారు. పాలకొల్లు మండలం ఆగర్రు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని అగ్ని ప్రమాదంలో ఉన్నమట్ల రవీంద్రబాబు ఇల్లు పూర్తిగా దగ్ధమై అతని కుటుంబం కట్టు బట్టలతో నిరాశ్రయులయ్యారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, వంట సామాగ్రిని అందించారు. విజయ భాస్కర్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఎమ్మెల్యే రామానాయుడు తన తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా అగ్ని ప్రమాద బాధితులతో పాటు ప్రకృతి వైపరీత్యాలతో నిరాశ్రయులైన వారికి, ఏ ఆదరణ లేని వారిని ఆదుకుంటున్నారు. తమ కుటుంబానికి సాయం చేసిన ఎమ్మెల్యే రామానాయుడుకు బాధితుడు రవీంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీనివాస్, ధనాని సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిమకరముగా లూధరన్ పెద్దల క్రిస్మస్ వేడుకలు -భట్లమగుటూరు ప్యారీష్



పెనుమంత్ర ( ప్రభాత వార్త): మహిమకరముగా జరిగాయి.శనివారం మండలంలోని కాకిలేరు గ్రామ పరిధిలో గల సుబ్బయ్య నాయుడుపేట గ్రామంలో గల ఎఫిఫానియ లూథరన్ దేవాలయం నందు భట్లమగుటూరు లూధరన్ సంఘ ప్యారిష్ పరిధిలోని ఏడు సంఘాల పెద్దల క్రిస్మస్ బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు నేతృత్వంలో మహిమకరంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్యారిష్ గురు మండల అధ్యక్షులు,రెవరెండ్ కే.డేవిడ్ రాజు పాల్గొని వర్తమానం అందించారు.బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా పెనుగొండ బ్రాంచ్ అధ్యక్షులు గుత్తుల సాల్మన్ దొర మాట్లాడుతూ యేసు క్రీస్తు జననం వెలుగుకు చిహ్నమని, అంధకారంతో లేదా చీకటితో నిండిపోయిన లోకమునకు శాశ్వతమైన వెలుగును ఇవ్వడానికి,ప్రతి ఒక్కరిని సన్మార్గంలో నడపడానికి యేసుక్రీస్తు జననం ద్వారా మాత్రమే సాధ్యమైందని తెలిపారు.అటువంటి క్రీస్తు వెలుగు పొందిన మనము ఇతరులను వెలిగించేవారముగా, ప్రేమించే వారముగా ఉండాలని అప్పుడే నిజమైన క్రిస్మస్ అని తెలిపారు.కార్యక్రమంలో పారిష్ డెలిగేట్ సుందరరావు,సిఆర్ పాతగొలుసు ప్రభుదాస్,పిసిసి ఐ.జాన్ లాజర్, తాళ్లూరి ప్రభుదాస్,బాలు ప్రదీప్,ఆనంద్ కుమార్,రత్నరాజు, సుందరపల్లి అరవింద్,కుసుమ సందీప్,తదితరులు పాల్గొనగా,ఆయా సంఘాల నుండి వచ్చిన పెద్దలు ప్రవచనాలు చెప్పి,ప్రత్యేక పాటలు ఆలపించగా, ప్రార్థనలతో కార్యక్రమం ముగిసింది.క్రిస్టమస్ ప్రేమవిందు ఆల్టర్నేట్ డెలిగేట్ డాక్టర్ నల్లిమిల్లి విజయరాజు తల్లితండ్రులు కీర్తిశేషులు నల్లిమిల్లి సత్యానందం,జయమణి ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు.

## ఘనంగా ముగిసిన ద్వారకాతిరుమల మహాపాదయాత్ర



పెనుమంట్ర-ప్రభాతవార్త : పెనుమంట్ర పరిసర గ్రామాల నుండి తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 200మంది భక్తులు ద్వారకాతిరుమల బయలుదేరారు. సుమారుగా 75 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగి స్వామివారిని దర్శించుకుంటం జరిగిందని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ద్వారకాతిరుమలలో ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు 75 కిలోమీటర్లు పాదయాత్ర చేసి వచ్చిన భక్తుల కు వసతి, మరియు భోజనాలు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఇన్ని సహాయ సహకారాలు అందించిన శ్రీ రంగనాధ రాజుకి పాదయాత్ర చేసిన భక్తులుకు తేతలి సుధీర్ రెడ్డి కృతజ్ఞతలుతెలిపారు. ఇంత పెద్ద ఎత్తున దిగ్విజయం కావడానకి సహకరించిన పెనుమంట్ర పరిసర గ్రామ ప్రజలకు పెనుమంట్ర యువకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు సుధీర్ రెడ్డి చెప్పారు.

## టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడి సమస్యలు పరిష్కరిస్తాం

### మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, డిసెంబర్-16, ప్రభాతవార్త: ఆచంట కచేరి సెంటర్లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు మాజీ మంత్రి పితాని, ఆచంట మండల జడ్పిటిసి సురేష్ బాబు, ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి దొంగ లాగా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం చాలా హేయమైన చర్యని విమర్శించారు. సమస్యను పరిష్కరించాలే తప్ప దొంగలాగా దొడ్డిదారిని వెళ్లడం కరెక్ట్ పద్ధతి కాదని అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు అడిగిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దిగివచ్చి వెంటనే అమలుపరచాలని లేనిపక్షంలో అంగన్వాడీ కార్యకర్తలతో పాటు పరోక్షంగా టిడిపి జనసేన పార్టీలు కలిసి పూర్తి మద్దతిస్తామని తెలిపారు. వచ్చే టిడిపి ప్రభుత్వంలో మీ అంగన్వాడి కోర్కెలు తప్పకుండా టిడిపి ప్రభుత్వం నెరవేస్తుందని పితాని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు.

## ఆరోగ్యశ్రీ పథకంపై క్షేత్రస్థాయిలో విస్కృత...



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 16.... ఆరోగ్యశ్రీ పథకంపై విస్తృత సాయి సమావేశం ఆరోగ్యశ్రీ పథకం గురించి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కే గోకవరం వైద్యాధికారి డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ పేర్కొన్నారు. శనివారం గోకవరం పిహెచ్సిలో పిహెచ్సి సిబ్బందితో శిక్షణ నిర్వహించారు . ఈ నెల 18 నుండి ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి 25 లక్షలకు పంపుదల చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని దాన్ని అందరూ వినియోగించుకునేలా ప్రజల కు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ యాప్ ను ఫోన్లో డౌన్లోడ్ చేసే కార్యక్రమాన్ని అమలు చేయాలన్నా రు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్కే అబ్రార్ హుస్సేన్ , ఉమామహేశ్వరరావు, రాణి తదితరులు పాల్గొన్నారు

## వైకాపా నేత చిట్టీమోషే గుండె పోటుతో మృతి



పెనుమంట్ర, డిసెంబర్-16, ప్రభాతవార్త: ఆచంట పెదపేటకు చెందిన వైసీపీ సీనియర్ నేత, మాల మహానాడు మాజీ అధ్యక్షులు పీతల చిట్టీమోషే (60) శనివారం గుండె పోటుతో అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకొన్న జిల్లా .వైకాపా అధ్యక్షులు ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు, శాసన మండలి సభ్యులు కోయ్యే మోషేన్ రాజు వారి స్వగృహానికి వెళ్లి ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు వైట్ల కిషోర్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ పోతుమూడి రామ చంద్ర రావు, టౌన్ ప్రెసిడెంట్ పెచ్చెట్టి సత్యనారాయణ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 16 :అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని పలు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశిల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న శనివారం అంగన్వాడీల నిరవధిక సమ్మె శిబిరాన్ని అంగన్వాడి జిల్లా యూనియన్ లు మద్దతు ప్రకటించాయి. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చినహామీలు నిలబెట్టుకోవాలని, పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ఎఫ్. ఆర్. ఎస్ యాప్ ను రద్దు చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని అంగన్వాడీలందరికీ గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగన్వాడి సమ్మె పట్ల దుందుడుకుగా వ్యవహరించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి, కోశాధికారి టి. మాణిక్యం, బేరర్స్ జి. స్వప్న, కె. రామలక్ష్మి, సీతామహాలక్ష్మీ , జిల్లా అంగనవాడి ఉపాధ్యక్షురాలు బీజేఎన్ కుమారి, మండల కోశాధికారి వి. ఈశ్వరి సెక్రటరీ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు

## జగనన్నకు చెప్పండి. అంగన్వాడీ లబ్ధిదారులు విజ్ఞప్తి



చింతలపూడి ప్రభాకర్ డిసెంబర్ 16 : 5వ రోజు అంగన్వాడీల సమ్మెలో భాగంగా ఈరోజు చింతలపూడి మండలం కేంద్రంలో సమ్మె శిబిరం వద్దకు లబ్ధిదారుల తమ చంటి బిడ్డలతో పెద్ద ఎత్తున తరలివచ్చి అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలియజేశారు. జగనన్నకు చెప్పండి అంగన్వాడి తల్లుల సమస్యలు తీర్చమని, మాకు అంగన్వాడి తల్లులు కావాలి అనే నినాదాలతో ప్లే కార్డులు చేభూనారు. అనంతరం దివంగత సీఎం. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాకు అంగన్వాడి తల్లులే కావాలి, జగనన్నకు చెప్పండి అంగన్వాడీ తల్లుల సమస్యలు తీర్చమని మెమో రాండాన్ని వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి లబ్ధిదారులు ఇచ్చారు. అనంతరం ప్రదర్శనగా చింతలపూడి పోలీస్ స్టేషన్ కి వెళ్లి అంగన్వాడి సెంటర్లో తాళాలు గుర్తు తెలియని వ్యక్తులు బద్దలు కొడుతున్నారని, సెంటర్లలో స్టాకులు, రికార్డులు చెల్లా చెదురు చేస్తున్నారని ఏఎస్ఐ కు సంతకాలతో కూడిన రిపోర్టును అందజేశారు.

## 16వ తేదీ శనివారం నుండి 19వ తేదీ వరకు పెన్ డౌన్ కార్యక్రమం



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 16: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పనిచేస్తున్నటువంటి అన్ని విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు 16వ తేదీ శనివారం నుండి పెన్ డౌన్ కార్యక్రమం లో భాగంగా మండలంలోని యూనియన్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ నెల 16 నుండి 19 వరకు విధులకు హాజరై ఆఫీసులో సంతకాలు చేసిన తర్వాత ఎటువంటి ఆఫీసు సంబంధిత పనులు ఇతర కార్యక్రమాలు చేపట్టకుండా పెన్ డౌన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి స్థానిక యు టి ఎఫ్. డి టి ఎఫ్. ఎస్ టి యు. ఏ పి టి ఎఫ్. యూనియన్ల సహకారం కోరుతూ వినతి పత్రం ఆయా యూనియన్ల నాయకులకు మండల సిబ్బంది ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ పరసా సౌమ్య, ఆపరేటర్ ముసునూరు శివరామకృష్ణ, మండల అకౌంటెంట్ యాసీన్ షేక్, సిఆర్పిలు కుమార్ మంగళం, తగరం కనకరాజు పాల్గొన్నారు..

## అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగల కొట్టడం అన్యాయం



పెనుమంట్ర, డిసెంబర్-16, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టే కార్యక్రమం శనివారం కూడా కొనసాగింది. ఈ మేరకు సమ్మె చేస్తున్న అంగన్వాడీలు శనివారం పెనుగొండ తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఓ శ్రీనివాస్ దొర, తాసిల్దార్ ఎన్ గురుమూర్తి రెడ్డి తో అంగన్వాడీల పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టే అమానుషమైన చర్య ఆపాలని డిమాండ్ చేశారు. పెనుగొండ మండలంలో తామరాడ లో 2 సెంటర్లు, మునుమర్రు గ్రామాల్లో పగలగొట్టారని తెలిపారు. ప్రభుత్వం నుండి తాళాలు అడిగి తీసుకోవాలని మాత్రమే ఐసిడిఎస్ సంస్థకు బాధ్యత అప్పగించారని, తాళాలు పగల గొట్టాలని చెప్పలేదని వివరించారు. సంబంధిత సూపర్వైజర్లతో మాట్లాడతానని తెలిపారు. 15వ తేదీన సెంటర్ తాళాలు పగలగొట్ట వద్దని తాసిల్దార్ ఆఫీస్ వద్ద వినతిపత్రం సమర్పించినా ఆపకుండా ఈరోజు కూడా కొనసాగించడం అన్యాయం సిగ్గుచేటైన విషయమని అంగన్వాడీలు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయాన్ని డీఎస్పీ ధనుంజయుడు




చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 16.... చింతలపూడి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో పోలీస్ ఆఫీసును,సందర్శించిన డి.ఎస్.పి ధనుంజయుడు. ముందుగా పూల మొక్క నాటి, కార్యాలయాన్ని పరిశీలించిన, డి.ఎస్.పి ధనుంజయుడు. కార్యక్రమంలో పాల్గొన్న , సిఐ మల్లేశ్వరరావు, ఎస్సై ప్రసాద్, ఎస్సై నాగ చెన్నారావు, తదితరపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....

## గ్రామ కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహించాలి



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 16....పంచాయతీలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఈవోపీఆర్డి జెఎం రత్న కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామపంచాయతీ సాధారణ పరిపాలన మరియు ఆర్థిక వ్యవహారాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను, ఆర్థిక లావాదేవీలను రిజిస్టర్లలో పొందుపరచాలని సూచించారు. పంచాయతీల సమగ్ర అభివృద్ధికి 36 అంశాలను తెలుసుకొని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాలనాపరంగా విధులు నిర్వహించాలని శిక్షణా కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## దాతృత్వనికి మారుపేరు మూర్తి రాజు



భీమవరం డిసెంబర్ 16 ప్రభాతవార్త : విద్యా దాత గాంధేయ వాది మాజీ మంత్రి, సర్వోదయ నాయకులు చింతలపాటి సీతారామ చంద్ర వరప్రసాద్ మూర్తిరాజు 105వ జయంతి కార్యక్రమాన్ని అడ్డ వంతెన దగ్గర ఆయన విగ్రహం వద్ద చిన అమిరం విశ్వశాంతి వృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రమం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వృద్ధశ్రమ నిర్వాహకులు భూపతిరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ మూర్తిరాజు విద్యా సేవలు అద్వితీయమని, ఆయన మార్గాన్ని అనుసరించాలని అన్నారు. అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు, మాజీ కార్యదర్శి కలిదిండి గోపాలకృష్ణంరాజు, మాజీ కౌన్సిలర్ కలిదిండి వర్మ, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ దాతృత్వనికి మారుపేరు మూర్తి రాజు అని, దేశ భక్తుల పేరిట విద్యాలయాలు స్థాపించారని, గాంధీజీ ఆశయాలతో జీవించారని, ఆయన స్థాపించిన విద్యాలయాల్లో భీమవరంలో కూడా రెండు కళాశాలలు, మూడు హైస్కూల్లు ఉన్నాయని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. అనంతరం 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షులు వెంకటపతిరాజు, దంతులూరి గోపి, గొట్టుముక్కల రామరాజు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుని వివాహ వేడుకలో ధర్మరాజు



నిడమర్రు, డిసెంబరు 16, ప్రభాతవార్త : మండలంలోని బువ్వనపల్లి గ్రామ జనసైనికుడు అలుమోలు రామ్చరణ్ వివాహ వేడుకలో శనివారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్చరణ్ను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట జనసేన మండల అధ్యక్షుడు నిమ్మల దొరబాబు, చింతలపాటి బాసిరాజు, తోట పవన్, బువ్వనపల్లి గ్రామ అధ్యక్షుడు అలుమోలు అరుణ్కుమార్, జవ్వాది బాలాజీ తదితరులు ఉన్నారు.

## మూర్తిరాజు సేవలు ప్రశంసనీయం



నిడమర్రు, డిసెంబరు 16, ప్రభాతవార్త : విద్యా వ్యాప్తికి మూర్తి రాజు చేసిన సేవలు ప్రశంసనీయమని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెదనింద్రకొలను గాంధీ భవనంలో మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాదమూర్తి జయంతిని నిర్వహించారు. తొలుత మూర్తిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ విద్యకు తమ ఆస్తులను దారాదత్తం చేసిన వ్యక్తి మూర్తిరాజు అని కొనియాడారు. ఆయన సేవలను మరువరాదన్నారు. జనసేన నాయకులు చింతలపాటి బాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు టీడీపీ మద్దతు



నిడమర్రు, డిసెంబరు 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రులో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెను టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు పార్టీ తరపున మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పర్కిరించాలన్నారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి, బాబి, శివాజీ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి



నిడమర్రు, డిసెంబరు 16, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. నిడమర్రు పోలీస్స్టేషన్ వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు మాట్లాడుతూ ఐదు రోజులుగా శాంతియుతంగా అంగన్వాడీ వర్కర్లు ధర్నా చేస్తున్నారన్నారు. వారికిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తున్న తమ ప్రమేయం లేకుండా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులకొట్టి ప్రభుత్వం ఫైళ్ళను, ఇతర సామాగ్రిని దొంగించారని, చట్టరీత్యా ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికార యంత్రాంగం గ్రామంలో వైసీపీ నాయకులు, వలంటరీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని అంగన్వాడీ కార్యకర్తలు ఆరోపించారు. వారిపై తగు చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని, పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోనా జయమ్మ, ఎ.నాగమణి, ధనలక్ష్మి, నాగేశ్వరి, కుమారి, దుర్గ, రాజేశ్వరి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం మాట తప్పింది...



ఉండి. డిసెంబర్16. ప్రభాతవార్త : జగన్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోగా అంగన్వాడీలపై నిర్బంధం దౌర్జన్యాలకు పాల్పడుతుందని ఎం. చైతన్య, సిహెచ్. కుసుమ, ఎం. ఝాన్సీ, రాణి, సత్యవేణి, విమర్శించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన నిరసన దీక్షలు శనివారానికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ నిరసన దీక్షలను ఉద్దేశించి చైతన్య కుసుమ రాణి సత్యవేణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోనికి రాకముందు తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన వేతనాలు కంటే అధికంగా వేతనాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. తెలంగాణలో అంగన్వాడీలకు ఇచ్చే వేతనాలను జగన్ ఇవ్వకపోగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన దీక్షలు చేపడితే అంగన్వాడి కేంద్రాల తాళాలు బద్దలు కొట్టే దుర్మార్గానికి ఈ ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. జగన్ అధికారం ఉంటే ఒకలాగా అధికారం లేకపోతే ఒకలాగా ఉండే మనసత్వం గల వ్యక్తి అని దీన్ని బట్టి అర్థమవుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి లా పై ఎవరిని ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి అంగన్వాడీలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ సుబ్బలక్ష్మి, ఎన్. మేరీ, జి. స్వర్ణ కుమారి, దుర్గ, బేబీ, హేమ, వాణి, ఎర్ర లక్ష్మి , బి. నాగమణి, ఝాన్సీ, సుబ్బలక్ష్మి, విజయ కుమారి, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

## దోష రహిత ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి

### -రాజకీయ పక్షాల సమావేశంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో పారదర్శకంగా దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పక్షాల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సిర్రా భరత్ (బిఎస్పీ), పి.ఆదిశేషు (సిపిఎం), ఎస్. బాబూ ప్రసాద్ (కాంగ్రెస్), పాలి ప్రసాద్ (టిడిపి), కలవకొల్లు సాంబ (వైఎస్ఆర్ సిపి) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతివారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. తప్పులులేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సహకారం అందించాలన్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం కనీసం 75 శాతం ఉండాలనే లక్ష్యంతో ఓటర్లను అవగాహన కలిగించే స్వీప్ అవగాహన కార్యక్రమాలను కూడా ముమ్మరం చేస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ల వారీగా గత ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని సంబంధింత ఇఆర్ఓ, ఏఇఆర్ఓల ద్వారా పరిశీలించి ఎక్కడ తక్కువగా ఉందో గమనించి ఓటింగ్ శాతం వృద్ధిపరిచే ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. 80 ఏళ్లు వయస్సు పైబడిన, నూరు సంవత్సరాలు పైబడిన, విభిన్న ప్రతిభావంత ఓటర్లు, సెక్స్ వర్కర్స్ , ట్రాన్స్ జండర్ లు తమ ఓటుహక్కు వినియోగించుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, తదితర పంపిణీకి సంబంధించి ఎన్నికల నియమావళికి ఉల్లంగించే వాటిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా సరిహద్దులు, ఇతర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘాచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అక్టోబరు 28 నుంచి డిశంబరు 9వ తేదీ వరకు ఫారం-6,7,8 ద్వారా లక్షా 26 వేల 681 ధరఖాస్తులు రాగా ఇంతవరకు 99 వేల 826 పరిష్కరించడం జరిగిందని మరో 26 వేల 836 పరిష్కరించవలసివుందన్నారు. వీటిలో ఫారం-6 కింద 9,072, ఫారం-7 కింద 13,332, ఫారం-8 కింద 4,432 పరిష్కరించాల్సి ఉన్నాయని వీటిని ఈనెల 18వ తేదీలోపు పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు పూర్తికాని 17 సంవత్సరాలు నిండిన ప్రొస్పెక్టు ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని వాటిని పరిశీలించిన పిమ్మట వారి వయస్సు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబరు మాసాలలో ఎప్పుడైతే 18 సంవత్సరాలు నిండుతాయో వారిని ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే వరకు ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులకు అవకాశం ఉంటుందన్నారు. 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనప్పటికీ ఎన్నికల నామినేషన్ తేది వరకు ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వీటిని సప్లమెంట్ ఓటర్ల జాబితాకింద ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏమైనా సమస్యలువుంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయపార్టీల ప్రతినిధులను కలెక్టర్ కోరారు.

## పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్....



భీమవరం డిసెంబర్ 16 ప్రభాతవార్త : గత నాలుగున్నర ఏళ్లుగా సుమారుగా 90 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించి తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం సుమారుగా రెండు గంటలసేపు మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణంలోని ప్రతి వార్డులో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఇంకా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అయితే తాను పట్టణంలో పర్యటించిన సమయంలో ఆయా వార్డుల ప్రజల విజ్ఞప్తి మేరకు మరో 25 పనులకు సంబంధించి ప్రతిపాదనలు చేసి భీమవరం ఆర్డీవో, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు రాజుకు పంపగా, మూడు పనులకు వెంటనే ఆమోదం వచ్చిందని అన్నారు. మిగిలిన పనులకు కూడా త్వరలోనే ఆమోద వస్తుందని అన్నారు. పట్టణంలో 40 మీటర్ల రోడ్డుకు, సెంటాన్స్ రోడ్డుకు, ఇందిరమ్మ కాలనీకి సంబంధించి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

## అయోధ్య రాముని అక్షతలు పంపిణి



అత్తిలి - డిసెంబర్ 16( ప్రభాత వార్త ):అత్తిలి తూర్పు వీధి లో గల రామాలయంలో అత్తిలి మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు అయోధ్య బాల రాముని అక్షింతలు , ఫోటో , కరపత్రాలు అందజేశారు. వీటిని జనవరి 1 నుండి జనవరి 5 వరకు ఇంటి ఇంటికి అయోధ్య బాల రాముని అక్షింతలు , ఫోటో , కరపత్రం అందజేస్తామని విహెచ్పి ప్రతినిధి వాడపల్లి సూర్య తేజ తెలిపారు.

# 'మంగళప్రదమైన ధనుర్మాసం'



నీళాదేవి వక్షః స్థలం మీద నిద్రించుచున్న శ్రీకృష్ణపరమాత్మను శ్రీగోదాదేవి (ఆండాళ్ తల్లి) నిదుర లేపింది. అనగా మేల్కొల్పిందన్నమాట! పారమార్థిక సంపదతో (108) ఉపనిషత్తుల సారాన్ని తిరుప్పావై పాశు రాలతో నేర్పింది. రోజుకొక్క పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలను గానం చేసింది. తాను ధరించి భరింపచేసిన పుష్పమాలికతో ఆనందకిశోరుణ్ణి కట్టివేసి భక్తి తత్వాన్ని అనుభవింపచేసింది. అట ువంటి ఆండాళ్ తల్లికి (గోదాదేవి) నమస్కారములు!

మన భారతీయ సంప్రదాయంలో పండుగలకు చాలా పెద్దపీట వేశారనే చెప్పాలి. మనమంతా తరచూ ఏదో ఒక పండుగని చేసుకుంటూ ఇల్లు వాకిళ్లు, ఊరు వాడా పండుగ వాతావరణంతో కళకళడుతుంటుంది. ఈ పండుగలు మానవ జీవితానికి ఆనందాన్ని, సంతోషాన్ని పంచుతూ అందరూ వసుదైక కుటుంబలోని వ్యక్తుల లాగా ఒకచోట చేరి మధురమైన తీపి జ్ఞాపకాన్ని పంచుకుంటాము. ఈ పండుగల సందర్భంగా స్నేహానికి, ప్రేమ, ఆప్యాయతలకి ప్రతీకలుగా చెప్పుకోవచ్చు. మనం జరుపుకునే ఈ పండుగలు అన్నింటిని అలాగే కొన్ని మాసాల్లో వచ్చే పండుగలకు భక్తులు ఎంతో నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. అలాంటి విశిష్టమైన మాసాలు శ్రావణమాసం కార్తీక మాసం, మాఘమాసం చాలామంది ఈ మాసాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంది అనుకుంటారు. కానీ కార్తీక మాసం తర్వాత వచ్చే మార్గశిర మాసంలో ప్రారంభమయ్యే ధనుర్మాసానికి కూడా ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. ఈ మాసం శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన మాసం. 12 మాసాల్లో కనిపించని మాసం విశిష్టమైన మాసం ధనుర్మాసం. మార్గశిరం పుష్యమాసాలతో కలిసి అంతర్లీనమై వచ్చే ఈ ధనుర్మాసానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. లక్ష్మీదేవికి - శ్రీ మహావిష్ణువుకి అత్యంత ప్రీతికరం ఈ మాసం. ఈ మాసంలో ఏ పుణ్యకార్యం చేసిన అధికమైన ఫలం లభిస్తుంది. ధనుర్మాసంప్రారంభం కాగానే సంక్రాంతి పండగ నెల కూడా ప్రారంభమవుతుంది. ఈ మాసం నుంచి రకరకాల రంగవల్లులు తీర్చిదిద్దుతాము. గొబ్బిళ్ళు పెడతాము. గోపూజ చేస్తాము. హరిదాసులు రావడం మొదలుపెడతారు. ఆపై గంగిరెద్దులు ఆడించే వాళ్ళు కూడా వస్తారు. ఇంకా ఈ నెలరోజులు విష్ణు కథా గానం చేస్తారు. ఈ ధనుసంక్రమణంలో ధనస్సుకి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు మాత్రమే చేస్తారు. భూప్రీత్యర్థం, బలిప్రీత్యర్థం, విష్ణు ప్రీత్యర్థం, సూర్యునికి ప్రీత్యర్థం.. ఇలా భగవంతుని ప్రీతకరమైనవన్నీ చేస్తాము. కానీ సాధారణ శుభ కార్యలైన వివాహా శుభకార్యాలు, గృహప్రవేశాలు, కొత్తపనులు, కొత్త వస్తువులు కొనడం, వాడడం లాంటివి చేయ్యరు.

సాధారణంగా ధనుర్మాసం చాంద్రమానాన్ని అనుసరించి డిసెంబరు 16లేదా 17వ తేదీన వస్తుంది. ధనుర్మాసం అనగానే పాత్ర కాలంలోనే ఆలయాలన్ని తెరుచుకుంటాయి. అంటే బ్రహ్మీ ముహూర్తంలో ఆలయాలు అన్నింటి ముందు రకరకాల రంగవల్లులతో తీర్చి దిద్దుతారు. సూర్యోదయానికి ముందే అర్చనలు కూడా పూర్తి చేస్తారు. దీనికి ప్రత్యేకత రావడానికి గల కారణాలు తెలుసుకుందాం. గోదాదేవి సీతాదేవిలాగా 'అయోనిజ' ఆమె తులసి వనంలో దొరికింది. శ్రీరంగానికి దగ్గరలో ఉన్న శ్రీ విల్లిపుత్తూర్ అనే గ్రామంలో వటపత్ర సాయికి ఒక దేవాలయం ఉంది. ఆ దేవాలయానికి దగ్గరలో ఒక పెద్ద తులసి వనం ఉంది. విష్ణు చిత్తులనే ఒక అళ్వారు ఉండేవారు. ఇక్కడ 12 మంది



ఆళ్వారులు విష్ణు సేవకులు. ఈ 12 మందిలో ప్రధములు విష్ణు చిత్తులవారు వీరికి పిల్లలు లేరు. వీరు స్వామి వారికి పూజ చేసే క్రమంలో ప్రతినిత్యం తులసి వనం నుంచి పూలు కోసి తీసుకువెళ్లేవారు. ఇలా తీసుకువెళ్లే క్రమంలో తులసిచెట్టు మొదట్లో ఒక పాప దొరికింది. ఆమె సంపంగి పువ్వుల దండలాగా ఉంది. తండ్రి ఆమెకు 'కోద్దై' అని పేరు పెట్టారు. తమిళంలో కోద్దై అంటే 'దండ' అని అర్థం. ఆ 'కోద్దై' కాస్త కాలక్రమంలో 'గోదా' అయింది. ఈ పాపని తీసుకుని అల్లారు ముద్దుగా పెంచుకుంటూనే నిత్యం విష్ణు సేవ, విష్ణు ప్రార్థన, విష్ణు కథామృత శ్రవణం చేసేవారు. నిత్య తండ్రి చేసే పూజా విధానం వింటూ మనసుకి ఆకళింపు చేసుకుని కృష్ణ రూపాన్ని ధ్యానిస్తూ ఉండేది. ఆమె పెరిగి పెద్దయ్యాక తానే స్వయంగా దండలు కట్టేది. ఈమె ఒకరోజు మా కట్టి ఆ మాలని ఆసక్తితో తన మెడలో వేసుకుని బావి దగ్గరికి వెళ్లి బావిలో తన ప్రతిబింబాన్ని చూసుకునేది ఆమె ఇలా వేసుకున్నదండనే స్వామి వారికి సమర్పించేవారు తండ్రి. ఇది అర్చకులు చూసి ఇలాంటి దండలు తేవద్దని హెచ్చరించారు. కూతురు చేస్తున్న పనికి తండ్రి బాధపడ్డారు ఒకరోజు స్వామి వారు విష్ణు చిత్తుల వారికి కలలో కనబడి ఆమె మెడలో వేసుకున్న దండే కావాలని చెప్పారు. ఈ క్రమంలో కూతురికి వివాహం చేయాలని అనుకొని కూతురికి చెప్పారు. కానీ గోదాదేవిని శ్రీరంగంలో ఉండే రంగనాథ స్వరూపం బాగా ఆకర్షించింది. ఆస్వామినే వివాహం చేసుకుంటానని తండ్రికి చెప్పింది. తండ్రి కాదనేటప్పుడు గోపికలు చేసిన కాత్యాయిని వ్రతాన్ని ఆచరించింది. ఈమె ఈ ధనుర్మాసం నెలరోజులు ప్రాతఃకాలానికి ముందే నిద్రలేచి స్నామాచరించి శ్రీ రంగానథుణ్ణి మేలుకొలపడానికి అనేక భక్తి గీతాలను ఎంత శ్రావ్యంగా గానం చేసింది. ఇలా గానం చేసిన వాటినే తమిళ మరియు ద్రవిడ భాషలో 'పాశురము' అంటారు. ఇలా 30 రోజులు 30 పాశురాలు గానం చేస్తుంది. నెలరోజులు తిరుప్పావై వ్రతం చేసింది. ఇలా ఆమె పాసురాల్ని గానం చేస్తు ఆమె అర్చించిన ఆకు కుసుమాలనే ప్రతిరోజు ఒక్కొక్క పువ్వు చొప్పున మల్లీ విష్ణుమూర్తికి సమర్పించే విధానమే తిరుప్పావై, అంటే తిరువ్రతం అంటారు. దీనిని శ్రీ వ్రతం, ధనుర్మాస వ్రతం, కాత్యాయని వ్రతం, మార్గాళి వ్రతం అని ఇలా ఎన్నో పేర్లతో పిలుస్తారు. ఇలా ఆమె గానామృతంకి భక్తికి మెచ్చి శ్రీమహావిష్ణువు శ్రీరంగనాథుని రూపంలో వచ్చి గోదాదేవిని వివాహం చేసుకున్నారు. ఆపై గోదాదేవిని తనలో ఐక్యం చేసుకున్నారు కావున ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ధనుర్మాసం నెల రోజులు లేదా మనికి కుదిరినన్ని రోజు సూర్యోదయానికి ముందే గోదాదేవి వ్రతమాచరించి కట్టె పొంగలి, పరమాన్నం, దద్దోజనం, అప్పాలు, చక్కెరపొంగలి, గుగ్గిళ్లు, పులిహోర పప్పుల పరమాన్నం ఇలా వీటిలో ఏదో ఒక వంటకాన్ని నివేదన చేసి ప్రతినిత్యం తులసి దళాలు లేదా బిల్వ పత్రాలతో అమ్మవారిని స్వామీ వారిని పూజిస్తే భగవదనుగ్రహం కలిగి చక్కని ఫలితాలు లభిస్తాయి ఫ్రెండ్స్ అందరికీ ధనుర్మాస ప్రారంభ శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి..**

## 1వ పాశురం




**మార్‌గత్తి త్తింగళ్ మదినిఱైన్ద నన్నాళాల్**
**నీరాడప్పోదువేర్, పోదుమినోనేరిళైయీర్**
**శీర్‌మల్‌గుం ఆయ్‌ప్పాడి శెల్వచ్చిఱుమీర్‌గాళ్**
**కూర్వేల్ కొడున్దొళిలర్ నన్దగోపన్ కుమరన్**
**ఏరాన్దకణ్ణి, యశోదై యిళజ్ఞమ్**
**కార్‌మేనిచ్చెజ్గణ్, కదిర్ మదియంపోల్ ముగత్తాన్**
**నారాయణనే,నమక్కేపఱై తరువాన్**
**పారోర్ పుగర్త్, ప్పడిన్దేలో రెమ్బావాయ్॥**


మార్గశిరమాసమిది, మంచి ముహూర్తమిది. శుక్లపక్షమి చంద్రుడుదయించే శుభముగాను, బల్లెమును చేబూని బహుజాగరూకుడై రక్షించునందుడు, నందగోపాలుని, అందాల కనులున్న అమ్మ యశోదకు, సింహము పిల్లంటి శ్రీకృష్ణుని, సూర్యచంద్రుల వంటి చూపున్న వాని నీలిమేఘము బోలు మేనున్న వాని, దేదీప్యమానమై వెలుగు మోము వాని, "నమో నారాయణా"నీవే మా దిక్కంచు, దీక్షతో సేవించి దీవెనలను పొంద సిరులొలుకు రేపల్లె శ్రీలక్ష్ములారా! జ్ఞానమనెడు జలముతో స్నానమాడ రండి లోకులందరు మెచ్చ, లోకములు మెచ్చ.

**భావము:** మార్గశిరమాసము. వెన్నెలతో నిండిన మంచిరోజు. మార్గశిరస్నానము చేయుగోరు అందమైన ఆభరణములు గల, ఐశ్వర్యము నిండిన వ్రేపల్లెలో నివసించు, సకల సంపదలుగల బాలికలారా, రండు ఎవరిని అర్థించని మనము నారాయణుని అర్థించి 'పఱ'యను సాధనమును పొందుదము. అదియే మన వ్రతము. ఈ వ్రతము శ్రద్ధతో చేయుదము. అందరు మనలను పొగడుదురు. మన ఇష్టదైవము కృష్ణుడు, నందగోపాలుడు, వేలాయుధముతో యశోదాదేవి బాలసింహాము అయిన కృష్ణుడిని కాపాడు తున్నాడు. నల్లని శరీరముగల, సౌందర్యముతో నిండిన కన్నులు గల, సూర్యచంద్రుని ముఖము గల, ఎర్రని నేత్రములు గల, తాపమును పోగొట్టగల, మన ఇష్టదైవము అయిన కృష్ణుడిని ప్రార్థించి 'పఱ'యను సాధనమును అడుగుదాం రండు అని అండాళ్ తల్లి గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** కాలం కలిసిరావటానికి. ❑

# చలికాలం చిక్కులా !

**కాలాన్ని బట్టి చర్మం తీరూ మారుతుంది. ఈ కాలంలో పొడారడం, పగుళ్లు రావడం వంటి ఇబ్బందులెన్నో! వీటి నుంచి ఈ చిట్కాలతో ఉపశమనం పొందొచ్చు. అదెలాగంటే...**



ఈ కాలంలో మాయిశ్చరైజర్ ఆధారిత ఉత్పత్తులనే వాడాలి. ముఖ్యంగా అవి చర్మం లోకి త్వరగా ఇంకి, పోష కాలం దించేవై ఉండాలి. స్నానం చేశాక తేమ ఉన్న ప్పుడే ఈ క్రీము రాసు కోవాలి. ముఖం కడిగి ప్రతిసారీ, ముఖ్యంగా రాత్రి నిద్రపోయే ముందూ తప్పనిసరిగా రాయడం అలవరుచుకుంటేనే తాజాగా, తేమగా కనిపించొచ్చు.

**బ్యాక్టీరియాకు దూరం...** రోజులో ఒక్కసారి మాత్రమే సన్‌స్క్రీన్ రాస్తే సరిపోతుందనుకోవద్దు. కనీసం రెండు మూడు సార్లైనా దీన్ని రాసుకోవాలి. హైపర్ పిగ్మెంటేషన్ సమస్య ఉన్నవారు అస్సలు అశ్రద్ధ చేకూడదు. ఈ సీజన్‌లో హైలురోనిక్ యాసిడ్ ఉన్న మాయిశ్చరైజర్‌ను వినియోగిస్తే చర్మం పగుళ్లు రాకుండా మృదువుగా ఉంటుంది. ఉదయం ఈ యాసిడ్ బేస్డ్ క్రీంను తేలికనదాన్ని ఎంచుకొని, రాత్రి నిద్రకు ముందు చిక్కని (హెవియర్) మాయిశ్చరైజర్‌ను వినియోగిస్తే మంచిది. అలాగే క్రీం లేదా మాయిశ్చరైజర్లను గాజుసీసాల నుంచి వేళ్లతో తీయకుండా చెక్క చెంచా వినియోగించాలి. లేదా మాయిశ్చరైజర్లను గాజుసీసాల నుంచి వేళ్లతో తీయకుండా చెక్క చెంచా వినియోగించాలి. లేదా చేతులను శుభ్రనరుచుకొని క్రీం తీసుకోవాలి. లేదంటే వేళ్లకున్న బ్యాక్టీరియా.. క్రీం లోపలికి చేరే ప్రమాదం ఉంది. తర్వాత దీన్ని వాడినప్పుడు అది చర్మంపైకి చేరి అనారోగ్యాలకు కారణం కావొచ్చు.

**డీహైడ్రేషన్ రానివ్వొద్దు...** శీతాకాలంలో చాలామంది చలిగా ఉందనో, దాహం వేయడం లేదనో నీళ్లను తాగరు. మీరూ ఇలా చేస్తున్నారా? వద్దు. ఇది డీహైడ్రేషన్‌కు దారితీసి చర్మం పెళుసుబారేలా చేస్తుంది. పగుళ్లూ వస్తాయి. దీంతోపాటు రోజు నిద్రపోయే ముందు మేకప్ తొలగించి ముఖం శుభ్రపరచాలి. లేదంటే చర్మకణాల పనితీరు మందగిస్తుంది. అందులోని రసాయనాలు ముఖంపై ముడతల్లోకి ఇంకి చర్మం సంబంధిత సమస్యలను తెస్తాయి. ❑

# పెళ్లికి లేటాయెనా?



**పై చదువులూ, ఉద్యోగంలో స్థిరత్వం అంటూ కొందరమ్మాయిలు పెళ్లిని వాయిదా వేస్తున్నారు. కుటుంబ జీవితం చాలని ఉద్యోగాన్ని పక్కన పెట్టేయడం ఎలా సరి కాదో, కెరియరే ముఖ్యమనుకుని పెళ్లిని నిర్లక్ష్యం చేయడమూ అంతే పొరపాటని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. రెంటికీ ప్రాముఖ్యత ఇవ్వాలి. తగిన వయసులోనే పెళ్లి చేసుకోవాలి. లేదంటే అనర్థాలు తప్పవు అంటున్నారు. ఎందుకో కారణాలు కూడా చెబుతున్నారు.**

▸ డిగ్రీ కాకుండానే సంబంధాలు వచ్చాయి కదాని తొందరపడి ఏదో ఒకటి ఎంచుకోవద్దు. కానీ భవిష్యత్తులో ఎలా ఉండాలి. ఏం చేయాలని కలలు కంటున్నారో, ఎలాంటి వ్యక్తి అయితే జీవితం సజావుగా, సంతోషంగా సాగుతుందో నిశితంగా ఆలోచించండి. అలాంటి వ్యక్తి మీకు తారసపడితే సరే లేదంటే మీ భావాలను అమ్మా నాన్నలకు చెప్పండి.

▸ పెళ్లికి ముందే ఇల్లూ, కెరియర్ గురించి చర్చించి, తగిన నిర్ణయం తీసుకోండి. ▸ పెళ్లికి పరిపక్వత అవసరమే. కానీ వయసు పెరిగేకొద్దీ అభిప్రాయాలు స్థిర పడతాయి. సర్దుబాటు గుణం సన్న గిల్లుతుంది. 'నేనింతే, నాకు తగ్గట్టుగా అవతలి వారు ఉండాలే కానీ నేను రాజీపడేది లేదు' అనిపిస్తుంది. అప్పుడిక పెళ్లి ఆనందం దానికి బదులు ఆందోళన మిగులుస్తుంది.

▸ స్వేచ్ఛ, స్వతంత్ర భావాలూ అలవాటయ్యాక భాగస్వామి కంటే కెరియరు, సొంత వ్యాపకాలు ముఖ్యమనిపిస్తాయి. దాంతో విభేదాలు తలెత్తే అవకాశముంది. సర్దుబాట్లు బానిసత్వంలా అనిపించి, తనకు నచ్చినట్లు యథేచ్ఛగా జీవించడం మేలనిపిస్తుంది. కానీ తాత్కాలికంగా ఆహా అనిపించే ఆ ఏకాంతం కొన్నాళ్లకి కారడవిలో చీకటిలా మారి ఒంటరితనంతో తల్లడిల్లేట్లు చేస్తుంది. ▸ సాధారణంగా స్త్రీలకు 40 తర్వాత శారీరక వాంఛలు తగ్గుముఖం పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటప్పుడు లేట్ మ్యారేజెస్ లో ఆలుమగల మధ్య సత్సంబంధాలు కొరవడి, అనురాగం బలపడదు.

▸ వయసుతోబాటు బాధ్యతలు, ప్రాధాన్యతలు మారి ఆలుమగల మధ్య అంతరాలు చోటుచేసుకుంటాయి. అప్పుడిక ప్రేమకి చోటెక్కడిది? ద్వేషం బయల్దేరుతుంది.

▸ మూడు పదులు దాటాక సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువవుతాయి. గర్భం ధరించినా ప్రసవం కష్టమవుతుంది. అన్నిటినీ మించి తగిన వయసులో పిల్లలు పుడితే వాళ్ల అల్లరిచేష్టలను భరించే ఓర్పూ సహనం ఆందోళన తప్పవు. ❑

# మొటిమలు తగ్గించే బొప్పాయి..



**తియ్యతియ్యగా నోరూరించే బొప్పాయిలోని పోషకాలు ఆరోగ్యానికే కాదు అందానికీ మేలు చేస్తాయి. అదెలాగంటే..**

▸ కప్పు బొప్పాయి గుజ్జుకి పాలల్లో నానబెట్టిన ఓట్స్‌ని జతచేసి కొద్ది తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి రాసి మృదువుగా రుద్దాలి. రోజూ ఇలా చేస్తే చర్మానికి తేమ అంది నిగారింపు వస్తుంది.

▸ పావుకప్పు బొప్పాయి గుజ్జుకి కోడిగుడ్డులోని తెల్లసొన, టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టించి ఓ పావుగంట ఆరనివ్వాలి. ఆపై గోరు వెచ్చని నీళ్లతో డిగేయాలి. ఇలా వారానికోసారి చేసి చూడండి. జుట్టు పట్టుకుచ్చులా మెరిసిపోతుంది.

▸. మొటిమల మచ్చలతో ముఖం కాంతి విహీనంగా మారినప్పుడు టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జులో చెంచా చొప్పున తులసిపొడి, తేనె కలిపి రోజూ ఉదయాన్నే ముఖానికి రాయాలి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ వాపుని తగ్గించి చర్మాన్ని కాంతి మంతంగా మారుస్తుంది. ❑

# క్రిస్మస్ కేకులు

## క్యారెట్ కేక్



**కావలసినవి:** మైదా-225గ్రా., వంటసోడా-ఏడు గ్రా. పంచదార-325గ్రా., దాల్చినచెక్క-రెండు గ్రా.కోడిగుడ్లు-నాలుగు, నూనె-235గ్రా. వాల్‌నట్లు-120గ్రా.క్యారెట్లు-250గ్రా, చీజ్ ఐసింగ్ కోసం చీజ్-200గ్రా, ఐసింగ్ షుగర్, గిలక్కొట్టిన క్రీం -100గ్రా చొప్పున, నిమ్మకాయ పొట్టు-కొద్దిగా

**తయారుచేసే విధానం:**

**కేక్ తయారీ:** వెడల్పాటి గిన్నెలో నూనె పంచదార, కోడిగుడ్ల సొన తీసుకుని నురగ వచ్చే దాకా బాగా గిలక్కొట్టాలి. ఇప్పుడు క్యారెట్ తప్ప మిగిలిన పదార్థాలన్నీ అందులో వేసి బాగా కలపాలి. చివరగా తురిమిన క్యారెట్ చేర్చాలి. ఈ మిశ్రమాన్ని టిష్యూ పరిచిన ఓవెన్ పాత్రలోకి తీసుకుని 170డిగ్రీల ఉష్ణోగ్రతలో అరగంట సేపు బేక్ చేయాలి. ఆ తరువాత బయటకు తీసి మరికాసేపు ఫ్రిజ్‌లో ఉంచి కేక్‌ముక్కల్లా కోస్తే చాలు. కమ్మని క్యారెట్ కేక్ సిద్ధం.

**ఐసింగ్ తయారీ:** పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ బాగా కలిపితే ఐసింగ్ తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని కేక్‌పై పూతలా రాయాలి.


## పైనాపిల్ అప్‌సైడ్ కేక్



**కావలసినవి:** బ్రౌన్‌షుగర్(ముడి పంచదార)-పావు కప్పుమైదా- ఒకటిన్నర కప్పులు, బేకింగ్ పౌడర్-టీస్పూన్‌బేకింగ్‌సోడా- టీస్పూన్, తేనె-ముప్పావుకప్పుచీజ్-ముప్పావు కప్పు, పైనాపిల్‌జ్యూస్-పావు కప్పు వెనీలా ఎసెన్స్-టేబుల్ స్పూన్, నెయ్యి-ముప్పావు కప్పు నిమ్మరసం-2టేబుల్‌స్పూన్లు, ఆరెంజ్ తొక్కల తురుము-టీస్పూన్ పైనాపిల్ ముక్కలు-20

**తయారుచేసే విధానం:** ఓవెన్‌ను ముందుగానే 180 డిగ్రీల దగ్గర వేడిచేసి ఉంచుకోవాలి. కేకు టిన్నుకి నెయ్యి రాసి బ్రౌన్ షుగర్ చల్లాలి. ఓ గిన్నెలో మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పువేసి కలపాలి. మరో గిన్నెలో నెయ్యి, తేనె, చీజ్, పైనాపిల్ జ్యూస్, వెనీలాఎసెన్స్, నిమ్మరసం, ఆరెంజ్‌తొక్కల తురుము వేసి గిలకొట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని మైదా మిశ్రమంలో వేసి బాగా కలపాలి. కేకు టిన్నులో అడుగున పైనాపిల్ ముక్కలు పేర్చాలి. దానిమీద జాగ్రత్తగా కేకు మిశ్రమాన్ని వేసి సుమారు 25 నుంచి 30 నిమిషాలు బేక్ చేయాలి. కేకు గోధుమరంగులోకి మారాక బయటకు తీసి అరగంట సేపు చల్లారనివ్వాలి. తరువాత జాగ్రత్తగా టిన్నును ప్లేటులోకి బోర్లించి ముక్కలుగా కోసి అందించాలి.

## బాదం కేక్‌కు కావలసినవి



**కావలసిన పదార్థాలు :** బాదం- ఒక కప్పు, మొక్కజొన్నపిండి-అరకప్పు మైదా-అరకప్పు, వంటసోడా-చెంచా, వెన్న-వంద గ్రా, పంచదార-పొడి కప్పున్నర, వెనిల్లా ఎసెన్సు-అరచెంచా, గుడ్లసొన-రెండు కప్పులు (ఆరుగుడ్లు), క్రీం-పావుకప్పు

**తయారుచేసే విధానం:** బాదంను ముందురోజు నానబెట్టి మర్నాడు మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. ఒక పాత్రకు కొద్దిగా వెన్నరాసి పైన రెండుచెంచాల మైదా చల్లి పక్కన పెట్టుకోవాలి. మొక్కజొన్న పిండిలో మిగిలిన మైదా, వంటసోడా కలిపి ఉంచుకోవాలి. బాదం ముద్దలో వెన్న వేసి బాగా కలియతిప్పాలి. వెన్న రాసి పక్కన పెట్టిన పాత్రలో వేసి బేక్ చేయాలి. అరగంట య్యాక బయటకు తీసి పంచదార పొడి చల్లితే బాదం కేక్‌సిద్ధ మయినట్టే.

## బనానా-కాఫీ కేక్



**కావలసిన పదార్థాలు :** అరటిపండ్లు - 2 గుండ్రంగా కట్ చేసుకోవాలి) బ్రౌన్ సుగర్-1 కప్పు, నూనె- అరకప్పు, మైదాపిండి- 1 కప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా- 1 టేబుల్ స్పూన్ చొప్పున, పాలు-అరకప్పు, చాక్లెట్ చిప్స్-1 టేబుల్ స్పూన్

**తయారీ :** ముం దుగా అరటి పండు ముక్కలు, నూనె, బ్రౌన్ సుగర్ మిక్సీ బౌల్‌లో వేసుకుని మిక్సీ పట్టుకోవాలి.అనంతరం ఆ మిశ్రమంలో మైదాపిండి, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా వేసుకోవాలి. ఇందులో కొద్దికొద్దిగా పాలు పోసు కుంటూ క్రీమ్‌లా బాగా కలుపుకోవాలి. తర్వాత నచ్చిన షేప్‌లో ఉండే బేకింగ్ బౌల్ తీసుకుని.. దానిలోపల నూనె పూయాలి. 5. ఈ మిశ్రమాన్ని బౌల్‌లో మేసు కుని.. చాక్లెట్ చిప్స్ జల్లుకుని.. ఓవెన్‌లో బేక్ చేసుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నచ్చి విధంగా గార్నిష్ చేసుకుని.. సర్వ్ చేసుకోవాలి.

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

**సూచనలు**

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త
(చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com

# ఒకే ఇన్నింగ్స్‌లో విజయం సాధించిన ఉమన్ ఇండియా

## ఇంగ్లండ్‌పై 347 పరుగుల భారీ తేడాతో విక్టరీ




**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో టీమిండియా తన పట్టుకొనసాగిస్తోంది. 17 ఏళ్లుగా ఓటమిలేని జట్టుగా కొనసాగుతోంది. ఇంగ్లండ్‌జట్టుపై సొంతగడ్డపై జరిగిన ఏకైక టెస్ట్‌లోకూడా భారీ విజయం సాధించింది. ముంబై వేదికగా శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమిష్టిగా చెలరేగిన టీమిండియా 347 పరుగుల భారీ తేడాతో గెలిచింది. మహిళల క్రికెట్ చరిత్రలోనే భారీ పరుగుల తేడాతో గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఈ విజయాన్ని భారత్ ఆటగాళ్లు వినూత్న రీతిలోసంబరాలు చేసుకున్నారు.

ట్రోఫీతో ఫోటోలు దిగే సమయంలో విభిన్నంగా సెల్ఫీలు తీసుకుని ట్రెండింగ్‌లోనిలిచారు. జెమీమా రోడ్రిగ్స్ నేలపై పడుకుని సెల్ఫీ తీయడం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఏకైక మ్యాచ్ విజయానంతరం ట్రోఫీ అందుకుని నేరుగా జట్టులోకి కొత్తగా వచ్చిన అరంగేట్ర ప్లేయర్‌కు అందించింది. 2007 టి20 ప్రపంచకప్ విజయానంతరం టైటిల్ అందుకున్న అప్పటి కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తీసుకెళ్లినేరుగా యువ ఆటగాళ్లకు ఇచ్చాడు.

అప్పటినుంచి ప్రతి కెప్టెన్ టైటిల్ తీసుకెళ్లి టీమ్‌లోనియువ ఆటగాళ్లకు అందిస్తోన్నారు. 479 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టును దీప్తిశర్మ 32/4, పూజావస్త్రాకర్ 23/3, రాజేశ్వరి గైక్వాడ్ 20/3 వికెట్లు తీయడంతో 131 పరుగులకే కుప్పకూలింది. ఒక్కసెషన్‌లోనే ఇంగ్లండ్ ఆలౌట్ కావడం గమనార్హం. ఒకే ఒక్క సెక్షన్‌లోప్రత్యర్థిని ఆలౌట్‌చేసిన జట్టుగా భారత్ రికార్డు సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో చార్లీడీన్ 33 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. మొదట బ్యాటింగ్‌చేసిన హర్మన్‌సేన తొలి ఇన్నింగ్స్‌లోనే 428 పరుగుల భారీస్కోరు చేసింది. అరంగేట్రప్లేయర్ సతీశ్‌శుభా 69, జెమీమా రోడ్రిగ్స్ 68, యస్తికా భాటియా 66చ, దీప్తిశ్మ 67 అర్థసెంచరీలతో చెలరేగిపోయారు.




# సన్‌రైజర్స్ జట్టులోకి రోహిత్‌శర్మ?

**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌నేపథ్యంలోకెప్టెన్‌ను మారుస్తూ ముంబై ఇండియన్స్ తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంవం అయింది. రోహిత్‌శర్మను తప్పించి పాండ్యాను కొతనతకెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్‌నుప్రకటించడంతో రోహిత్‌ఫ్యాన్స్ సుమారు నాలుగు లక్షలమందివరకూ ముంబయి ఇండియన్స్ సోషల్‌మీడియా హ్యాండిల్‌ను అన్‌ఫాలోచేసారు. కొందరయితే జట్టు జెర్సీ, క్యాప్‌లను తగులబెడుతున్నారు. రోహిత్‌శర్మ ముంబయి జట్టునుంచి తప్పుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల అభిమానులు కొతనతప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. రోహిత్ ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి వచ్చేయాలని కోరుతున్నారు.

ఆరంభంలో రోహిత్ హైదరాబాద్ జట్టు డెక్కన్ ఛార్జర్స్‌తోనే ఆడాడని, 2009లో టైటిల్ గెలవడంలోకూడా రోహిత్‌కీలకపాత్రపోషించాడనిగుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీకి కెప్టెన్ అవసరం ఉందని, రోహిత్ జట్టులోకి వస్తే తిరుగుండదని పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. సన్‌రైజర్స్‌మేనేజ్‌మెంట్‌కూడా రోహిత్‌తో సంప్రదింపులు జరపాలనికోరుతున్నారు. సన్‌రైజర్స్‌ను రోహిత్ అంగీకరిస్తాడా అంటే అవునని చెప్పలేం. రోహిత్‌ను సంప్రదించాకేహార్థిక్‌కు కెప్టెన్సీ ఇచ్చినట్లు ముంబయి మేనేజ్‌మెంట్ తెలిపింది. పాండ్యా ట్రేడింగ్‌దగ్గర్నుంచి కెప్టెన్‌గాప్రకటించేవరకూ ప్రతి విషయం రోహిత్‌కు తెలుసునని ఆతడితో మాట్లాడామని చెపుతోంది. అందువల్ల ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్‌కు రోహిత్ ప్రాధాన్యత ఇస్తాడనికూడా భావించలేమని కొందరు రోహిత్ ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. తన చివరిమ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తోనే ఆడతానని కూడా రోహిత్ గతంలో చెప్పాడు. అవసరమైతే ఐపిఎల్‌నుంచి తప్పుకుంటాడేమోకానీ ఫ్రాంచైజీ మారడని రోహిత్ వీరాభిమానులు నెట్టింట కామెంట్లు హోరెత్తించారు.

## ఆసీస్ తొలిటెస్ట్ మ్యాచ్‌లోనే బాబర్ ఘోర వైఫల్యం



**పెర్త్:** ఆస్ట్రేలియాతో తొలిటెస్టు సందర్భంగా పాకిస్థాన్ జట్టు మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ విఫలం అయ్యాడు. స్థాయికి తగినట్లు రాణించలేక విమర్శలు ఎదుర్కొంటున్నాడుఏ. భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023లో పాక్ ఘోర ఓటమి నేపథ్యంలో బాబర్ కెప్టెన్సీనుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. మూడు ఫార్మాట్లలోను కెప్టెన్‌గా నిష్క్రమించాడు. ఆతడి స్థానంలో టెస్టుకెప్టెన్‌గా షాన్ మసూద్, టి20 నాయకుడుగా షాహిన్‌అఫ్రిదిలు బాధ్యతలు చేపట్టారు. ఈ నరకమంలో కెప్టెన్ మార్పు తర్వాత పాక్‌జట్టు తొలిసారి ఆసీస్ పర్యటనకువెళ్లింది. తొలిమానయచ్‌లో ఆసీస్ 113.2 ఓవర్లలో 487 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ స్కోరు 346/5తో ఇన్నింగ్స కొనసాగించిన ఆసీస్ 141 పరుగులు జోడించి మిగిలిన ఐదు వికెట్లునష్టపోయింది. ఈక్రమంలో శనివారం మూడోరోజు ఆటసందర్భంగా ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బాబర్ 54 బంతులతో 21పరుగులుమాత్రమే చేసి ఔట్ అయ్యాడు.మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో అలెక్స్ కానయరీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌చేరాడు. ఈనేఉపతనయంలో ఆతడి బ్యాటింగ్ తీరుపై మరోసారి విమర్శలు వస్తున్నాయి. ఆసీస్ పాక్ మ్యాచ్‌కు కామెంట్రీ ఇస్తున్న పాక్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ సైతం బాబర్‌ప్రదర్శనపై పెదవి విరిచాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది.

## వన్డేవరల్డ్‌కప్‌కు ముందే కెప్టెన్సీ మార్పుపై రోహిత్ లీక్

**ముంబయి:** రోహిత్‌శర్మను కెప్టెన్‌గా మారుస్తారన్న అంశానినన ప్రపంచకప్‌కుముందే రోహిత్ శర్మ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కు ముందే రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పుపై ముంబయి ఇండియన్స్ చెప్పేసిందని తెలుస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్రాంచైజీ రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పు వెల్లడించిందని తెలుస్తోంది. దీనితో పాండ్యా సారథ్యంలో ఆడేందుకు రోహిత్‌కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముంబయి ఇండియన్స్ జట్టు తమ జట్టు మాజీ ప్లేయర్ హార్థిక్ పాండ్యాను దక్కించుకోవాలనిభావించాకా ఆతడిని సంప్రదించింది. తనకు జట్టు పగ్గాలు ఇస్తేనే వస్తానన్న కండిషన్ పెట్టాడని సమాచారం. ముంబయి ఇండియన్స్ ఆతడిని కొనుగోలుచేసిన దానికంటే రెట్టింపు మొత్తం డిమాండ్‌చేసిందని, అయినా సిద్ధంఅయి ముంబయి మేనేజ్‌మెంట్ ఆమొత్తంటైటాన్స్‌కు ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలుస్తోంది. అలాగే రోహిత్‌నుద్దేశించి ముంబయి ఇండియన్స్‌కూడా పోస్టుపెట్టింది. 2013లో జట్టుకెప్టెన్‌గా వచ్చావు. నువ్వు అప్పుడు ఒక్కటేఅడిగావు. మాపైనమ్మకం ఉంచండి అని నువ్వుమాకు చెప్పావు.నీ కెప్టెన్సీలో ఐదు ఐపిఎల్‌ట్రోఫీలు, ఒక ఛాంపియన్‌ట్రోఫీని అందించాడు. ధన్యవాదాలు కెప్టెన్ రోహిత్‌శర్మ అని ట్వీట్‌చేసింది.

## పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 నిర్వహణకు సంబంధించి భారత్‌పాక్‌లమధ్య చాలా వివాదాలే నడిచాయి. బిసిసిఐ టీమిండియాను పాక్‌కు పంపించేందుకు నిరాకరించింది. తర్వాతకొన్ని మ్యాచ్‌లు మాత్రమే పాకిస్థాన్‌లోజరిగాయి. ఇపుడు ఛాంపియన్స్‌న్స్‌ట్రోఫి 2025పైనా నీలినీడలు కమ్ముకున్నాయి. ఎందుకంటే పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. దీనికోసం టీమిండియా పాకిస్థాన్‌కువెళుతుందా లేక గతంలో మాదిరిగానే మ్యాచ్‌లు రెండు వేదికలుగా జరుగుతాయా అన్న సందేహాలు పెరిగాయి. అయితే ఐసిసి పాకిస్థాన్ మధ్య ఒప్పందాలు జరిగాయి. ఆతిథ్యంపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ప్రకటన చేసింది. దుబాయిలోని ఐసిసి ప్రధాన కార్యాలయంలో బోర్డుఛైర్మన్ జకా అష్రఫ్, ఐసిసి జనరల్ కౌన్సెల్ జోనాథన్ హాల్‌మధ్య హోస్టింగఖ్ హకునకల ఒప్పందంపైసంతకంచేసినట్లు పీసీబీ వెల్లడించింది. దీనితో ఇపుడు పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్‌ట్రోఫీ జరుగుతుందని నిర్ధారణ అయింది. అయితే టీమిండియా పాల్గొనడంపై బిసిసిఐ మల్లీకసరత్తులుచేసి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.


## వన్డేసిరీస్‌కు సంజూశాంసన్ ఎంట్రీ




**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు సంజూ శాంసన్ బరిలోకి దిగుతున్నాడు.ఆదివారం మధ్యాహ్నం జరిగే ఈ మానయచ్‌లో భారత ఓపెనర్లుగా రుతురాజ్ గైక్వాడ్ సంజూశాంసన్‌లు బరిలోకి దిగుతారని అంచనా. ఫస్ట్‌డౌన్‌లో తెలుగుతేజం తిలక్‌వర్మ, నాలుగో స్థానంలోశ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌కు వస్తారు. చాలా రోజుల తర్వాత టీమిండియా పిలుపు అందుకున్న వెటరన్ వికెట్‌కీపర్ సంజూశాంసన్ ఈసిరీస్‌తో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. సంజూతోపాటు యుజ్వేంద్రచాహల్, వాషింగ్టన్ సుందర్, అక్షర్‌పటేల్‌లు వన్డేసిరీస్‌కు ఎంపికయ్యారు. దక్షిణాఫ్రికా పర్యటనలో టి20 సిరీస్‌ను 1-1తో సమం చేసిన టీమిండియా వన్డే ఫార్మాట్‌కు సిద్ధం అవుతోంది. కొంతమంది ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చారు. సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్‌తోపాటు రవిబిష్ణోయ్, జితేశ్‌శర్మలకు వన్డేసిరీస్‌నుంచి విశ్రాంతినిచ్చారు. దీనితో టీమ్‌ను కెఎల్‌రాహుల్ నడిపిస్తున్నాడు. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కూడా ఈ సిరీస్‌కు దూరంగా ఉంటాడు. విక్రమ్‌నాథోడ్‌పర్యవేక్షణలో రాహుల్‌సేన ఈ వనేనడ సిరీస్ ఆడే అవకాశాలున్నాయి. జట్టులోకొత్త ఆటగాళ్ల ఉన్ననేపథ్యంలో తుదిజట్టుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక టీమ్‌లో ఐదో ప్లేస్‌లో వికెట్‌కీపర్‌కమ్ కెప్టెన్ రాహుల్ ఉంటాడు. ఆరోస్థానంలో నయా హిట్టర్ రింకూసింగ్, స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్, స్పెషలిస్టు స్పిన్నర్లుగా కుల్దీప్‌యాదవ్ బరిలోకి వస్తున్నారు. యుజ్వేంద్రచాహల్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌ను పకనకనపెట్టాల్సి ఉంటుంది. కానీచివరి టి20లో కుల్దీప్‌యాదవ్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు. పేసర్లుగా ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్, అర్ష్‌దీప్‌సింగ్ ఆడతారు. తన తండ్రి అనారోగ్యం కారణంగా దీపక్‌చాహర్ ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఇక భారత్ వన్డేజట్టులో రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్‌వర్మ, రజత్ పటీదార్, రింకూసింగ్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, సంజూశాంసన్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్,యుజ్వేంద్రచాహల్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్,అర్ష్‌దీప్‌సింగ్ ఆకాశ్‌దీప్ తదితరులున్నారు. కొత్తకోచింగ్ స్టాఫ్‌గా సితాన్షుకోటక్, బౌలింగ్‌కోచ్ రాజీబ్‌దత్తా, పీల్డింగ్‌కోచ్ అజయ్‌రాత్రాలతోకూడిన ఇండియా ఏ కేటగిరీ కోచింగ్ స్టాఫ్ వన్డేసిరీస్‌కు అందుబాటులోకి వస్తోంది.

# రతన్ టాటాకు బెదిరింపు కాల్స్!

**ముంబై, డిసెంబరు 16:** ఈ మధ్యకాలంలో ప్రముఖ వ్యాపార వేత్తలకు బెదిరింపులు వస్తున్నాయి. గతంలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీకి కూడా బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అయితే ముంబై వేదికగా మరోసారి ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణానికి ముప్పు ఉందని కాల్స్ వచ్చిన విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి కాల్ వచ్చినట్లు తెలుస్తోంది. కాల్ చేసిన వ్యక్తి రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఆయనకు భద్రత పెంచాలని లేకుంటే సైరస్ మిస్త్రీలాగే అవుతుందని చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తోంది. సైరస్ మిస్త్రీ టాటా సన్స్‌కు మాజీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గత యేడాది అహ్మదాబాద్ నుంచి ముంబై వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. ఈ వారం ప్రారంభంలో ఈ ఘటన చోటు చేసుకుంటే, మూడు రోజుల ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు ముంబై పోలీసులు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.



వెంటనే రతన్ టాటా భద్రతను పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. ఆయన ఇంటి పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. రతన్ టాటాకు ప్రాణ హాని ఉందని పోలీసులకు వచ్చిన కాల్‌ని ట్రేస్ చేశారు క్రైం బ్రాంచ్ పోలీసులు. అయితే ఈ కాల్ కర్ణాటక నుంచి వచ్చినట్లు తెలిసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకుని ముంబైకి తీసుకొచ్చారు. అతనిని విచారించగా పుణెకు చెందిన వాడిగా గుర్తించారు. నిందితుడు మానసిక సమస్యతో బాధపడుతున్నట్లు తెలుసుకున్నారు.

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, డిసెంబరు 16:** ఈ వారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర శనివారం రూ.450 తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరంలో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,900, ముంబైలో రూ.57,300, ఢిల్లీలో రూ.57,450, కోల్‌కతాలో రూ.57,300, బెంగళూరులో రూ.57,300, కేరళలో రూ.57,300, పుణెలో రూ.57,300, వడోదరలో రూ.57,350, జైపూర్‌లో రూ.57,450, లక్నోలో రూ.57,450, కోయంబత్తూరులో రూ.57,900, నాసిక్‌లో రూ.57,330, మైసూరులో రూ.57,300, బళ్లారిలో రూ.57,300, గురుగావ్‌లో రూ.57,450, నోయిడాలో రూ.57,450గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.490 దిగివచ్చింది. దీంతో చెన్నైలో రూ.63,160, ముంబైలో రూ.62,510, ఢిల్లీలో రూ.62,660, కోల్‌కతాలో రూ.62,510, బెంగళూరులో రూ.62,510, కేరళలోరూ.62,510, పుణెలో రూ.62,510, వడోదరలో రూ.62,560, జైపూర్‌లో రూ.62,660, లక్నోలో రూ.62,660, కోయంబత్తూరులో



రూ.63,160, నాసిక్‌లో రూ.62,540, మైసూరులో రూ.62,510, బళ్లారిలో రూ.62,510, గురుగావ్‌లో రూ.62,660, నోయిడాలో రూ.62,660 వద్ద ఉన్నాయి.

అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,300, 24 క్యారెట్ల బంగారం ధర 62,510 రూపాయలుగా కొనసాగుతున్నాయి.

# వాణిజ్యం


## భారీగా పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**ముంబై, డిసెంబరు 16:** భారత విదేశీ నిల్వలు భారీగా పెరిగాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఆర్‌బిఐ విడుదల చేసిన డేటా ప్రకారం, ఈ నెల 8వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 2.816 బిలియన్ డాలర్లు పెరిగి 606.859 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని పేర్కొంది. గడచిన యేడాది నుంచి అంతర్జాతీయ పరిణామాల కారణంగా భారత కరెన్సీ రూపాయిపై ఒత్తిళ్లు పెరగడంతో విదేశీ నిల్వలు క్షీణించాయి. అనంతర పరిణామాల్లో ఈ నెల మొదటి వారానికి విదేశీకరెన్సీ ఆస్తులు 3బిలియన్ డాలర్లు పెరిగి 536.699 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది. యూరో, యెన్, పౌండ్ వంటి ఇండెక్స్‌లలో ఒడుదుడుకుల కారణంగా భారత విదేశీ కరెన్సీ ఆస్తులపై ప్రభావం కనిపించిందని ఆర్‌బిఐ వివరించింది. కాగా 2021 అక్టోబర్‌లో విదేశీ కరెన్సీ నిల్వలు ఆల్‌టైమ్‌గరిష్టం 645బిలియన్ డాలర్లుగా నమోదైన విషయం విదితమే.



# ఆపిల్ యూజర్లకు కేంద్రం అలర్ట్!


**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ఇటీవల శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కేంద్రం అలర్ట్ జారీచేసిన విషయం విదితమే. తాజాగా ఆపిల్ ఉత్పత్తులకు కూడా ఇదే తరహాలో హై-రిస్క్ అలర్ట్ ఇచ్చింది. ఈ కంపెనీకి చెందిన పలు ఉత్పత్తుల్లో



సెక్యూరిటీ లోపం ఉన్నట్లు గుర్తించామని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. దీనివల్ల యూజర్ల వ్యక్తిగతడేటాను హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. యూజర్లు వెంట నే తమ ఉత్పత్తులను లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఐఫోన్, ఆపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఐపాడ్, ఆపిల్ టివి ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్‌లో ఈ భద్రతా పరమైన లోపాలను గుర్తించినట్లు సెర్ట్-ఇన్ తన అడ్వైజరీలో వెల్లడించింది. 'ఆపిల్ ఉత్పత్తుల్లో పలు సెక్యూరిటీ లోపాలు బయటపడ్డాయి. దీనివల్ల హ్యాకర్లు ఆపిల్ ఉత్పత్తుల్లోని భద్రతా పరిమితులను అధిగమించి యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించే ప్రమాదం ఉంది' అని తెలిపింది. ఈలోపాలను హ్యాకర్లు గుర్తించి చొరబడితే వారు సెక్యూరిటీ పరిమి తులను బైపాస్ చేయగలరని, ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి సున్నితమైన సమాచారాన్ని దొంగలించగలరని సెర్ట్-ఇన్ పేర్కొంది. ఐఓఎస్, ఐప్యాడ్‌ఓఎస్ 17.2కంటే ముందు వెర్షన్లు, ఐఓఎస్, ఐప్యాడ్ ఓఎస్ 16. 7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ ఓఎస్ సొనోమా 14.2, వెంట్యురా 13. 6.3, మానిటరీ 12. 7.2, ఆపిల్ టివి ఓఎస్ 17.2. ఆపిల్ వాచ్ ఓఎస్ 10.2, సఫారీ 17.2కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాలను గుర్తించినట్లు సెర్ట్-ఇన్ వెల్లడించింది. కాగా ఆపిల్ ఉత్పత్తులకు కేంద్రం గతంలోనూ పలు మార్లు ఇలాంటి అలర్ట్‌లు జారీ చేసింది. ఇక రెండురోజుల క్రితం శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కూడా కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన విషయం విదితమే. ఆండ్రాయిడ్ 11, 12, 13, 14 ఓఎస్‌తో పనిచేసేశాంసంగ్ ఫోన్లలో భద్రతాపరమైన లోపం ఉందని, దీనివల్ల వ్యక్తులకు తెలియకుండానే వ్యక్తిగత డేటాను హ్యాకర్లు దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. కాబట్టియూజర్లు ఫోన్ సెట్టింగ్స్‌లోని అబౌట్ డివైజ్‌లోకి వెళ్లి లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకోవాలని యూజర్లకు సెర్ట్-ఇన్ సూచించింది.


# మొబైల్ తయారీ రంగంలో 12 లక్షల కొలువులు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొబైల్ తయారీ రంగం 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ రంగంలో మొత్తం ఎగుమతులు 15 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని కేంద్రమంత్రి తెలిపారు. ఇక దేశంలో మొత్తం ఎగుమతులు లక్ష కోట్ల డాలర్లకు చేరుకోనున్నాయని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. మొబైల్ తయారీ రంగంలో రానున్న రోజుల్లో 12 లక్షల ఉద్యోగాలు రానున్నాయని మంత్రి తెలిపారు. మీడియాతో మాట్లాడిన అశ్విని వైష్ణవ్, భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న కేటగిరీల్లో మొబైల్ ఫోన్స్ నాల్గవ అతిపెద్ద ఎగుమతి కేటగిరీగా ఉంది. వచ్చే యేడాది లేదా రెండేళ్లలో మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు మొదటి 2 లేదా 3వ స్థానానికి చేరుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో ప్రాసెస్ చేసిన పెట్రోలియం, వజ్రాలు, ఇనుము, ఉక్కు, ఫార్మాస్యూటికల్స్ టాప్5 జాబితాలో ఉన్నాయి. భారతదేశం అక్టోబరు 2022 నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఒక బిలియన్ డాలర్లకు పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ మొదటి 6 నెలల్లో, స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 6.53 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక 2022-23లో మొత్తం 10.95 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో గణనీయమైన పెరుగుదలకు ఆపిల్ ఇండియా కీలక పాత్ర పోషించింది. మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ 62శాతంగా నమోదయ్యాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారతదేశం వేగవంతమైన వృద్ధి సాధించిందని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం విజయవంతమైందని ఆయన అన్నారు. భారతదేశం మొత్తం ఎగుమతుల్లో 2023 యేడాదికిగాను 775.5 బిలియన్ డాలర్లుగా ఉందని, వీటిలో సరుకుల ఎగుమతులు 450.4 బిలియన్ డాలర్లు కాగా, సేవల ద్వారా 325.4 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.



# చరిత్ర సృష్టించిన అదానీ కంపెనీ..

**ముంబై, డిసెంబరు 16:** హిండెన్ బెర్గ్ నివేదిక వల్ల ఈ యేడాది ప్రారంభంలో తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్న అదానీ గ్రూప్, తర్వాత మెల్ల మెల్లగా పుంజుకుంది. భారీ మొత్తంలో ఇన్వెస్ట్‌మెంట్‌ను సమీకరించిన తర్వాత టాప్ స్థానాన్ని తిరిగి దక్కించుకుంది. వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మాత్రం రాకెట్ వేగంతో దూసుకు పోతోంది. అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఓ ఘనత సాధించింది. 2018-2023కి గాను మోతీలాల్ ఓస్వాల్ రూపొందించిన టాప్ 10 వెల్త్ సృష్టికర్తలలో అసాధారణమైన ఫీట్ నెలకొల్పింది. గౌతమ్ అదానీ నేతృత్వంలోని ఈ సంస్థ వరుసగా రెండోసారి ఉత్తమ ఆల్‌రౌండ్ సంపద సృష్టికర్తగా పేరు గాంచింది. అతిపెద్ద వేగవంతమైన, స్థిరమైన ప్రమాణాల ఆధారంగా మోతీలాల్ ఓస్వాల్ ఈ ర్యాంకులను ఇచ్చింది. స్కోర్‌లు టై అయిన చోట స్టాక్ ధర కార్గ్ ద్వారా ఆల్ రౌండ్ ర్యాంకును నిర్ణయించింది. ఈ మేరకు తన 28వ వార్షిక సంపద సృష్టి అధ్యయనానికి సంబంధించిన వివరాలను విడుదల చేసింది. స్టాక్ ధర కనీస బెంచ్ మార్క్‌ను అధిగమించిన కంపెనీలను మోతీలాల్ ఓస్వాల్ పరిగణలోనికి తీసుకుంది. ఆయా సంస్థలు సృష్టించిన సంపద ఆధారంగా అవరోహణ క్రమంలో టాప్ 100 కంపెనీలకు ర్యాంకు ఇచ్చింది. ఈ క్రమంలో వాటి వేగాన్ని కూడా లెక్కలోకి తీసుకుంది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా ఐదవసారి అతిపెద్ద సంపద సృష్టికర్తగా అవతరించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.